అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
మంగళవారం 28-01-2025
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 11 సంచిక : 28
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు వెల : 6.50

రూ.9 లక్షల కోట్ల సంపద ఫట్

కుప్పకూలిన దలాల్ స్ట్రీట్

సెన్సెక్స్ 824 పాయింట్ల పతనం

వివరాలు 13లో



డాలర్ దెబ్బ.. రూపాయి విలవిల

11 పైసలు కోల్పోయి రూ.86.33 కనిష్టానికి

13లో..

మెరుపులేని మిరప

దిగుబడి వస్తున్న కొద్దీ ధరల పతనం



ఏటేటా..నెలనెలా తగ్గుతున్న రేట్లు

ఎకరాకు రూ.2.50 లక్షల పెట్టుబడి..

అదీ రావట్లే

గరిష్టం 25 క్వింటాళ్ల

ఉత్పత్తి ధర రూ.12వేల లోపే

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

సరైన ధరలు లేక మిర్చి రైతులు అల్లాడుతున్నారు. ఏటేటా మిర్చి రేట్లు పడిపోతుండగా ఈ సీజన్‌లో నెలనెలా పతనం అవుతున్నాయి. రాష్ట్రంలోని పేరుమోసిన మిర్చి మార్కెట్లు వరంగల్, ఖమ్మంలో మూడేండ్ల క్రితం తేజా రకం మిర్చి ధరలు రికార్డుస్థాయిలో క్వింటాల్ రూ.25వేలకు పైగా ధర పలికాయి. 2022లో వరంగల్ మార్కెట్‌లో చపాట రకం మిర్చి ధర ఏకంగా రూ.96వేల రికార్డు స్థాయి ధర పలికింది. 2023 మార్చిలో తేజా రకం మిర్చి ధర ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో రూ.25,550 నమోదైంది. నాటి నుంచి క్రమేణా క్షీణిస్తున్నాయి. 2023 ఏప్రిల్‌లో రాష్ట్రంలోని పలు మార్కెట్లలో క్వింటాల్ రూ.23వేలకు పైగా పలికిన మిర్చి ధరలు, 2024లో మరింతగా తగ్గాయి. 2024 అక్టోబర్ 3వ తేదీన రూ.20వేలకు పైన ఉన్న మిర్చి ధరలు నెలనెలా తగ్గుతున్నాయి. పంట దిగుబడులు మార్కెట్‌కు వస్తున్న కొద్దీ ధరల్లో క్షీణత చోటుచేసుకుంటోంది.

నెలనెలా తగ్గుతున్న ధరలు..

ఈ సీజన్‌లో మిర్చి ధరలు నెలనెలా తగ్గుతున్నాయి. మార్కెట్‌కు సరుకు వస్తున్న కొద్దీ రేటులో మందగమనం నెలకొంటోంది. ఈ సీజన్‌లో 2024 అక్టోబర్ 3వ తేదీన క్వింటాల్ మిర్చి రూ.20వేలు పలకగా, నవంబర్ 3న రూ.18,300, అదే నెల 26వ తేదీ నాటికి రూ.16,500, డిసెంబర్ 18న రూ.16,200 ఉన్న ధర ఆ నెల 31న రూ.15,511కు పడిపోయింది. ఈ ఏడాది జనవరి 6న రూ.15,800 ఉన్న ధర 16వ తేదీ నాటికి రూ.14వేలకు క్షీణించింది. ఇక సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు 37,306 బస్తాల మిర్చి రాగా గరిష్ట ధర కేవలం రూ.14,800 పలికింది. ఎక్కువ మొత్తం పంటను రూ.13వేల కన్నా తక్కువకే కొనుగోలు చేశారు. కొత్త మిర్చి వస్తుండటంతో నిల్వ చేసిన ఏసీ మిర్చి ధరలు మరింతగా తగ్గుతున్నాయి. ఏసీ తేజా రకం మిర్చికి 27వ తేదీన రూ.12వేల గరిష్ట ధర పలకటం గమనార్హం.

అనుమతులు లేకనే..!

రాష్ట్రవ్యాప్తంగా తేజా రకం మిర్చి ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో మాత్రమే ఎక్కువగా సాగు చేస్తారు. ఈ రకం ఘాటైనది కావడంతో 90శాతానికి పైగా పంట చైనా, థాయ్‌లాండ్, బ్యాంకాక్, సింగపూర్ తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతి అవుతుంది. సాధారణ రకం పంటను ఇక్కడే ప్రాసెసింగ్ చేసి వినియోగంలోకి తెస్తారు. ఖమ్మం మార్కెట్‌కు జిల్లా రైతులతో పాటు పొరుగు జిల్లాలు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, నల్లగొండ, ఏపీలోని కృష్ణ, గుంటూరు జిల్లాల నుంచి రైతులు సరుకు తీసుకొస్తారు. గతేడాది సీజన్‌లో క్వింటాకు రూ.22వేలు పలికిన మిర్చి ధర ఈ ఏడాది సీజన్ ప్రారంభం నాటికి గణనీయంగా పడిపోయింది. ఈ నేపథ్యంలో అధిక మొత్తం సరుకును కోల్డ్‌స్టోరేజీల్లో నిల్వ చేసే దిశగా రైతులు యోచన చేస్తున్నారు.

నలిపేస్తున్న తామరనల్లి

మిర్చి పంట పెట్టుబడులు ఏటేటా... 13లో

హలో ట్రంప్‌జీ..

అమెరికా అధ్యక్షుడికి ప్రధాని మోడీ ఫోన్‌కాల్

వివరాలు 13లో

సూర్యాపేటలో కులదురహంకార హత్య ?

ఆరు నెలల కిందట ప్రేమ వివాహం

యువతి సోదరునిపై అనుమానాలు

నవతెలంగాణ-సూర్యాపేట


(ఫైల్)

కులాంతర వివాహం చేసుకున్న యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా శివారులోని జనగామ రహదారి నుంచి పిల్లలమర్రికి వెళ్లే మూసీ కాల్వకట్టపై ఆదివారం అర్ధరాత్రి జరిగింది. ఈ హత్యకు పాత కక్షలు కారణమా ? లేక ప్రేమ వివాహమే కారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుని కుటుంబ సభ్యులు, భార్య భార్గవి తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటలోని మామిళ్లగడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి(32) సూర్యాపేట మండలం పిల్లలమర్రి గ్రామానికి చెందిన కోట్ల నవీన్ స్నేహితులు. కృష్ణ తరచూ... 13లో



వేరుశనగ రైతుల ఆగ్రహం

అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో ఉద్రిక్తత

వ్యాపారులు, ఏజెంట్లు దోచుకుంటున్నారని ఆగ్రహం

కార్యాలయంలో ఫర్నీచర్ ధ్వంసం

వివరాలు 13లో

పార్టీ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాపునాది పెరుగుదలపై దృష్టి సారించండి



రాష్ట్ర రాజకీయాలను కులాలు నియంత్రిస్తున్నాయి

మోడీ ఇన్ ధోతి అంటూ కేరళ సీఎం పినరయ్‌ని కాంగ్రెస్ టార్గెట్ చేస్తున్నది : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ.విజయరాఘవన్

సంగారెడ్డి నుంచి బి.బసవపున్నయ్య

పార్టీ సైద్ధాంతిక అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ.విజయరాఘవన్ సూచించారు. ప్రజాసంఘాల కార్యక్రమాలు, సభ్యత్వం పెరుగుతున్నా ప్రజా పునాది ఎందుకు మెరుగు కావడం లేదనే విషయంపై దృష్టిసారించాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో సొంత బలాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. పార్టీ శాఖలే ఉద్యమాల ద్వారా ప్రజలను, కార్మికులను, యువతను ప్రభావితం చేయాలని అన్నారు. ఆత్మవిమర్శ చేసుకోవడం ద్వారా పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. తెలంగాణ రాజకీయాలను డబ్బు, మద్యం, కులాలు ప్రభావితం చేస్తున్నాయన్నారు. అన్ని తరగతుల్లోనూ కుల రాజకీయాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ మత, విభజన రాజకీయాలను కొనసాగిస్తున్నదన్నారు. కేరళలో ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్‌ను మోడీ ఇన్ దోతి అంటూ కాంగ్రెస్ అవమానిస్తున్నదన్నారు. ఇండియా బ్లాక్‌లో ఉన్న కాంగ్రెస్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇబ్బందులు, కష్టాలు ఎన్ని వచ్చినా పార్టీని నిర్మిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బలహీనతలను సవరించుకోవాలన్నారు. పార్టీ విస్తరణకు మిలిటెంట్ పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ప్రజల్లోకి వెళ్లడానికి కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తున్నదనీ, అయినా, వెరవాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం



ప్రజా సమస్యలకే ప్రాధాన్యత

కనీస మద్దతు ధర చట్టం పట్టని బీజేపీ, కాంగ్రెస్

కోటిన్నర మంది కార్మికులకు కనీస వేతనాలు కరువు

2013 భూ సేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులకు పరిహారమివ్వాలి

ఈజీఎస్ పని దినాలు 200కు పెంచాలి

3లో..

నేడు నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

పలు అంశాలపై చర్చలు, తీర్మానాలు

దిశా నిర్దేశం చేసిన జాతీయ నేతలు

ముగియనున్న సీపీఐ (ఎం) రాష్ట్ర మహాసభలు

3లో..

ఆర్టీసీలో సమ్మె సైరన్

యాజమాన్యానికి జేఏసీ నేతల నోటీస్

15 రోజుల్లో సమ్మె తేదీ ప్రకటన

నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

విద్యుత్ బస్సుల్ని ప్రభుత్వమే కొని ఆర్టీసీకి ఇవ్వాలి : టీజీఎస్‌ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ నేతల డిమాండ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ)లో సమ్మె సైరన్ మోగింది. సోమవారం ఆరు కార్మిక సంఘాల జేఏసీ నేతలు యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చారు. 15 రోజుల్లో సమ్మె తేదీ ప్రకటిస్తామని చెప్పారు. సమ్మె నోటీసు ఇచ్చిన అనంతరం జేఏసీ చైర్మెన్ ఈ వెంకన్న (ఎంప్లాయీస్ యూనియన్), వైస్ చైర్మెన్ ఎమ్ థామస్‌రెడ్డి (టీఎమ్‌యూ), కన్వీనర్ మహ్మద్ మౌలానా (ఎస్ఎమ్‌యూ), కో కన్వీనర్లు కే యాదయ్య (బీకేయూ), ఎస్ సురేష్ (బీడబ్ల్యూయూ), బీ యాదగిరి (కార్మిక పరిషత్) బస్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. యాజమాన్యం, ప్రభుత్వంతో చర్చలకు తామెప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెను నివారించాల్సిన బాధ్యత వారిదేనని స్పష్టంచేశారు. ఆర్టీసీలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలనీ, సంస్థలోకి విద్యుత్ అద్దె బస్సుల ప్రవేశాన్ని అనుమతించబోమని తేల్చిచెప్పారు. రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ బస్సుల్ని కొనుగోలు చేసి, ఆర్టీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, 2021 జీతభత్యాల సవరణ, కండక్టర్, డ్రైవర్ల ఉద్యోగ భద్రత, ఖాళీల భర్తీ, ఆర్టీసీ పరిరక్షణ సహా 21 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును యాజమాన్యానికి ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం మాదిరే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తే, ఆర్టీసీ కార్మికుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్మికులను సమ్మెకు సన్నద్ధం చేయడం కోసం వచ్చే రెండువారాలు రాష్ట్రవ్యాప్తంగా డిపోలు, గ్యారేజీల్లో పర్యటిస్తామని చెప్పారు. భవిష్యత్ కార్యాచరణకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

4.41 లక్షల మంది ఖాతాల్లో రైతు భరోసా

563 గ్రామాల్లో 4 పథకాలు ప్రారంభం

రైతులు, కూలీల ఖాతాలకు రూ.579 కోట్లు విడుదల

పదేండ్ల తర్వాత కొత్త రేషన్ కార్డులకు మోక్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజా ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రారంభించటంతో పాటు.. అక్కడికక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ది కల్పించింది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థిక శాఖ రూ.579 కోట్లు విడుదల చేసింది. లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందని ప్రభుత్వం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ముందుగా ప్రకటించిన విధంగానే ప్రజాపాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజునే లక్షలాది మంది ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారని పేర్కొన్నది. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. ఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసింది. పాత కార్డుల్లో అదనంగా సభ్యుల నమోదు ప్రక్రియను పూర్తి చేసింది. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసింది. మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి తొలి విడతగా రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని భూమికి రైతు భరోసాను చెల్లించింది. 26వ తేదీన బ్యాంకులకు సెలవు దినం కావటంతో సోమవారం ఉదయం నుంచి రైతుల ఖాతాల్లో నిధులు జమయ్యాయి. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. మొదటి విడతగా రూ.6 వేలు చెల్లించింది. పథకానికి తొలి రోజునే ఆర్థిక శాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది. గత పదేండ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన రాష్ట్ర ప్రజల నిరీక్షణ ఫలించింది. అర్హులైన కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ ప్రారంభించింది. వీటితో పాటు పాత రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసింది. తొలి రోజున 531 గ్రామాల్లో 15,414 కొత్త కార్డులు ఇచ్చింది. వీటిలో 51,912 మంది కుటుంబ సభ్యులు లబ్ది పొందారు. వీటితో పాటు అదనపు సభ్యులను చేర్చాలంటూ 1.02 లక్షల మంది కార్డుదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం పరిష్కరించింది. ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 1,03,674 మంది ... 13లో



వక్ఫ్ బిల్లుపై ప్రతిపక్షాల సవరణలకు నో

ఎన్డీఏ ప్రతిపాదనలకు జేపీసీ ఆమోదం

అదో ప్రహసనం..కమిటీ చైర్మెన్ నియంతలా వ్యవహరించారు : విపక్షాల ఆగ్రహం

వివరాలు 3లో



ఉపాధికి నిధుల కొరత

2024-25లో అదనపు కేటాయింపులు నిల్

పేరుకుపోతున్న వేతన బకాయిలు

మెటీరియల్ కొనుగోలు ఖర్చులోనూ వాటా చెల్లించని కేంద్రం


వివరాలు 13లో

సరిహద్దుల వద్ద జనసంద్రం

ఉత్తర గాజాలోని స్వస్థలాలకు వేలాదిమంది పాలస్తీనియన్లు



గాజా, జెరూసలేం : గతేడాదికి పైగా సాగిన దాడుల కారణంగా నిర్వాసితులైన వేలాదిమంది పాలస్తీనియన్లు తిరిగి ఉత్తర గాజాలోని తమవారిని కలుసుకునేందుకు అత్యుత్సాహంగా వస్తున్నారు. వీరందరూ గత 15మాసాలుగా తాత్కాలిక శిబిరాల్లో కాలం గడుపుతూ వచ్చారు. దాడులతో తీవ్రంగా ధ్వంసమైన ఉత్తర గాజాలోని తమ ఇల్లూ వాకిళ్లను, అసలక్కడ ఏమైనా మిగిలున్నాయా లేదా అనేది చూసుకునేందుకు వారు ఆతృతగా వస్తున్నారు. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో ఎక్కడ చూసినా జన సముద్రం కనిపిస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటి నుండి తాము స్వస్థలాలకు వెళ్ళేందుకు ఎదురుచూస్తున్నామని, ఇప్పటికి ఆ కల నెరవేరిందని వారు వ్యాఖ్యానిస్తున్నారు. విచక్షణారహితంగా దాడులు జరుపుతూ వేలాదిమందిని పొట్టన బెట్టుకున్న ఇజ్రాయిల్ ఆర్మీ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత మొదటిసారిగా నిర్వాసితులను ఉత్తర గాజాకు వచ్చేందుకు ఇజ్రాయిల్ అనుమతించింది. ఇజ్రాయిల్ ఆర్మీ ఆదేశాల మేరకు ఆనాడు వీరందరూ దక్షిణ గాజాకు వెళ్ళిపోవాల్సి వచ్చింది. కాలినడకన వచ్చేవారు సోమవారం ఉదయం 7గంటల నుండి అల్ రషీద్ వీధి గుండా, వాహనాల్లో వచ్చే వారు ఉదయం 9గంటల నుండి సాలాహ్ అల్ దిన్ వీధి గుండా వచ్చేందుకు అనుమతించినట్లు ఆర్మీ ప్రకటించింది. బందీగా వున్న ఇజ్రాయిల్ మహిళ అరబెల్ యహుద్‌ను, మరో ఇద్దరిని శుక్రవారానికల్లా విడుదల చేసేందుకు హమాస్ అంగీకరించిందని, పైగా ఒప్పందంలో భాగంగా మొదటి దశలో విడుదల చేసేవారి పరిస్థితిపై కూడా సమాచారం అందించామని కతార్ ప్రకటించిన నేపథ్యంలో ఇజ్రాయిల్ ఈ అనుమతిని ఆమోదించింది.



ఇదిలావుండగా, ఇజ్రాయిల్-హిజ్బుల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఫిబ్రవరి 18వరకు పొడిగిస్తున్నట్టు అమెరికా, లెబనాన్ ప్రకటించాయి. గాజా ప్రజలను బలవంతంగా ఈజిప్ట్, జోర్డాన్‌లకు ... 13లో

కాళేశ్వరంపై బీఆర్ఎస్‌వి తప్పుడు వాదనలు

జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు జేఏసీ నేత రఘు వాంగ్మూలం

13లో.



అటు పథకాలు..ఇటు బారులు..





రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి గణతంత్ర దినోత్సవం జనవరి 26న వాటి అమలుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అయితే పథకాల లబ్ది కోసం ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. ముఖ్యంగా ఆధార్ సవరణల కోసం ఆధార్ సెంటర్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కొత్త ఆధార్‌కార్డుల కోసం, పేరు, అడ్రస్, తదితర వాటి అప్డేట్ కోసం ఆధార్ కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. సోమవారం హనుమకొండ జిల్లాలోని రీజియన్ ఆధార్ కేంద్రం వద్ద ప్రజలు బారులు తీరిన దృశ్యాన్ని నవతెలంగాణ క్లిక్‌మనిపించింది.

- వరంగల్ ప్రాంతీయప్రతినిధి

కాలుష్యంలో ఖాళీలు

హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు బేఖాతర్

కాలుష్య నియంత్రణ మండళ్లలో భర్తీ కాని పోస్టులు



న్యూఢిల్లీ : దేశంలోని కాలుష్య నియంత్రణ బోర్డుల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్ని ఏప్రిల్ నెలాఖరులోగా భర్తీ చేయాలని జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఇచ్చిన ఆదేశాలు బుట్టదా ఖలవుతున్నాయి. దేశంలోని 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 14 కాలుష్య నియంత్రణ బోర్డుల్లో 2,228 పోస్టులు ఖాళీగా ఉండగా ఇప్పటి వరకూ కేవలం 167 పోస్టుల్ని మాత్రమే భర్తీ చేశారు. ఈ మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) ఎన్జీటీకి నివేదిక అందజేసింది. గత సంవత్సరం ఎన్జీటీకి సమర్పించిన అఫిడవిట్ల ప్రకారం 11,562 పోస్టులు మంజూరై ఉండగా వాటిలో 5,671 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీగా ఉన్న 3,443 పోస్టుల భర్తీకి సంబంధించి 16 రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన ఆరు కాలుష్య నియంత్రణ కమిటీల నుండి సీపీసీబీకి పురోగతి నివేదికలు అందలేదు. అభ్యర్థుల కొరతతో పాటు బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో, నియామక పరీక్షల నిర్వహణలో జాప్యం జరుగుతుండడంతో ఖాళీలు అలాగే ఉండిపోతున్నాయి. పదోన్నతుల కారణంగా కొన్ని పోస్టులను భర్తీ చేయడం లేదు.ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కేరళ, మధ్యప్రదేశ్, మేఘాలయ, మిజోరం, పంజాబ్, తెలంగాణ, త్రిపుర, లడఖ్, పుదుచ్చేరి నుండి మాత్రమే అఫిడవిట్లు అందాయి. అండమాన్ నికోబార్, చండీఘర్, దాద్రానగర్ హవేలీ, డామన్ డయూ, ఢిల్లీ, జమ్మూకాశ్మీర్, లక్షద్వీప్‌లు పురోగతి నివేదికలు పంపలేదు.

కెనరా బ్యాంక్‌కు ఫలితాలు భేష్

- క్యూ3లో రూ.4,104 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 12.25 శాతం వృద్ధితో రూ.4,104.20 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.3,656 కోట్ల లాభాలు నమోదు చేసింది. కాగా. క్రితం క్యూ3లో ఆ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 2.84 శాతం తగ్గి రూ.9,148.57 కోట్లుగా ఉన్నప్పటికీ మెరుగైన లాభాలు ప్రకటించడం విశేషం. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 3.34 శాతానికి తగ్గాయి. ఇంతక్రితం ఏడాది ఇదే డిసెంబర్ ముగింపు నాటికి 4.39 శాతంగా జీఎన్‌పీఏ ఉంది. నికర నిరర్థక ఆస్తులు 0.89 శాతానికి మెరుగయ్యాయి. కెనరా బ్యాంక్‌లో కేంద్ర ప్రభుత్వానికి 62.93 శాతం వాటా ఉంది. ఈ బ్యాంక్ 2024 డిసెంబర్ ముగింపు నాటికి 9,816 శాఖలు, 9,715 ఏటీఎం కేంద్రాలను కలిగి ఉంది. విదేశాల్లో లండన్, న్యూయార్క్, దుబాయ్, ఐబీయు గిఫ్ట్ సిటీలో ఒక్కో శాఖ చొప్పున నాలుగు శాఖలను కలిగి ఉంది.

గ్రామాలకు 1912 విద్యుత్ కాల్ సెంటర్ విస్తరణ

- కరెంటు సమస్యలుంటే ఫోన్ చేయాలి
- వేసవి డిమాండ్‌కు తగినట్టే సరఫరా : టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్‌కే పరిమితమైన విద్యుత్ కాల్ సెంటర్ నెంబర్ 1912ను గ్రామాలకు కూడా విస్తరింపచేస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీ చెప్పారు. ఆ మేరకు సోమవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, ఇతర విద్యుత్ అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు ఆ కాల్ సెంటర్‌ను సంప్రదించాలని చెప్పారు. వచ్చే వేసవి కాలంలో పెరిగే విద్యుత్ డిమాండుకు తగినట్టు సరఫరాను మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు. దానికోసం పక్కా కార్యాచరణ ప్రణాళికను సిద్ధంచేశామనీ, అమలు కోసం నోడల్ ఆఫీసర్లుగా సీనియర్ ఇంజినీర్లను నియమించామని తెలిపారు. జనవరి నెలలో రాష్ట్ర విద్యుత్ డిమాండ్ దాదాపు 14,850 మెగావాట్లకు, దక్షిణ డిస్కంలో 9,500 మెగావాట్లకు చేరిందని వివరించారు. యాసంగి సీజన్ పీక్ స్థాయికి చేరే నాటికి విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

చనిపోయి...చూపునిచ్చిన పద్మారాణి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో


(ఫైల్)

దక్షిణ మధ్య రైల్వే వైద్య విభాగంలో చీఫ్ ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న శ్రీమతి పద్మారాణి (59) సికింద్రాబాద్ మెట్టుగూడలోని కేంద్రీయ రైల్వే ఆస్పత్రిలో అస్వస్థకు గురై తుది శ్వాసను విడిచారు. ఆమె కవి, రచయిత్రి, కార్టూనిస్ట్‌గా మంచి పేరు సంపాదించారు. ఆమె జీవించి ఉన్నప్పుడే మరణానంతరం నేత్రాలను దానం చేసేందుకు అంగీకారపత్రం రాసిచ్చారు. పద్మారాణి మరణించిన విషయం తెలుసుకున్న అమ్మ నేత్ర, అవయవ, శరీర దాన ప్రోత్సాహకుల సంఘం వ్యవస్థాపకులు గంజి ఈశ్వరలింగం, పల్లవోలు రమణ వాసన్ ఐ బ్యాంకు ద్వారా కార్నియాలను సేకరించారు. మానవుని దేహంలోని అన్ని అవయాల కంటే ముఖ్యమైన నేత్రాలను దానం చేయడంలో సహకరించిన పద్మారాణి గారి భర్త రాంబాబు, కుమార్తె రమ్యకు అభినందనలు తెలిపారు. నేత్రదానాన్ని కుటుంబ సంప్రదాయంగా మార్చుకోవాలని ఈ సందర్భంగా సంఘం నిర్వాహకులు కోరారు.

సర్వీస్ రూల్స్‌ను కొత్తగా రూపొందించాలి

- పర్యవేక్షణాధికారి పోస్టులకు పదోన్నతులివ్వాలి : విద్యాశాఖ కార్యదర్శికి ఎస్టీయూటీఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ సర్వీసు రూల్స్‌ను కొతగా రూపొందించాలని ఎస్టీయూటీఎస్ ప్రభుత్వాన్ని కోరింది. వాటి ద్వారా పర్యవేక్షణాధికారి పోస్టులకు పదోన్నతులివ్వాలని కోరారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణాను సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, అసోసియేట్ అధ్యక్షులు జుట్టు గజేందర్, కరుణాకర్‌రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. పాఠశాల విద్యాశాఖలో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సర్వీసు రూల్స్‌ను రూపొందించి ఎంఈవో, డిప్యూటీ ఈవో, డైట్, జూనియర్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులను కల్పించాలని కోరారు. రాష్ట్రపతి ఉత్తర్వులు-2018 ఆధారంగా రాష్ట్రంలో ఉపాధ్యాయులకు నూతన సర్వీసు రూల్స్ రూపొందించుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం ఇదేనని వివరించారు.

ఆ మావోయిస్టును అరెస్టు చేసింది ఏపీ పోలీసులు

హైకోర్టుకు నివేదించిన తెలంగాణ ప్రభుత్వం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మావోయిస్టు చందన్ మిశ్రాను హైదరాబాద్‌లో అరెస్టు చేసింది తాము కాదనీ, ఏపీ పోలీసులని తెలంగాణ ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. మిశ్రా భార్య స్వాతి హైదరాబాద్‌లో క్షేమంగానే ఉన్నారనీ, ఆమెను ఎవరూ అరెస్టు చేయలేదని చెప్పింది. హైకోర్టు గత శనివారం ఆదేశించిన మేరకు ఆమెను కూకట్‌పల్లి కోర్టులో హాజరుపర్చామనీ, ఆమె సోదరుడు క్రాంతి కూడా ఆమె వెన్నంటి ఉన్నారని వివరించింది. పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ వేసిన కేసులో ఈ వివరాలను ప్రభుత్వం తెలిపింది. ఏపీ పోలీసులు తీసుకెళ్లిన వాహన నెంబర్ ఇవ్వాలనీ, కోర్టు ద్వారా వారెంట్ పొంది తీసుకెళ్లారో లేదో చెప్పాలని పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది. విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

రాజకీయ ప్రస్తావన వద్దు : ఈటల కేసులో హైకోర్టు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం పోలీసు స్టేషన్‌లో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌పై అన్యాయంగ కేసు పెట్టారనీ, రాజకీయ కుట్రలో భాగంగా కేసు బనాయించారని ఆయన తరపు లాయర్ చెప్పడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. రాజకీయ ప్రస్తావనలు వద్దనీ, కేసులోని మెరిట్స్ ఆధారంగా వాదనలు వినిపించాలని తేల్చి చెప్పింది. ఆయుధాల సెక్షన్ నమోదుపై పోలీసులు వివరణ ఇవ్వాలని కోరింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేస్తూ జస్టిస్ లక్ష్మణ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏకశిలా ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ నిరసన కార్యక్రమంలో భాగంగా తనపై దాడి చేశారంటూ శ్రీహర్ష కన్‌స్ట్రక్షన్స్ సెక్యూరిటీ గార్డు గ్యారా ఉపేందర్ ఫిర్యాదు మేరకు పోలీసులు పెట్టిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని ఈటల పిటిషన్ వేశారు. ఎంపీగా ఉన్న ఈటల ప్రతిష్ఠను దెబ్బతీయడానికే కేసు పెట్టారనీ, రాజకీయ కక్షతో కేసు నమోదు చేశారని లాయర్ చెప్పడంపై కోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది.

మున్సిపాలిటీల్లో ఆత్మీయ భరోసాపై నిర్ణయం తీసుకోండి

మున్సిపాలిటీల్లోనూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేయాలంటూ సమర్పించిన వినతి పత్రంపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. గ్రామాల్లో అమలు చేస్తూ మున్సిపాలిటీల్లోని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయకపోవడం సమానత్వ హక్కులను కాలరాయడమేనంటూ నారాయణపేట్‌కు చెందిన గవినోళ్ల శ్రీనివాస్ పిల్ వేశారు. దీనిని యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారా బెంచ్ సోమవారం విచారించింది. పిటిషనర్ వినతి పత్రంపై ప్రభుత్వం నాలుగు వారాల్లో చట్టప్రకారం నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ పిటిషన్‌పై విచారణను మూసివేసింది.

రాత్రి 11 గంటల తర్వాత మైనర్లకు అనుమతి వద్దు

పదహారేండ్లలోపు పిల్లలను ఉదయం 11 గంటల్లోపు, రాత్రి 11 గంటల తర్వాత థియేటర్లలో సినిమా ప్రదర్శనలకు అనుమతి ఇవ్వరాదని థియేటర్ల ఓనర్లకు హైకోర్టు సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంపై ప్రభుత్వం అన్ని వర్గాలతో చర్చించి చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ నిర్ణయం వెలువడే వరకు థియేటర్లు 16 ఏండ్లలోపు మైనర్లను ఆయా వేళల్లో సినిమా ప్రదర్శనలకు అనుమతించొద్దని కోరింది. విచారణను వచ్చేనెల 22వ తేదీకి వాయిదా వేస్తూ జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గేమ్‌ఛేంజర్' సినిమా టికెట్ ధరల పెంపును, అదనపు షోలకు అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ల విచారణ తర్వాత హైకోర్టు ఈ నిర్ణయాన్ని తీసుకుంది. చట్ట ప్రకారం ఉదయం 8.40 గంటలలోపు, తెల్లవారు జామున 1.30 తర్వాత సినిమాలకు అనుమతి ఇవ్వరాదని పిటిషనర్ తరపు లాయర్ వాదించారు.. పుష్ప సినిమా వల్ల తొక్కిసలాట జరిగి ఒక మహిళ చనిపోయిందన్నారు. ఉదయం 11 గంటల్లోపు, రాత్రి 11 గంటల తర్వాత షోలకు పిల్లలను అనుమతిస్తే వాళ్ల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ఈ వాదనతో హైకోర్టు ఏకీభవించి ప్రభుత్వం చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని హెూంశాఖ, ఎఫ్‌డీసీలకు నోటీసులను జారీ చేసింది. అప్పటి వరకు థియేటర్ల ఓనర్లు 16 ఏండ్లలోపు పిల్లలను ఆ సమయంలో ప్రదర్శించే సినిమాలకు అనుమతి ఇవ్వరాదని ఆదేశించింది.

యూజీసీ ప్రతిపాదనలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన ముసాయిదా ప్రతిపాదనలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీసీ నియామకాలతోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు సంబంధించి యూజీసీ కొత్తగా రూపొందించిన ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు ఒక్క రూపాయి యూజీసీ ఇవ్వడం లేదన్నారు. కానీ మార్గదర్శకాల పేరుతో పెత్తనం చెలాయిస్తోందని విమర్శించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వీసీల నియామకంపై యూజీసీ ప్రతిపాదనలతో విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తి దెబ్బతింటుందని అన్నారు. ఈ ప్రతిపాదనలతో వీసీ నియామకం పూర్తిగా కేంద్రం చేతుల్లోకి పోతుందని విమర్శించారు. ఈ ప్రతిపాదనల వల్ల కలిగే నష్టంపై నివేదికను రూపొందించేందుకు నిపుణులతో కమిటీ వేశామని వివరించారు. ఆ నివేదిక రాగానే రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. యూజీసీ ప్రతిపాదనలను కేరళ, తమిళనాడు సహా పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున యూజీసీకి లేఖ రాస్తారని అన్నారు. యూజీసీ తీరుపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ కేంద్రానికి లేఖలు రాయాలంటూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు చెప్తామన్నారు. యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలు అమల్లోకి వస్తే వర్సిటీల్లో వీసీల నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి అధికారం ఉండబోదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం ఎవరినైనా నియమించొచ్చునీ, ప్రొఫెసర్లు కూడా కానవసరం లేదని చెప్పారు. గ్రాడ్యుయేషన్, పీజీలో ఏ సబ్జెక్టు చదివినా నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించిన సబ్జెక్టుతో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశముందనీ, ఇది సరైంది కాదని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన సబ్జెక్టుతో కూడిన బోధన అందబోదని ఆందోళన వ్యక్తం చేశారు. డిగ్రీలో సిలబస్ మార్పు కోసం ఇప్పటికే రెండు, మూడు సార్లు సమావేశాలను నిర్వహించామని వివరించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి సిలబస్‌ను పూర్తి చేసి విశ్వవిద్యాలయాలకు పంపిస్తామని అన్నారు. పరిశ్రమలు, మార్కెట్ అవసరాలు, విద్యార్థులకు ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని సిలబస్‌ను రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సిటీ యూనియన్ బ్యాంకుకు ఏడు అవార్డులు

- ఐబీఏ నుంచి మొత్తం ఏడు విభాగాల్లో..
- బ్యాంకు ఈడీ విజయ్ ఆనంద్ సంతోషం



హైదరాబాద్ : ఈనెల 24న ముగిసిన '20వ వార్షిక టెక్నాలజీ కాన్ఫరెన్స్, ఎక్స్‌పో అండ్ సైటేషన్ 2024'లో సిటీ యూనియన్ బ్యాంక్(సీయూబీ) ఏడు అవార్డులు పొందింది. వరుసగా రెండో ఏడాది, అన్ని ఏడు విభాగాల్లో సీయూబీ ఈ అవార్డులను దక్కించుకున్నది. ఇందులో డిజిటల్ సేల్స్, పేమెంట్స్ అండ్ ఎంగేజ్‌మెంట్, ఐటీ రిస్క్ మేనేజ్‌మెంట్, ఫిన్‌టెక్ అండ్ డిజిటల్ పేమెంట్ ఇండెక్స్ (డీపీఐ) అడాప్షన్, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ అనే నాలుగు విభాగాలలో ఉత్తమ ప్రదర్శనను కనబరిచి అవార్డులను పొందింది. అలాగే, ఏఐ అండ్ ఎంఎల్ అడాప్షన్‌లో రన్నరప్, టెక్నాలజీ టాలెంట్ అండ్ ఆర్గనైజేషన్, టెక్నాలజీ బ్యాంక్‌లలో స్పెషల్ అవార్డులను అందుకున్నది. బ్యాంకింగ్ ఇండస్ట్రీలో బెస్ట్ టెక్నాలజీ ప్రొవైడర్స్‌కు ఐబీఏ అవార్డులను అందిస్తారు.

సీయూబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ్ ఆనంద్‌కు టెక్నికల్ టీం సమక్షంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) డిప్యూటీ గవర్నర్ టి. రబి శంకర్ అవార్డులను అందించారు. ఏటికేడు అన్ని ఏడు విభాగాల్లో ఐబీఏ నుంచి అవార్డులు రావటం పట్ల విజయ్ ఆనంద్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మా టెక్నాలజీ వాడకాన్ని గుర్తించి ఐబీఏ ఈ అవార్డులు ఇచ్చిందన్నారు. కస్టమర్ల కోసం కొత్త ఐటీ ఆధారిత ఉత్పత్తులను తరచూ ఆవిష్కరిస్తున్నామని విజయ్ ఆనంద్ చెప్పారు. గతేడాది ఆగస్టులో నిర్వహించిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2024లో తమ కస్టమర్ల కోసం తాము ఎనిమిది కొత్త డిజిటల్ ఉత్పత్తులను లాంచ్ చేశామని తెలిపారు.

కస్టమర్ల ప్రయోజనాల కోసం నూతన ఐటీ సొల్యూషన్స్‌ను తీసుకొస్తామనీ, రాబోయే సంవత్సరాలలో ఐబీఏ నుంచి అన్ని విభాగాల్లో అవార్డులను పొందటానికి పని చేస్తామని చెప్పారు

అదృశ్యంపై వీడని ఉత్కంఠ

- బోటులో పేలుడు తర్వాత యువకుని ఆచూకీ గల్లంతు
- తీవ్రంగా గాలిస్తున్న రెస్క్యూ బృందాలు
- కన్నీరుమున్నీరవుతున్న కుటుంబసభ్యులు

నవతెలంగాణ - బంజారాహిల్స్


(ఫైల్)

హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌లో యువకుని అదృశ్యంపై ఉత్కంఠ నెలకొంది. భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజా వద్ద ఆదివారం నిర్వహించిన భారతమాతా మహాహారతి వేడుకల్లో రెండు బోట్లు కాలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో బోటులో ప్రయాణిస్తున్న ఓ యువకుడు కనిపించకుండాపోవడం కలకలం రేపుతోంది. కాగా, ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు కాలిన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగారం ప్రాంతానికి చెందిన అజయ్ తన స్నేహితులతో కలిసి భరతమాతకు మహా హారతి కార్యక్రమం చూడటానికి వచ్చాడు. అయితే ప్రమాదవశాత్తు పటాకులు పేలి రెండు బోట్లు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో బోటు డ్రైవర్ పల్లె ప్రణీత్, దుబ్బాసి సునీల్‌కు చేతులు, కాళ్లకు మంటలు అంటుకున్నాయి. అదే బోటులో ఉన్న నలుగురు యువకులు నీటిలో దూకి ఒడ్డుకు చేరుకున్నారు. క్షతగాత్రులను గాంధీ ఆస్పత్రికి తరలించగా, ఎమర్జెన్సీ వార్డులో చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉండగా అజయ్ ఆచూకీ లేకపోవడంతో ఆందోళన మొదలైంది. అజయ్ కోసం ప్రభుత్వం ప్రత్యేక బలగాలను రంగంలోకి దించి సోమవారం ఉదయం నుంచి గాలింపు చర్యలు చేపట్టింది. అయినా ప్రయోజనం లేకుండా పోయింది. తిరిగి మంగళవారం యువకుని కోసం గాలింపు చర్యలు యధావిధంగా కొనసాగుతాయని, ప్రత్యేక బృందాలతోపాటు డీఆర్ఎఫ్ టీమ్‌లు సంయుక్తంగా గాలిస్తాయని, లేక్ పోలీసులు తెలిపారు.

ఆందోళనలో కుటుంబసభ్యులు

అజయ్ ఆచూకీ లభించకపోవడంతో అతని కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. అజయ్‌తో వెళ్లిన స్నేహితులు క్షేమంగా ఉండటం, బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న అజయ్ అదృశ్యం కావడంతో, అజయ్ కోసం వాళ్ల కుటుంబసభ్యులు కాల్ చేశారు. కానీ అతని ఫోన్ స్విచ్చాఫ్ అని వచ్చింది. ఆస్పత్రిలో ఉన్నాడేమో అని వెళ్లి చూడగా ఏ ఆస్పత్రిలోనూ అజయ్ ఆచూకీ లభించలేదు. దాంతో అతని కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అజయ్‌కు ఈత రాదని, తమ పిల్లాడు ఏమయ్యాడోనని కన్నీరుమూన్నీరవు తున్నారు. మంగళవారం సైతం డీఆర్ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్లతో గాలిస్తామని పోలీసులు తెలిపారు.



కుటుంబ అనుబంధాలు మాయమైపోతున్నాయి

శాసన మండలి ప్రతిపక్ష నాయకులు మధుసూదనాచారి

జర్నలిజం పతనానికి యాజమాన్యాల వైఖరే కారణం : ఎస్. వినయకుమార్

త్యాగరాయ గాన సభలో ఫణి భార్గవ్ జయంతి

జర్నలిస్టులకు, సేవా సంస్థలకు పురస్కారాలు

నవతెలంగాణ-కల్చరల్

నేటి సమాజంలో కుటుంబ ఆప్యాయతలు, అనుబంధాలు మాయమైపోతున్నాయని శాసనమండలి ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ మరణించిన కుమారుని పేర ప్రతి ఏటా జర్నలిస్టులకు ప్రతిభా పురస్కారం, విద్యార్థులకు సామాజిక సేవా సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం విశేషమని చెప్పారు. హైదరాబాద్ శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా సుబ్బారావు కళా వేదికపై కళా నిలయం సంస్థ నిర్వహణలో సోమవారం ఫణి భార్గవ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నవీన్, రాధిక, జ్యోతికి నగదు ప్రతిభా పురస్కారం, విద్యార్థి క్రాంతి, అమృత వర్షిణీ సేవా సంస్థకు ఆర్థిక పురస్కారాలను మధుసూదనాచారి, సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి అందజేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి, ప్రజాశక్తి పూర్వ సంపాదకులు వినయకుమార్‌ను ఆత్మీయంగా సత్కరించారు.

ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ.. జర్నలిజం రంగంలో విలువలు మానవజాతి కల్తీ అయిన విధంగానే కల్తీ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితుల్లో అంకిత భావం, సేవా గుణం ఉన్న ఫణి భార్గవ్‌ను గుర్తు చేసుకుంటూ ప్రతిభ ఉన్న జర్నలిస్టులను గుర్తించి గౌరవించడం మంచి ఆలోచనని అభినందించారు. కె.రామచంద్రమూర్తి మాట్లాడుతూ.. సమాజంలో అన్ని రంగాలు పతన స్థాయిలో ఉన్నా ఇంకా న్యాయ వ్యవస్థ, పత్రికా రంగంలో విలువలు ఉండటం వల్లే సమాజం సజావుగా నడుస్తోందని చెప్పారు. కొడుకు స్మృతిలో పదేండ్లకుపైగా ఫణి భార్గవ్ జయంతిని ఘనంగా నిర్వహించడం అరుదు అన్నారు. అధ్యక్షత వహించిన ప్రముఖ కవి డాక్టర్ ఎంకె.రాము మాట్లాడుతూ.. ఫణి భార్గవ్ విద్యార్థిగా సామాజిక చింతనతో పలు సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారని గుర్తు చేశారు. ఆయన జీవితం నేటి యువతకు మార్గదర్శకం కావాలన్నారు.

వినయకుమార్ ప్రసంగిస్తూ.. జర్నలిజంలో విలువల పతనానికి కారణం యాజమాన్యాల వైఖరి అని చెప్పారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. పుచ్చలపల్లి సుందరయ్య సాహిత్యానికి, కళలకు, ప్రజా చైతన్యం మీడియాగా భావించారని, అందుకే సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. గానసభ అధ్యక్షులు కళా జనార్ధన మూర్తి ప్రారంభోపన్యాసం చేయగా, నేటి నిజం సంపాదకులు బేస దేవదాసు.. ఫణి గురించి చెప్పారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం

ప్రజా సమస్యలకే ప్రాధాన్యత

కోటిన్నర మంది కార్మికులకు కనీస వేతనాలు కరువు

2013 భూ సేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులకు పరిహారమివ్వాలి

ఈజీఎస్ పని దినాలు 200కు పెంచాలి

మూసీ ప్రక్షాళన పేర ఇండ్ల తొలగింపు అన్యాయం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, మల్లు లక్ష్మి

కీలకాంశాలపై తీర్మానాల ఆమోదం

పేదలకు స్థలాలిచ్చి ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలివ్వాలి

కనీస మద్దతు ధర చట్టం పట్టని బీజేపీ, కాంగ్రెస్



సంగారెడ్డి నుంచి మేకల కృష్ణయ్య

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల్లో చర్చించి, తీర్మానాలు ఆమోదించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలో ఆమోదించిన పలు తీర్మానాల వివరాలను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, మల్లు లక్ష్మి సోమవారం (సీతారాం ఏచూరి నగర్‌లోని మల్లు స్వరాజ్యం ప్రాంగణం) మీడియా పాయింట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. నాలుగు రోజుల పాటు జరుగుతున్న రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రంలోని రైతాంగం, కార్మికులు, పేదలు, నిర్వాసితుల సమస్యలతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించినట్టు తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా రైతాంగాన్ని మోసం చేశాయన్నారు. దేశ ప్రజలకు అన్నం పెట్టేందుకు రైతులు పండించే పంటలకు కనీస మద్దతు ధర కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానం చేసిందని తెలిపారు. కనీస మద్దతు ధరల చట్టం కోసం రైతాంగం దేశవ్యాప్తంగా సమరశీలంగా పోరాడుతుంటే కేంద్రం నిర్బంధం ప్రయోగిస్తుందన్నారు. ప్రధాని మోడీ ఎన్నికల ముందు కనీస మద్దతు ధర చట్టం తెస్తామని చెప్పి మూడో సారి అధికారంలోకి వచ్చాక మోసం చేశారని విమర్శించారు. వ్యవసాయోత్పత్తులకు డాక్టర్ ఎం.ఎస్ స్వామినాథన్ సూచించిన ప్రకారం పెట్టుబడులను నిర్ధారించి దానికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించే విధంగా చట్టం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సైతం ఎన్నికల వేళ రైతులు పండించే ఆరు రకాల పంటలకు బోనస్ ఇస్తామని, నాలుగు రకాల పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని, అధికారంలోకి రాగానే పట్టించుకోవడంలేదని విమర్శించారు.

రాష్ట్రంలో ఉన్న కోటీ 30 లక్షల మంది కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ విడుదల చేసిన కనీస వేతనాల జీవోలో రోజుకు రూ.178 కూలి ఇస్తే సంబరపడాలని చెప్పడం సిగ్గుచేటన్నారు. కుటుంబ పోషణకు నెలకు రూ.4628 ఎలా సరిపోతాయని అన్నారు. రాష్ట్రంలో ఏ బీజేపీ నాయకుడైనా సరే ఆ వేతనంతో తమ కుటుంబాన్ని గడుపుకోగలడా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ.10 వేల కనీస వేతనం నిర్ణయించారని, ప్రతి ఐదేండ్లకోసారి కనీస వేతనాలను పునర్ నిర్ణయం చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే మూడు పర్యాయాలు పెంచాల్సి ఉన్నా రాష్ట్రంలో కనీస వేతనాలు పెంచడం లేదన్నారు. కనీస వేతనాలను పెంచితే ప్రభుత్వానికి పైసా ఖర్చు ఉండదని, అయినా పెట్టుబడిదారులు, కార్పొరేట్ల లాభాల కోసం కార్మికులకు కనీస వేతనాలు పెంచేందుకు పాలకులు సిద్ధపడటం లేదన్నారు. 73వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాల ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం రూ.11 వేల వేతనం ఇస్తే సరిపోతుందని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. రాష్ట్రంలో ప్రజలెదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో ఐక్య పోరాటాలు నిర్వహించేందుకు మహాసభలో ఉద్యమ కార్యాచరణను ఖరారు చేయనున్నట్టు తెలిపారు.

సొంతిల్లు ఆత్మగౌరవ సమస్య: మల్లు లక్ష్మి

సొంతిల్లు అనేది ఆత్మగౌరవ సమస్యగా ఉంటుందని, రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు ఇండ్లులేక ఆర్థిక ఇబ్బందుల్లో కాపురాల్ని నెట్టుకొస్తున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా ఒకేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. టీఆర్ఎస్ నియంతృత్వ ప్రభుత్వాన్ని కాదనుకొని కాంగ్రెస్‌కు ఓట్లేసిన ప్రజలను ఈ ప్రభుత్వం కూడా మోసం చేస్తుందన్నారు. సీపీఐ(ఎం) పోరాటాల ఫలితంగా సీఎం రేవంత్ రెడ్డి జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా రాష్ట్రంలోని 110 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లు మంజూరు చేస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు ఎన్నికల ముందు ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాత్రం రూ.5 లక్షలే ఇస్తామని చెప్పడం మోసం చేయడమే అవుతుందన్నారు.

కేరళలోని లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణం కోసం రూ.10 లక్షలు చెల్లిస్తుందన్నారు. ఇంటి నిర్మాణ వ్యయం పెరుగుతున్నందున లబ్దిదారునికి రూ.15 లక్షల చొప్పున చెల్లించాలని మహాసభ డిమాండ్ చేసిందని తెలిపారు. ఇంటి స్థలాలు లేని పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. రాష్ట్రంలో ఇండ్లులేని పేదలు లక్షకుపైగా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం వారిపై నిర్బంధాన్ని ప్రయోగించి కేసులు పెట్టి భయబ్రాంతులకు గురి చేసి అప్రజా స్వామికంగా వ్యవహరించడం దుర్మార్గ మన్నారు. ప్రభుత్వం భేషరతుగా పేదలపై పెట్టిన కేసుల్ని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్రంలో 2.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్లమెంటులో ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద పేదలకు ఎన్ని ఇండ్లు ఇచ్చారో చూపించగలరా అని ప్రశ్నించారు. రాబోయే కాలంలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేసే వరకు సమరశీలంగా ప్రజా పోరాటాలు నిర్వహిం చాలని మహాసభ ఉద్యమ కర్తవ్యంగా ఎంచు కుందన్నారు. రాష్ట్రంలో ఇంటి స్థలాలు లేని పేదలను గుర్తించి ఖాళీగా ఉన్న బంజరు, ప్రభుత్వ భూములను ఇండ్ల స్థలాల కోసం కేటా యించి, పేదలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

అదే విధంగా జాతీయ ఉపాధి హామీ కింద పని చేస్తున్న గ్రామీణ పేదలకు సంవత్సరానికి 200 పని దినాలు, రోజుకు రూ.600 వేతనం చెల్లించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ చట్టాన్ని నిర్వీ ర్యం చేస్తున్నారన్నారు. ఈజీఎస్ పథకాన్ని పట్టణాల్లోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మూసీ ప్రక్షాళన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇండ్లను కూల్చి వేయడం దారుణ విషయమన్నారు. దశా బ్దాలకు పైగా పేదలు నివాసముంటుంటే ఉన్నట్టుండి బుల్డోజర్లు పెట్టి నేలమట్టం చేయడం దుర్మార్గమన్నారు. కార్పొరేట్ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం కలిసి మూసీ ప్రక్షాళనను కాస్త రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు. భూ నిర్వాసి తులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ ధరకు మూడింతలు పెంచి నష్టపరి హారం ఇవ్వాలని తెలిపారు. ఈ సమా వేశంలో సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య పాల్గొన్నారు.

నేడు నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

పలు అంశాలపై చర్చలు, తీర్మానాలు | దిశా నిర్దేశం చేసిన జాతీయ నేతలు | ముగియనున్న సీపీఐ (ఎం) రాష్ట్ర మహాసభలు

సంగారెడ్డి నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేస్తూ సంగారెడ్డి పట్టణంలో కొనసాగుతున్న సీపీఐ (ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయి. సోమవారం నాటికి మూడో రోజుకు చేరుకున్న ఈ మహాసభల్లో పలు ప్రజా సమస్యలు, సామాజికాంశాలపై తీర్మానాలు చేశారు. కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మహిళలు, ఆదివాసీలు, దళితులకు సంబంధించిన పలు అంశాలపై రంగాల వారీగా చర్చలు జరిపారు. రాబోయే కాలంలో చేపట్టాల్సిన ఉద్యమాలు, కర్తవ్యాలపై సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఏ.విజయరాఘవన్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు ప్రజా నాట్య మండలి కళాకారుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతినిధులను ఆద్యంతం ఉర్రూతలూగిస్తూనే ఆలోచింపజేశాయి. అమరవీరుల స్థూపానికి నివాళులు, అగ్రనేత సీతారాం ఏచూరి స్మరణతో మహాసభల ప్రాంగణం మొత్తం పోరాట స్ఫూర్తిని నింపింది. దేశానికి, పార్టీకి ఏచూరి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కార్యకర్తలు, నాయకులు ఆయనకు విప్లవ జోహార్లు అర్పించారు. కాగా మహాసభల చివరి రోజైన మంగళవారం సీపీఐ (ఎం) రాష్ట్ర నూతన కమిటీని మహాసభ ఎన్నుకోనుంది. దీంతోపాటు తమిళనాడులోని మధురైలో ఏప్రిల్‌లో నిర్వహించబోయే పార్టీ అఖిల భారత మహాసభలకు ప్రతినిధులను ఎన్నుకోనున్నారు.


తీర్మానాలు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
వీడీసీలను నిషేధించాలి : స్కైలాబ్‌బాబు



తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలనీ, వీడీసీలను నిషేధించాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్‌బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రతినిధుల సభలో తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ తీర్మానాన్ని ఉడుత రవీందర్ బలపరిచారు. ఈ సందర్భంగా స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ. .వర్గీకరణ నేపథ్యంలో దళితుల మధ్య వైషమ్యాలు తీవ్రంగా పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. కుల దురంహకార హత్యలు పెరగడం పట్ల తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలంటూ అన్ని రాజకీయ పార్టీలను కోరగా సీపీఐ(ఎం) మాత్రమే తమ మ్యానిఫెస్టోలో చేర్చిందని చెప్పారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులపై మతోన్మాద దాడులు కొనసాగుతున్నాయని వాపోయారు. ఈ క్రమంలో మతోన్మాద శక్తుల దాడులకు వ్యతిరేకంగా సామాజిక ఉద్యమాలను బలోపేతం చేయనున్నట్టు తెలిపారు. తద్వారా దళితులందర్నీ ఐక్యం చేసే కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలనీ, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

మైనార్టీ అభివృద్ధికి నిధులు కేటాయించండి
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్‌డీ అబ్బాస్



కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీనిచ్చి నట్టుగా రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి రూ.4 వేల కోట్ల నిధులు కేటాయిం చాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్‌డీ.అబ్బాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర మహాసభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సీపీఐ(ఎం) నాయకులు నబీ బలపరిచారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ.. మైనార్టీలకు సబ్‌ప్లాన్ అమలు చేయాలనీ, ఇతర సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదివాసీల అభివృద్ధి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్



రాష్ట్రంలో ఆదివాసీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మహాసభలో ఆయన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సీపీఐ(ఎం) నాయకులు పూసం సచిన్ బలపరిచారు. ఈ సందర్భంగా బండారు రవికుమార్ మాట్లాడుతూ..తునికాకు సేకరణకు తక్షణం టెండర్లను కోరారు.సాగులో ఉన్న అటవీ భూములకు పోడు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో అమలు కోసం రోడ్‌మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఫారెస్టు అధికారులు సాగుభూముల చుట్టూ కందకాలను తవ్వడాన్ని ఆపాలనీ, గిరిజనులపై పెట్టిన కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. వలస ఆదివాసీలకు ఎస్టీ(కోయ) సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. అడవిలో ఉంటూ 50 శాతానికిపైగా ఆదివాసీలు నివసించే గ్రామాలను ఐదో షెడ్యూల్‌లో చేర్చాలని కోరారు. జీవో నెంబర్ 3, ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.



వక్ఫ్ బిల్లుపై ప్రతిపక్షాల సవరణలకు 'నో'

ఎన్డీఏ ప్రతిపాదనలకు జేపీసీ ఆమోదం

అదో ప్రహసనం.. కమిటీ చైర్మెన్ నియంతలా వ్యవహరించారు : విపక్షాల ఆగ్రహం

న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ బిల్లును పరిశీలించిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ సోమవారం అధికార బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సభ్యులు ప్రతిపాదించిన అన్ని సవరణల్ని ఆమోదించింది. అదే సమయంలో ప్రతిపక్ష సభ్యులు సూచించిన మార్పులన్నింటినీ తోసిపుచ్చింది. సమావేశం అనంతరం కమిటీ చైర్మెన్ జగదాంబికా పాల్ విలేకరులతో మాట్లాడుతూ ఆమోదించిన సవరణలు చట్టానికి మరింత మెరుగైన, సమర్థవంతమైన రూపాన్ని ఇస్తాయని చెప్పారు. ప్రతిపక్ష సభ్యులు మాత్రం సమావేశం జరిగిన తీరును నిరసించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను చైర్మెన్ పాల్ అపహాస్యం చేశారని విమర్శించారు.

'ఇదో ప్రహసన కసరత్తు. మా గోడును ఎవరూ వినలేదు. పాల్ ఓ నియంతలా వ్యవహరించారు' అని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఈ ఆరోపణను జగదాంబికా పాల్ తోసిపుచ్చారు. ప్రక్రియ యావత్తూ ప్రజాస్వామ్యబద్ధంగా సాగిందని, మెజారిటీ సభ్యుల అభిప్రాయాన్ని ఆమోదించడం జరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. బిల్లులోని 14 క్లాజుల్లో ఎన్డీఏ సభ్యులు సూచించిన సవరణల్ని ఆమోదించామని తెలిపారు. మొత్తం 44 క్లాజుల్లోనూ ప్రతిపక్షాలు సవరణలు ప్రతిపాదించి అడ్డంకులు సృష్టించాయని, అవన్నీ చర్చల అనంతరం ఓటింగ్‌లో తిరస్కరణకు గురయ్యాయని అన్నారు.

ఇవి సవరణలు ..

అధికార పక్షానికి చెందిన 16 మంది ఎంపీలు సవరణల్ని సమర్థించగా ప్రతిపక్షానికి చెందిన 10 మంది వ్యతిరేకించారు. ఆమోదం పొందిన సవరణల ప్రకారం....ప్యానల్‌లో ముస్లిమేతర సభ్యుల సంఖ్య పెరుగుతుంది. ఇకపై ప్యానల్ సభ్యుల్లో ఇద్దరు ముస్లిమేతరులు ఉండవచ్చు. అంటే వక్ఫ్ ప్యానల్ సభ్యుల్లో ఇద్దరు హిందువులు లేదా ఇతర మతాలకు చెందిన వారు ఉండవచ్చు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ప్రతిపాదించిన క్లాజ్ 14 ప్రకారం (ఇది కూడా ఆమోదం పొందింది) ఎవరైనా ఐదు సంవత్సరాల పాటు ఇస్లాంను ఆచరించి, అతని ఆస్తికి సంబంధించి ఎలాంటి అవకతవకలు జరిగి ఉండని పక్షంలో మాత్రమే అతను తన ఆస్తిని వక్ఫ్‌కు ఇవ్వవచ్చు. ఇక వక్ఫ్ ట్రిబ్యునల్‌లో ఇద్దరికి బదులు ముగ్గురు సభ్యులు ఉంటారు. మూడో వ్యక్తి ఇస్లాం స్కాలర్ అయి ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం నియమించే ఏ అధికారి అయినా వక్ఫ్ ఆస్తిని పరిశీలించి పర్యవేక్షించవచ్చు. గతంలో ఆస్తిని సర్వే చేసే అధికారం కలెక్టరుకు మాత్రమే ఉండేది. ఆమోదం పొందిన సవరణల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, జిల్లా మెజిస్ట్రేట్లను కొన్ని బాధ్యతల నిర్వహణ కోసం నియమించవచ్చు. ముసాయిదా నివేదికను వక్ఫ్ ప్యానల్ సభ్యులకు మంగళవారం పంపిణీ చేస్తారు. ఐదు వందలకు పైగా పేజీలున్న తుది నివేదికను బుధవారం లాంఛనంగా ఆమోదిస్తారు.

ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వివిధ సప్లమెంటరీ బిల్లులైన సంపాదిత సెలవులు, జిపిఎఫ్ రుణాలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, పెన్షన్ బకాయిలను వెంటనే ఆర్థికశాఖ ద్వారా క్లియర్ చేయాలని అన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సంబంధించి ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగోన్నతులు కల్పించాలని, జీరో వన్ జీరో వేతనాలు, ఉపాధ్యాయుల ప్రమోషన్లు అమలు చేయాలన్నారు. ప్రీ ప్రైమరీ తరగతులను అంగన్వాడీల్లో కాకుండా ప్రాథమిక పాఠశాలల్లోనే నిర్వహించాలని సూచించారు. కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులకు టైం స్కేల్, వివిధ రకాల సెలవులను వర్తింపజేయాలని అన్నారు. గురుకుల పాఠశాలల్లో పనివేళలను సరిచేయాలన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కె.అరుణ భారతి, జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, జిల్లా కార్యదర్శి బి.ఆడం, వి.రమేష్, సిహెచ్.రమేష్, డి.లాలు, జి.శోభారాణి, సిహెచ్.వీరారెడ్డి, ఆర్.శీను, పి.అభినవ్, పి.కరుణాకర్ రెడ్డి, పి.నాగేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, ఏ.శీనయ్య, కె.సీనయ్య, డి.దయాకర్, కె.రాజన్న, ఎం.వంశీ, ధారభిక్షం, ఆర్.సత్యనారాయణ, కె.ఉదయభాస్కర్, సైదా పాల్గొన్నారు.

అర్హతలు లేకున్నా అధ్యాపకుల నియామకం

ఫ్యాకల్టీ నాణ్యతపై ప్రభావం

యూజీసీ తాజా నిబంధనలపై విద్యావేత్తల ఆగ్రహం



న్యూఢిల్లీ : పీహెచ్‌డీ డిగ్రీ లేకపోయినా, జాతీయ అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించకపోయినా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కొన్ని పాఠ్యాంశాలను బోధించడానికి అధ్యాపకులను నియమించుకునేందుకు యూజీసీ అనుమతిస్తోంది. టెక్నాలజీ, యోగా, నాటకం, సంగీతం, కళలు, విజువల్ ఆర్ట్స్‌తో పాటు శిల్పం వంటి ఇతర సంప్రదాయ భారతీయ కళా రూపాలకు సంబంధించిన పాఠ్యాంశాలను బోధించే అధ్యాపకులకు పీహెచ్‌డీ, నెట్ వంటి అర్హతలు అవసరం లేదంటూ యూజీసీ తాజాగా ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. వీటిపై ఫిబ్రవరి ఐదవ తేదీ లోగా అభిప్రాయాలు తెలియజేయాలని యూనివర్సిటీ సీనియర్ అధికారులను కోరింది. ముసాయిదా నిబంధనల ప్రకారం అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను నియమిం చాలంటే అభ్యర్థికి పీహెచ్‌డీ డిగ్రీ కానీ లేదా నెట్ పరీక్ష ఉత్తీర్ణత కానీ అవసరం. అయితే కళలకు సంబంధించిన ఫ్యాకల్టీ నియామకానికి ఈ సూత్రం వర్తించదు. అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు ఐదు సంవత్సరాల వృత్తి నైపుణ్యం ఉంటే సరిపోతుంది. రాష్ట్ర లేదా జాతీయ స్థాయిలో వారు వృత్తిపరంగా మంచి విజయాలు సాధించి ఉండాలి. థియరీపై పరిజ్ఞానం అవసరం. ఇంజినీరింగ్, టెక్నాలజీ సబ్జెక్టుల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులు కావాలంటే కనీసం 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఉండాలి. దీనితో పాటు ఏఐసీటీఈ నిర్దేశించిన నియామక నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. అయితే పీహెచ్‌డీ డిగ్రీ లేదా నెట్ అర్హత లేకుండా అభ్యర్థులను నియమించడం ఫ్యాకల్టీ నాణ్యతపై ప్రభావం చూపుతుందని గౌహతిలోని కాటన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రమేష్ చంద్ర దేకా అభిప్రాయపడ్డారు. పీహెచ్‌డీ లేని అభ్యర్థుల ఎంపిక కోసం జాతీయ లేదా రాష్ట్ర స్థాయిలో ప్రవేశ పరీక్ష నిర్వహించాలని ఆయన సూచించారు. ఏ సబ్జెక్టును బోధించే వారికైనా జాతీయ స్థాయి నెట్ లేదా రాష్ట్ర స్థాయి స్లెట్ లేదా పీహెచ్‌డీ డిగ్రీ కనీస అర్హతగా ఉండాలని ఆయన చెప్పారు. పేరున్న విదేశీ విశ్వవిద్యాలయాల్లో సీనియర్ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు బోధించే వారికి పీహెచ్‌డీ అవసరమేనని జేఎన్‌యూ మాజీ ప్రొఫెసర్ రాజీవ్ కుమార్ తెలిపారు.

నెట్ అర్హత పీహెచ్‌డీ డిగ్రీకి ప్రత్యామ్నాయం కాబోదని, సరైన ఫ్యాకల్టీని నియమించుకోవాలంటే పీహెచ్‌డీ తప్పనిసరి అని ఆయన అన్నారు. కాగా యూజీసీ నిర్ణయాన్ని ఆంధ్ర యూని వర్సిటీ ఆంగ్ల విభాగం అధిపతి ఎస్.ప్రసన్న శ్రీ సమర్థించారు.

2021 నుంచి యూనివర్సిటీల్లో ఫ్యాకల్టీని నియమించాలంటే పీహెచ్‌డీ డిగ్రీ తప్పనిసరి అని 2018లోనే యూజీసీ ఓ నిబంధన తీసుకొచ్చిందని, అయితే అది ఇప్పుడు అమలు కావడం లేదని హిస్సార్‌లోని గురు జంబేశ్వర్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ఆర్కే చౌహాన్ గుర్తు చేశారు. 'గతంలో కొన్ని కారణాలతో పీహెచ్‌డీ లేదా నెట్‌ను తప్పనిసరి చేసి ఉండకపోతే దానిని యూజీసీ సమీక్షించాలి. ఆ కారణాలు ఇప్పటికీ వర్తిస్తాయా లేదా అనే విషయాన్ని పరిశీలించాలి' అని ఆయన అన్నారు. ఒకటి రెండు దశాబ్దాల క్రితం కొన్ని సబ్జెక్టుల్ని బోధించడానికి నెట్ అర్హత లేదా పీహెచ్‌డీ డిగ్రీ ఉన్న అభ్యర్థులు తగిన సంఖ్యలో ఉండి ఉండకపోవచ్చునని, అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, కాబట్టి పాత నిబంధనలనే పట్టుకొని వేళ్లాడటం సరికాదని ఆయన చెప్పారు.

సంపాదకీయం

ఆలస్యంగా మేల్కొన్నా..



కొంత ఆలస్యంగా మేల్కొన్నా.. సరైన దారిలోనే నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి అడుగులు వేయడం హర్షణీయం. ఆ అడుగులు ఈ దిశగా పడితేనే రాష్ట్ర ప్రయోజనాలకు దోహదపడుతాయి. ఏ మాత్రం తప్పటడుగులుగా మారినా రాష్ట్రాల హక్కులకు ప్రమాదం వాటిల్లక మానదు. నిజానికి కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూజీసీ నిబంధనలను గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. వారితో రేవంత్ రెడ్డి ఈపాటికే గొంతు కలిపి ఉంటే ఇంకా బాగుండేది. ఇప్పటికైనా తెలంగాణ సీఎం కేరళ, తమిళనాడు రాష్ట్రాలతో కలిసి ఉద్యమిస్తామనడం ఆహ్వానించ దగ్గ పరిణామం.

విశాల భావాలతో విలసిల్లాల్సిన విశ్వవిద్యాలయాలను కాషాయ రాజకీయ కేంద్రాలుగా మార్చాలన్న కమలనాథుల ఆలోచనల అమలులో భాగమే నేటి యూజీసీ ముసాయిదా. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల నియామకంపై గవర్నర్లకు పూర్తి అధికారం కల్పిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) జారీచేసిన ముసాయిదా నోటిఫికేషన్ రాష్ట్రాల హక్కులను పాతరేయడమే. సహజంగా యువతలో ఉరకలెత్తే తార్కిక ఆలోచనలకు ఊతమివ్వకుండా నిరర్థక భావోద్వే గాలను వారి బుర్రలోకి జొప్పించే ప్రయత్నాలను అధికారికంగా చేయడమే తాజా నిబంధనల ఉద్దేశ్యం. యూజీసీ నిబంధనల ముసుగులో వర్సిటీలపై అధిపత్యం కోసం కేంద్రం ప్రయత్నిస్తున్నదని మన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు ముమ్మాటికీ నిజం.

> ఉన్నత విద్యను పూర్తి స్థాయిలో వ్యాపారమయం చేసి తమ కార్పొరేట్ స్నేహితుల ఆకాంక్షలను నెరవేర్చడానికి కూడా ప్రతిపాదిత మార్పులు ఉపయోగపడతాయి. అందుకే, రాష్ట్ర ప్రభుత్వాలతో, విద్యారంగనిపుణులతో ఏ మాత్రం చర్చించకుండా, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం, యూజీసీ ఈ ముసాయిదాను రూపొందించి విడుదల చేశాయి. ఈ చర్య పూర్తిగా అప్రజాస్వామికం!

ఉన్నత విద్యా వ్యవస్థను కాషాయికరించాలనుకోవడం మోడీ తలంపులో భాగమే. అదే జరిగితే రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను నామమాత్రం చేయడమే. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమే కాదు.. మన సంస్కృతిపై దాడి కూడా. బహుభాషలు, విభిన్న సంస్కృతులు, విభిన్న ఆకాంక్షల సమాహారం మన దేశం. వాటిపై దాడి జరిగితే దేశం మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ఇలాంటి దాడులను తిప్పికొట్టాల్సిన ఆవశ్యకత నేడు అన్ని రాష్ట్రాలపైనా ఉంది.

విశ్వవిద్యాలయాలంటేనే మేధో నిలయాలు! వేనవేల చర్చలకు, భావాల సంఘర్షణలకు, నూతన ఆవిష్కరణలకు కేంద్రాలు! ఒక్క మాటలో చెప్పాలంటే భవిష్యత్ దేశ నిర్మాణం జరిగేది అక్కడే. అటువంటి చోట కనీసం పీహెచ్‌డీ నెట్ అర్హతలు లేని వారితో సాంకేతికత, నాటకం, సంగీతం, దృశ్య, ప్రదర్శన కళలు, శిల్పం, యోగా వంటి సబ్జెక్టులు బోధించాలని చూడడం ఆందోళనకరం.

సంస్థలకు నాయకత్వం వహించే వ్యక్తి ఆదర్శప్రాయంగా, అందరికీ ఆమోద యోగ్యుడిగా ఉండాలి. కానీ, తాజా మార్గదర్శకాల ప్రకారం ప్రయివేటు రంగానికి చెందిన వారితో పాటు, ఎటువంటి విద్యానుభవమూ లేని వారిని కూడా వైస్ ఛాన్సలర్లుగా నియమించే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే ఇదంతా జరిగేది గవర్నర్ కనుసన్నల్లోనే! ఇప్పటికే రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరు అనారోగ్యకరంగా ఉన్నది. తాజాగా వీసీల నియామక బాధ్యత కూడా వారికే అప్పగించడమంటే రాష్ట్రప్రభుత్వాలను మరింత ఇబ్బందులకు గురి చేయడమే వారి హిడెన్ ఎజెండాగా ఉంది. విద్యా వ్యవస్థకు ప్రమాదకరంగా ఉన్న ఇలాంటి నిబంధనలను ఫిబ్రవరి 5లోగా వెనక్కి తీసుకోవాలని యూజీసీకి స్పష్టం చేయాల్సిన బాధ్యత విద్యావేత్తలు, అధికారులపై ఉంది.

మతతత్వ, కార్పొరేట్ శక్తుల కలయికగా నరేంద్రమోడీ ప్రభుత్వం ఉందన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అనేక కీలక రంగాలను సంఘ్ పరివారంతోనూ, ఆ భావజాలంతోనూ నింపిన ఘనత కేంద్ర సర్కారుకు ఉంది. ఇప్పుడు ఉన్నత విద్యా రంగాన్ని అటువంటి మౌఢ్యపు ఆలోచనలతో మెదళ్లను నింపుకున్న వారితోనూ, ఆ భావజాలాన్ని ప్రచారం చేసే వారితోనూ నింపివేయడానికే ఈ కుటిల ఎత్తుగడలకు పాల్పడుతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. పనిలోపనిగా ఉన్నత విద్యను పూర్తి స్థాయిలో వ్యాపారమయం చేసి తమ కార్పొరేట్ స్నేహితుల ఆకాంక్షలను నెరవేర్చడానికి కూడా ప్రతిపాదిత మార్పులు ఉపయోగపడతాయి. అందుకే, రాష్ట్ర ప్రభుత్వాలతో, విద్యారంగనిపుణులతో ఏ మాత్రం చర్చించకుండా, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం, యూజీసీ ఈ ముసాయిదాను రూపొందించి విడుదల చేశాయి. ఈ చర్య పూర్తిగా అప్రజాస్వామికం!

యూనివర్శిటీలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల నిర్వహణ కోసం అవుతున్న ఖర్చులో 80 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తున్నాయి. అయితే, ఈ వాస్తవ పరిస్థితులు, రాజ్యాంగ నిర్దేశాలను కేంద్రంలోని మోడీ సర్కారు నామమాత్రంగా కూడా పట్టించుకోవడం లేదు. అందుకే, కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు ఈ చర్యపై తీవ్రంగా స్పందించాయి. రెండు రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. ఈ దిశగా తెలంగాణ శాసనసభలో కూడా తీర్మానం చేసి సీఎం తన చిత్తశుద్ధిని చాటుకోవాల్సిన అవసరం ఉంది. ఉన్నత విద్యను కాషాయీకరించడాన్ని, వ్యాపారమయం చేసే ఎత్తుగడలను తిప్పికొట్టడానికి జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. రాజ్యాంగాన్ని, అది నెలకొల్పిన విలువలను రక్షించుకోవాలి. అప్పుడే దేశాన్ని కాపాడుకోగలిగిన వారమవుతాం.


యుద్ధ శిథిలాల కడుపుకోత
విషాద గీతాల కన్నీళ్ల
నిప్పుకణిక కళ్లల్లోంచి
ఎగిసి పడుతున్న మంటలకు
దావోస్ సభలు చలికాచుకుంటున్నాయి

కంపెనీలు ప్రాజెక్టులు
అరచేతిలో వైకుంఠాలు
అభివృద్ధి ఉపాధి కల్పనలు

షరతులు అంగీకారాలు
సీ.ఈ.ఓ.లు రాజకీయ ప్రతినిధులు
చేతులు మార్చుకుంటున్న
కాగితం మీద కందిపప్పు
ఒప్పందాల అవగాహన పత్రాలు

రుణమను నువ్వు ఆర్థిక సహాయమను
పేరు ఏదైనా ఒక్కటే
పూల బొకే లాటి
చక్కెరపూత సంభాషణలు

బ్లర్బ్



రెప్పలు తెరచి ఉండగానే
సుతారంగా కనుగుడ్లను
ఒడుపుగా మాయం చేసేకాలం

ఉద్రిక్తలు వారే పెంచుతారు
యుద్ధాలు వారే చేయిస్తారు
సహాయ శిబిరాలను నిర్మించి
హెలికాప్టర్ మీంచి గొప్ప ఉదారతతో
నిత్యావసరాలను వారే విసిరేస్తారు

నొప్పి తెలియకుండా
ఎన్ని రకాల సుద్దులు బుద్దులు చెప్పినా
అమాయక శిశువులు స్త్రీలు వృద్ధులు
డాలర్ దాహానికి ఆహుతి అవుతుంటారు

శ్రమవస్తువు వినియోగదారుడు
ప్రతిదీ షోకేస్‌లో
అందంగా ప్రదర్శించి
మార్కెట్ చేయబడుతుంది

నాకు తెలియక అడుగుతా
రాజ్యాలకు రాజ్యాలను నడిపిస్తున్న
కుంపినీల లక్ష్యం ప్రజాసంక్షేమమైతే
దేశదేశాలు లేబర్ అడ్డామీద
పనికోసం వలస కూలీలుగా
ఎందుకు నిలబడుతున్నారు

-జూకంటి జగన్నాథం

ఆర్థిక వృద్ధికి మార్గం ఏది?




ప్రభాత్ పట్నాయక్

ప్రభుత్వం తరపున వకాల్తా పుచ్చుకుని మాట్లాడేవారంతా- అటు కన్సల్టెన్సీ సంస్థల మొదలు ఇటు ఆర్థిక వ్యవహారాల మీద రాసే పత్రికల వరకూ - అందరూ ఇప్పుడు ఒకటే పాట అందుకున్నారు. దిగజారిపోతున్న భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు మళ్ళీ పుంజుకోవాలంటే దేశీయంగా వినిమయాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలంటూ వారంతా ఘోషిస్తున్నారు. ఈ బృందంతో తాజాగా ఇప్పుడు రిజర్వు బ్యాంకు కూడా గొంతు కలిపింది. పారిశ్రామికవేత్తల 'వేటాడే జంతు ప్రవృత్తి'ని మళ్ళీ ప్రేరేపించాలంటే తక్షణమే దేశీయ వినిమయాన్ని పెంచాల్సిందేనంటూ తాజా బులెటిన్‌లో ఆర్‌బీఐ పేర్కొంది.

వాళ్ళందరూ చెప్తున్నట్టు 2024-25లో మన దేశ ఆర్థిక వృద్ధిరేటు ముందు అనుకున్న 7 శాతం బదులు 0.5 శాతం తగ్గి 6.5 శాతంగా ఉండబోతోందన్నదే వాస్తవమైతే ఇంత ఆందోళన పడిపోవడం దేనికి? 6.5 శాతం వృద్ధి రేటు గనుక ఉండేట్టయితే అదేమీ అంత దిగజారిపోవడం కాదు. అర్జెంటుగా 'వేటాడే జంతు ప్రవృత్తి'ని ప్రేరేపించాల్సిన అగత్యమూ లేదు. ఐనా వాళ్ళంతా ఇంత ఆందోళన పడుతున్నారంటే వాళ్ళు చెప్తున్న జీడీపీ లెక్కలన్నీ తప్పుల తడకలన్నమాట. అతి అంచనాలు వేసి మనకు చూపిస్తూ వచ్చారన్నమాట. ఇక ఆర్‌బీఐ మాట్లాడుతున్న 'దేశీయ వినియోగం' అనేది శ్రామిక ప్రజల వినియోగం కాదు. కేవలం పట్టణ మధ్య తరగతి వినియోగం మాత్రమే.

ఒకవేళ శ్రామికవర్గ పేదల వినియోగాన్ని పెంచాలని అనుకుంటే అందరికీ వేతనాల స్థాయిని పెంచితే సరిపోతుంది. చట్ట ప్రకారం చెల్లించవలసిన కనీస వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయిస్తే చాలు. కాని ఎల్ అండ్ టీ చైర్మన్ వారానికి 90 గంటలు పని ఉండేలా పెంచాలని డిమాండ్ చేశాడు. తక్కిన ఏ పరిశ్రమాధిపతీ అతనితో విభేదించలేదు. అతను కోరినదే గనుక అమలైతే అప్పుడు మన ఫ్యాక్టరీలన్నీ జర్మన్ నాజీ నిర్బంధ శిబిరాలుగా మారుతాయి. వాటిలోకి వెళ్ళినవాళ్ళు మళ్ళీ తిరిగి రావడం అంటే శవాలుగానే! ఇళ్ళల్లో భార్యల కళ్ళల్లోకి చూసుకుంటూ కాలాన్ని వృధా చేసేకన్నా ఆ సమయాన్ని డ్యూటీలో వెచ్చించడం మంచిదని ఆ ఎల్ అండ్ టీ చైర్మన్ వ్యాఖ్యానించాడు! జర్మనీలోని ఆష్విజ్ కాన్సెంట్రేషన్ క్యాంప్ దగ్గర "పని చేయడం ద్వారానే స్వేచ్ఛ పొందుతారు" అన్న బోర్డు ఉండేది. ఇతగాడు చెప్పినది చూస్తే ఆ బోర్డు గుర్తుకొస్తోంది. ఏదేమైనా, యజమానులు పని గంటలు పెంచాలంటున్నారే తప్ప వినిమయ శక్తి పెంచుతాం అని, లేదా వేతనాలను పెంచుతాం అని చెప్పడం లేదు.



మరి పట్టణ మధ్య తరగతి ప్రజల వినిమయ శక్తిని పెంచడానికి ఏం చేయాలని సూచిస్తున్నారు? ఆహార వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించాలని సూచిస్తున్నారు. అలా చేస్తే ఇతర వినిమయ వస్తువుల కొనుగోళ్ళు పెరుగుతాయని అంటున్నారు. ఆహార వస్తువుల ధరల నియంత్రణ చేయవలసిందే. కాని దానివలన పట్టణ మధ్య తరగతి ప్రజల వినియోగం కొత్తగా పెరిగిపోయేది ఎంత? వారి ఆదాయాల్లో ఇప్పుడు ఆహార వస్తువుల కొనుగోలు కోసం ఎంత శాతం ఖర్చు చేస్తున్నారు? శ్రామిక వర్గం అయితే తమ ఆదాయంలో అత్యధిక శాతం ఆహార వస్తువుల కొనుగోలుకే వెచ్చిస్తున్నారు. వాటి ధరలు పెరిగితే వాటి వినియోగం పడిపోతుంది. బడా పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకుల ప్రధాన వినియోగదారులు పట్టణ మధ్యతరగతి ప్రజలు. ఆహార వస్తువుల ధరలను నియంత్రించినంత మాత్రాన ఆ సరుకుల డిమాండ్ పెరిగేది పెద్దగా ఏమీ ఉండదు.

> దేశాన్ని విడిచిపెట్టి క్షణాల మీద బైటకు జారుకునే పెట్టుబడిలో ద్రవ్య పెట్టుబడి పారిశ్రామిక పెట్టుబడి కన్నా ముందే ఉంటుంది. దాని ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ మరీ చిక్కుల్లో పడుతుంది.
> వ్యవసాయదారుల ఆదాయాలను పెంచే దిశగా చర్యలు తీసుకుంటే అప్పుడు వారి వినిమయం పెరిగి ఆర్థిక వృద్ధి వేగం పెరుగుతుంది. కాని ఇది జరగాలంటే రైతు-అనుకూల విధానాలు అమలు చేసే ప్రబంధీశీఅవగుత్వం ఉండాలి. కార్పొరేట్ ప్రయోజనాలను, అగ్రి-బిజినెస్‌ను ప్రోత్సహించే ప్రస్తుత ప్రభుత్వ విధానాలు రైతుల ఆదాయాలను పెంచడం లేదు సరికదా మరింత కుంగదీస్తున్నాయి. ప్రభుత్వం ఈ విధానాలను నయా ఉదారవాదం ఆదేశాల మేరకే చేస్తోంది.

వాణిజ్యాన్ని పూర్తిగా సరళతరం చేశాక నయా ఉదారవాద వ్యవస్థలో ఆర్థికవృద్ధి వేగం పుంజుకోవాలంటే ఎగుమతులు పెరిగితేనే సాధ్య పడుతుంది. దేశీయంగా తాత్కాలికంగా రియల్ ఎస్టేట్ మార్కెట్ పుంజుకున్నప్పుడు అది కూడా వృద్ధికి తోడ్పడవచ్చు. కాని అది నిలకడగా ఉండేది కాదు. ఎగుమతుల మార్కెట్ విస్తరిస్తేనే వృద్ధి వేగం పెరుగుతుంది. ఇంతవరకూ ప్రభుత్వం కూడా ఎగుమతులను పెంచడం ద్వారా వృద్ధి జరగాలనే చెప్తూ వస్తోంది. మరి ఇప్పుడు ఉన్నట్టుండి ఆ విషయాన్ని వదలిపెట్టి దేశీయ డిమాండ్‌ను పెంచుకోవాలని ఎందుకంటున్నారు? నయా ఉదారవాద వ్యవస్థ పరిధి లోపల వాళ్ళు కోరుతున్నట్టు దేశీయ డిమాండ్‌ను పెంచుకోవడం సాధ్యపడేదేనా?

రుణాలను మరింత ఎక్కువ మొత్తంలో అందించడమో, లేక రుణాల మంజూరును మరింత సరళతరం చేయడమో పరిష్కారం కాదు. దాని వలన పట్టణ మధ్య తరగతి కూడా తమ వినియోగాన్ని పెంచుకుంటారని భావించలేము. తాత్కాలికంగా అప్పులు తీసుకుని సరుకులు కొన్నా, ఆ అప్పుల వాయిదాలు కట్టడానికి ఆ వెంటనే ఎక్కువ మొత్తాన్ని ఆదాయం నుంచి కేటాయించాల్సి వస్తుంది. అప్పుడు మళ్ళీ డిమాండ్ పడిపోతుంది. అందుచేత పట్టణ మధ్య తరగతి మరింత ఎక్కువ అప్పు కావాలని కోరుకోరు. ఆహార వస్తువుల ధరలను తగ్గించినా అది కూడా తాత్కాలికంగా వినిమయాన్ని పెంచుతుందే తప్ప వినిమయం నిరంతరాయంగా పెరుగుతూ పోయే పరిస్థితి ఉత్పన్నం కాదు.

వినిమయం పెరిగితే అప్పుడు ఆదాయాలు కూడా పెరుగుతాయి. అలా ఆదాయాలు పెరగడం మళ్ళీ వినిమయం పెరగడానికి దారితీస్తుంది. ఇలా వినిమయమూ, ఆదాయాలు ఒకదాని వెంట మరొకటి పెరుగుతూ పోతాయి కదా అని వాదించవచ్చు. కాని ఏ కారణంగానైనా ఒకానొక కాలంలో వినిమయం పడిపోతే అప్పుడు ఆదాయాలు పడిపోవడం కూడా మొదలౌతుంది. ఈ క్రమాన్ని కూడా ఎవరూ ఆపలేరు. అంటే వినిమయాన్ని పెంచడం ద్వారా సాధించే వృద్ధిని పడిపోకుండా నిలబెట్టాలంటే వెలుపలి నుండి ఒక దన్ను ఉండాలి. ప్రభుత్వ వ్యయాన్ని పెంచి తద్వారా వచ్చే అదనపు ధనాన్ని వినియోగదారులకు అందించగలిగితే అప్పుడు వినిమయం పడిపోకుండా నిలబెట్టడం సాధ్యపడుతుంది.

ఇది జరగాలంటే ప్రభుత్వ వ్యయాన్ని ఒక్కసారిగా పెంచాల్సి వుంది. అవసరం అయితే నేరుగా వినియోగదారులకు నగదును కూడా బదిలీ చేయవచ్చు. కాని ప్రభుత్వం అదనపు వ్యయాన్ని చేయాలంటే అందుకోసం అప్పులు చేసైనా ఖర్చు చేయాలి (దాన్నే ద్రవ్య లోటు పెంచడం అని కూడా అంటారు). లేదా సంపన్నుల మీద అదనపు పన్నులు విధించి అలా సమకూరిన సొమ్మునైనా ఖర్చు చేయాలి. పేదవాళ్ళ మీద పన్నులు విధిస్తే ప్రయోజనం ఉండదు. పేదవారిమీద రూ.100 పన్ను అదనంగా విధిస్తే ఆ మేరకు వారి వినియోగం పడిపోతుంది. ఆ సొమ్మును మళ్ళీ ప్రభుత్వం ఖర్చు చేస్తే మహా అయితే ఆ రూ.100 వరకే పేదలు మళ్ళీ ఖర్చు చేయగలుగుతారు. మొత్తం మీద వినిమయం పెరిగేది ఏమీ ఉండదు.

> ప్రభుత్వ వ్యయాన్ని పెంచి తద్వారా వచ్చే అదనపు ధనాన్ని వినియోగదారులకు అందించగలిగితే అప్పుడు వినిమయం పడిపోకుండా నిలబెట్టడం సాధ్యపడుతుంది. ఇది జరగాలంటే ప్రభుత్వ వ్యయాన్ని ఒక్కసారిగా పెంచాల్సి వుంది. అవసరం అయితే నేరుగా వినియోగదారులకు నగదును కూడా బదిలీ చేయవచ్చు. కాని ప్రభుత్వం అదనపు వ్యయాన్ని చేయాలంటే అందుకోసం అప్పులు చేసైనా ఖర్చు చేయాలి (దాన్నే ద్రవ్య లోటు పెంచడం అని కూడా అంటారు). లేదా సంపన్నుల మీద అదనపు పన్నులు విధించి అలా సమకూరిన సొమ్మునైనా ఖర్చు చేయాలి. పేదవాళ్ళ మీద పన్నులు విధిస్తే ప్రయోజనం ఉండదు. పేదవారిమీద రూ.100 పన్ను అదనంగా విధిస్తే ఆ మేరకు వారి వినియోగం పడిపోతుంది. ఆ సొమ్మును మళ్ళీ ప్రభుత్వం ఖర్చు చేస్తే మహా అయితే ఆ రూ.100 వరకే పేదలు మళ్ళీ ఖర్చు చేయగలుగుతారు. మొత్తం మీద వినిమయం పెరిగేది ఏమీ ఉండదు.

అందుచేత సంపన్నుల మీద అదనపు పన్నులు విధించడమో లేక ద్రవ్యలోటును పెంచడమో ఏదో ఒకటి గాని రెండూ గాని ప్రభుత్వం చేయాలి. కాని నయా ఉదారవాద వ్యవస్థ ఇందుకు అంగీకరించదు. ఎఫ్‌ఆర్‌బీఎం చట్టం ప్రభుత్వ వ్యయం మీద ఒక పరిమితిని విధించింది. ఇక సంపన్నుల మీద అదనపు పన్నుల విధిస్తే వాళ్ళు తమ పెట్టుబడులను ఈ దేశాన్నుంచి ఇతర దేశాలకు తరలించుకుపోతారు. అప్పుడు వృద్ధి రేటు పెరగకపోగా పడిపోతుంది. దేశాన్ని విడిచిపెట్టి క్షణాల మీద బైటకు జారుకునే పెట్టుబడిలో ద్రవ్య పెట్టుబడి పారిశ్రామిక పెట్టుబడి కన్నా ముందే ఉంటుంది. దాని ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ మరీ చిక్కుల్లో పడుతుంది.

వ్యవసాయదారుల ఆదాయాలను పెంచే దిశగా చర్యలు తీసుకుంటే అప్పుడు వారి వినిమయం పెరిగి ఆర్థిక వృద్ధి వేగం పెరుగుతుంది. కాని ఇది జరగాలంటే రైతు-అనుకూల విధానాలు అమలు చేసే ప్రబంధీశీఅవగుత్వం ఉండాలి. కార్పొరేట్ ప్రయోజనాలను, అగ్రి-బిజినెస్‌ను ప్రోత్సహించే ప్రస్తుత ప్రభుత్వ విధానాలు రైతుల ఆదాయాలను పెంచడం లేదు సరికదా మరింత కుంగదీస్తున్నాయి. ప్రభుత్వం ఈ విధానాలను నయా ఉదారవాదం ఆదేశాల మేరకే చేస్తోంది.

దీనిని బట్టి ఒక విషయం స్పష్టమవుతోంది. ఈ నయా ఉదారవాద విధానాల చట్రానికి లోబడి నడుచుకుంటున్నంత వరకూ ప్రభుత్వం దేశీయ వినిమయాన్ని పెంచడం కాని, తద్వారా వృద్ధి రేటును పెంచడం కాని చేయడం అసాధ్యం. మరి చైనా దేశీయ వినిమయాన్ని పెంచుకుని దాని మీద ప్రధానంగా ఆధారపడి వృద్ధి రేటును కొనసాగిస్తోంది కదా అని అడగవచ్చు. కాని చైనాకు నయా ఉదారవాద చట్రపు ఆంక్షలేవీ వర్తించవు. అక్కడ ప్రభుత్వం తన నిర్ణయాలను ఎవరి ఒత్తిడులూ లేకుండా స్వంతంగా చేస్తున్నది. స్వావలంబన విధానం అమలు చేస్తున్నది. అందుచేత అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి దయాదాక్షిణ్యాల మీద ఆ దేశం ఆధారపడి లేదు. పైగా వెలుపలినుండి చైనాకు వచ్చే పెట్టుబడుల ప్రవాహమూ తక్కువే. ఎందుకంటే వాణిజ్యంలో చైనా మిగులులో ఎప్పటి నుంచో కొనసాగుతోంది. అంటే చైనా పెట్టుబడులే ఇతర దేశాల్లో ఎక్కువ ఉన్నాయన్నమాట.

కాని భారతదేశం పరిస్థితి అలా కాదు. మనం అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రవాహం మీద ఆధారపడి వున్నాం. అలా పెట్టుబడులు వస్తూ వుండకపోతే విదేశీ వ్యాపారంలోని లోటును భర్తీ చేయడం సాధ్యం కాదు. అందువలన పెట్టుబడుల ప్రవాహాన్ని అదుపు చేయగల శక్తి లేదు.

కాని రిజర్వు బ్యాంకు, తక్కిన ప్రభుత్వ బాకా రాయుళ్ళు మన ప్రభుత్వానికి సంపూర్ణ స్వావలంబన ఉన్నట్టు మాట్లాడుతున్నారు. వాళ్ళకి నయా ఉదారవాద ఆర్థిక చట్రం ఏ విధంగా పని చేస్తోందో అర్థం అయినట్టు లేదు!

(స్వేచ్ఛానుసరణ) ■

కుబేర వర్గాల గుప్పిట్లో ట్రంప్ పాలన

డొనాల్డ్ ట్రంప్ ప్రారంభోపన్యాసం, అధ్యక్షుడుగా మొదటి రోజున ఆయన జారీ చేసిన అధికార ఉత్తర్వుల పరంపరను బట్టి చూస్తే ఆయన ఏం చేస్తానని చెప్పాడో అదే చేశాడని అర్థమవుతుంది. మరోసారి అమెరికా గొప్ప దేశంగా చేస్తానని చెప్పిన ప్రకారం ట్రంప్ పనామా కాల్వను స్వాధీనం చేసుకుంటామని బెదిరింపుకు దిగాడు. 1977లో పనామా ఒప్పందం ప్రకారం దానిపై అదుపు పనామాకు అప్పగించబడింది. 'గల్ఫ్ ఆఫ్ మెక్సికో'కు 'గల్ఫ్ ఆఫ్ అమెరికా' అని కొత్తగా నామకరణం చేశాడు. ఇటీవలి చరిత్రలో ఏ అమెరికా అధ్యక్షుడూ చేయని విధంగా తమ భూభాగం విస్తరించుకోవడం కోసం మరిన్ని సామ్రాజ్యవాద విస్తరణ చర్యలు చేపడతానని ప్రకటించారు. మెక్సికోతో దక్షిణ సరిహద్దులో ఎమర్జన్సీ ప్రకటించి వలసదార్లు సరిహద్దు దాటి రాకుండా సైన్యాన్ని మొహరించాలని ఆదేశాలిచ్చారు. పుట్టుకతోనే పౌరసత్వ హక్కును రద్దు లచేయడంతో సహా మరిన్ని వలస నిరోధక చర్యలు కూడా ప్రకటించారు. ఇవన్నీ కూడా జాతి వ్యతిరేకతను పెంచి పచ్చి మితవాద శక్తులకు ఊతమిచ్చేవే.మరో రకం అధ్యక్ష ఉత్తర్వుల ప్రకారం పారిస్ వాతావరణ పరిరక్షణ ఒప్పందం నుంచి అమెరికా ఉపసంహరించు కుంటుంది. దేశంలో అంతర్గతంగానూ పర్యావరణ పరిరక్షణ చర్యల వ్యవస్థ విచ్ఛిన్నమవుతుంది. చమురు కంపెనీల లాబీ ఎలాంటి నిబంధనలు లేకుండా విచక్షణా రహితంగా వ్యవహరించడానికి ఈ స్వేచ్ఛ పొందబోతున్నది.

స్పష్టమైన సంకేతం

ట్రంప్ మలి దఫా అధ్యక్ష పీఠం అధిష్టించడంలో కొట్టొచ్చినట్టు కనిపించిన అంశం సాంకేతిక కుబేరుల, మహా సంపన్నుల బహిరంగ మద్దతు. ఇది ప్రమాణ స్వీకారంలో గ్రాఫిక్స్‌తో సహా గోచరమైంది. ప్రపంచ ధనాఢ్యులలోనే ప్రథముడైన ఎలన్ మస్క్ ఇంకా ఇతర మహా సంపన్నులు పాలనా యంత్రాంగంలో నిర్వహించిన పాత్రను బట్టి చూస్తే ఇది మహా కుబేర రాజ్యం (ప్లుటోక్రసీ)గా కనిపిస్తుంది. ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థను కుదించడం వల్ల సామాజిక భద్రతా సదుపాయాలు, సామాజిక సంక్షేమ వ్యయం దెబ్బతిని పోతాయనే భయాలు అలుముకున్నాయంటే అందుకు స్పష్టమైన ఆధారాలున్నాయి. బడా వ్యాపారవేత్తలకూ కార్పొరేట్ ప్రయోజనాలకు యథేచ్ఛగా అవకాశమిచ్చే పాలనా వ్యవస్థ ఇది.

సరికొత్త సామ్రాజ్యవాద పోకడ

అంతర్జాతీయ సంబంధాల విషయంలో ట్రంప్ అధ్యక్ష కాలం బహుళపక్ష వ్యవహారాలను, వాణిజ్య సుంకాలు వాతావరణ మార్పుల రక్షణ చర్యలను విచ్ఛిన్నం చేయడం జరిగినా మౌలికంగా అమెరికా ప్రయోజనాలను కాపాడుకోవడం మాత్రం కొనసాగుతుంది. బైడెన్ ప్రభుత్వం పరిశేష నయా మితవాద విదేశాంగ విధానాన్ని అమలు చేయడంలో అపఖ్యాతి మూటకట్టుకుంది. గాజాలో ఇజ్రాయిల్ మారణయుద్ధానికి నిధులు సమకూర్చింది. ఉక్రెయిన్‌కు నిరాటంకంగా సైనిక, ఆర్థిక సాయం అందించడం ద్వారా రష్యా ఉక్రెయిన్ ఘర్షణ పూర్తి స్థాయి యుద్ధంగా మార్చడానికి కారణమైంది. చైనాతో సంఘర్షణను పెంచడానికి, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో కూటములు కట్టడానికి బైడెన్ ప్రభుత్వం పాల్పడింది.ట్రంప్ ప్రభుత్వం పొందికను బట్టి చూస్తే లాటిన్ అమెరికాలో అది మరింత దూకుడుగా వ్యవహ రిస్తుందని అంచనా వేయొచ్చు.



PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

క్యూబా, వెనిజులాలలో మరింతగా జోక్యాలు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మోడీ సర్కారు ఆరాటం

అమెరికాకు ఎగుమతయ్యే భారతీయ సరుకులపై సుంకాల విషయంలోనూ ఆంక్షలతో కూడిన వీసాల విషయంలోనూ ట్రంప్ ఎలాంటి చర్యలు తీసుకుంటాడనేది మోడీ ప్రభుత్వం ఆతృతగా ఎదురుచూస్తున్నది. సరైన పత్రాలు లేని వలసదారులను గనక వెనక్కు పంపేయడమనే తన బెదిరింపును ట్రంప్ అమలు చేసేట్టయితే ఇప్పటికే గుర్తించబడిన, కొంత ప్రక్రియ జరిగిన ఇరవై వేల మంది భారతీయులను వెనక్కు పంపేయవచ్చు.మరింత ముఖ్యమైన విషయమేమంటే మోడీ ప్రభుత్వం ట్రంప్ విశ్వసనీయమైన మంచి మిత్రుడని ఎలాగోలా నిరూపించడానికి తాపత్రయ పడుతున్నది. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ గత కొద్దివారాల్లో వాషింగ్టన్‌లో రెండుసార్లు మకాం వేశారు. ప్రమాణ స్వీకారానికి హాజరు కావడం కోసం వెళ్లిన ఆయన క్వాడ్ కూటమికి చెందిన ఇతర విదేశాంగ మంత్రులతో పాటు అమెరికా నూతన విదేశాంగ మంత్రిని కలుసుకున్నారు. కానీ ట్రంప్‌తో ఫోటో తీసుకునే అవకాశం మాత్రం ప్రమాణ స్వీకారానికి ముందు జరిగిన విందు సందర్భంలో ముఖేష్, నీతూఅంబానీలకే దక్కింది. ఇప్పుడు వాషింగ్టన్‌లో మంత్రుల కన్నా మహా కుబేరులకే ఆధిక్యత వచ్చింది.మోడీ సర్కారు ట్రంప్ చాంచల్యాలపైన ఆధారపడి అడుగులు తప్పుగా వేయడంగాక మరింత వ్యూహాత్మక స్వాతంత్ర్యం పునరుద్ధరించుకునే విధంగా తీవ్రమైన మందగమనంలో పడిన భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి తగిన విధంగా తన వ్యూహాన్ని పునరుల్లేఖించుకోవాలి.

> అంతర్జాతీయ సంబంధాల విషయంలో ట్రంప్ అధ్యక్ష కాలం బహుళపక్ష వ్యవహారాలను, వాణిజ్య సుంకాలు వాతావరణ మార్పుల రక్షణ చర్యలను విచ్ఛిన్నం చేయడం జరిగినా మౌలికంగా అమెరికా ప్రయోజనాలను కాపాడుకోవడం మాత్రం కొనసాగుతుంది. బైడెన్ ప్రభుత్వం పరిశేష నయా మితవాద విదేశాంగ విధానాన్ని అమలు చేయడంలో అపఖ్యాతి మూట కట్టు కుంది. గాజాలో ఇజ్రాయిల్ మారణయుద్ధానికి నిధులు సమకూర్చింది. ఉక్రెయిన్‌కు నిరాటంకంగా సైనిక, ఆర్థిక సాయం అందిం చడం ద్వారా రష్యా ఉక్రెయిన్ ఘర్షణ పూర్తి స్థాయి యుద్ధంగా మార్చడానికి కారణమైంది. చైనాతో సంఘర్షణను పెంచడానికి, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో కూటములు కట్టడానికి బైడెన్ ప్రభుత్వం పాల్పడింది.ట్రంప్ ప్రభుత్వం పొందికను బట్టి చూస్తే లాటిన్ అమెరికాలో అది మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని అంచనా వేయొచ్చు.

(జనవరి 22 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం) ■

నవచిత్రం

'కానిస్టేబుల్'గా వరుణ్ సందేశ్




వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న చిత్రం 'కానిస్టేబుల్'. వరుణ్ సందేశ్‌కి జోడీగా మధులిక వారణాసి ఈ సినిమాతో పరిచయం కానున్నారు. ఈచిత్రంలోని 'కానిస్టేబులన్నా కానిస్టేబులన్నా సమాజమే నీ సేవకు సలాం అంటుందన్న..' అంటూ సాగే టైటిల్ సాంగ్‌ను హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ రిలీజ్ చేశారు. శ్రీనివాస్ తేజ సాహిత్యాన్ని అందించగా, సుభాష్ ఆనంద్ సంగీతాన్ని సమకూర్చారు. నల్గొండ గద్దర్ నర్సన్న ఆలపించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ మాట్లాడుతూ, 'నేను ఆవిష్కరించిన ఈ టైటిల్ సాంగ్ చాలా బావుంది. మా కానిస్టేబుల్స్ అంటే నాకు చాలా ఇష్టం. వాళ్ళ మీద ఈ సాంగ్ రావడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ప్రతీ పోలీస్ ఈ పాట వింటారు' అని అన్నారు.

'నాకు మంచి కమ్ బ్యాక్ సినిమా అవుతుంది' అని హీరో వరుణ్ సందేశ్ చెప్పారు. నిర్మాత బలగం జగదీష్ మాట్లాడుతూ, "కానిస్టేబుల్ కావడం నా చిన్ననాటి కల అది నెరవేరకపోవడంతో ఆ టైటిల్‌తో ఈ సినిమాను నిర్మించాను. కానిస్టేబుల్స్ మీద నాకున్న గౌరవంతో ఈ పాటను నేనే దగ్గర ఉండి రాయించి, నల్గొండ గద్దర్ నరసన్నతో పాడించాను' అని తెలిపారు.

దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె.మాట్లాడుతూ, 'మంచి కథ, కథనాలు, పాత్రలో వరుణ్ ఒదిగిపోయిన విధానం, నిర్మాత అభిరుచి ఈ చిత్రం అద్భుతంగా రావడానికి దోహదం చేసింది' అని అన్నారు.

రవితేజ 'మాస్ జాతర'



రవితేజ హీరోగా నటిస్తున్న తన 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. తాజాగా రవితేజ పుట్టినరోజు సందర్భంగా ఈచిత్ర గ్లింప్స్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న మునుపటి అసలు సిసలైన మాస్ మహారాజా రవితేజను గుర్తు చేసేలా ఈ గ్లింప్స్ ఉంది. రవితేజ నుంచి అభిమానులు, ప్రేక్షకులు కోరుకునే విందు భోజనం లాంటి మాస్ ఎంటర్టైనర్‌గా ఈ సినిమా రూపొందుతోందని గ్లింప్స్‌ను చెప్పకనే చెప్పిందని చిత్రయూనిట్ తెలిపింది. ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ-శ్రీలీల జోడి గతంలో 'ధమాకా'తో బ్లాక్ బస్టర్ అందుకున్నారు. వీరి కలయికలో 'మాస్ జాతర' రూపంలో మరో బ్లాక్ బస్టర్ అందుకోవడం ఖాయమని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు.

ఈ చిత్రానికి రచన: భాను బోగవరపు, నందు సవిరిగాన, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కూర్పు: నవీన్ నూలి, ఛాయాగ్రహణం: విధు అయ్యన్న, కళా దర్శకత్వం: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఫణి కె.వర్మ

'రాచరికం' రిలీజ్‌కి రెడీ



అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'రాచరికం'. ఈశ్వర్ నిర్మాతగా చిల్ బ్రోస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఈ మూవీని నిర్మించారు. సురేశ్ లంకలపల్లి దర్శకుడు. ఈ మూవీని ఈనెల 31న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో విజయ్ శంకర్ మాట్లాడుతూ,'రాయలసీమ అంటే ఏంటో ఈ సినిమా చూపిస్తుంది. మ్యూజిక్ డైరెక్టర్ వెంగి ఇచ్చిన పాటలు, ఆర్ఆర్ ఇంకా మైండ్‌లోనే తిరుగుతున్నాయి. రామ్ ప్రసాద్ రాసిన డైలాగ్స్ గూస్ బంప్స్ తెప్పిస్తాయి' అని తెలిపారు.

'ఈ సినిమాలో నెగెటివ్ పాత్ర చేశాను. 'మైఖేల్' తరువాత మళ్లీ ఈ పాత్ర నన్ను ఎగ్జైట్ చేసింది. అందుకే ఈ సినిమాలో నటించాను. మ్యూజిక్ బాగుంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి' అని వరుణ్ సందేశ్ చెప్పారు.

దర్శకుడు సురేశ్ లంకలపల్లి మాట్లాడుతూ,'ఈ సినిమాకు నా టీమ్ ఎంతో సహకరించింది. మ్యూజిక్ డైరెక్టర్ వెంగి, డీఓపీ ఆర్య సాయి, రైటర్ రాం ప్రసాద్, వీఎఫ్ఎక్స్ చందు, ఎడిటర్ జేపీలకు ప్రత్యేకంగా థ్యాంక్స్. కెమెరా వర్క్ చాలా రిచ్‌గా ఉంటుంది. వంద కోట్లతో తీసిన సినిమాలా కనిపిస్తుంది. కథ రాసినప్పటి నుంచి ఈశ్వర్ నాతోపాటున్నారు. ఎవరి కోసమో ఎదురుచూడటం ఎందుకు మనమే నిర్మిద్దామని ఈశ్వర్ ముందుకు వచ్చారు' అని తెలిపారు.

'డైరెక్టర్ మారుతి ట్రైలర్ లాంచ్ చేయడంతో మా సినిమా ఎక్కువగా రీచ్ అయింది. శ్రీ విష్ణు 'మౌలా' పాటను, 'టిక్కు టిక్కు' పాటను రాహుల్ సంకృత్యాన్ రిలీజ్ చేశారు. నేను, సురేష్, చాణక్య కలిసి చేసిన ఈ సినిమాకు నా ఫ్రెండ్స్ అండగా నిలిచారు. ఈనెల 31న ఈ చిత్రం రాబోతోంది' అని నిర్మాత ఈశ్వర్ చెప్పారు.

ఇక్కడే ముగిస్తారా?

భయమెరుగని క్రికెట్‌తో దడ పుట్టిస్తోన్న టీమ్ ఇండియా సిరీస్ విజయంపై కన్నేసింది. స్పిన్ ఫోబియాలో విలవిల్లాడుతున్న ఇంగ్లాండ్ రాజ్‌కోట్‌లోనైనా మాయకు చెక్ పెట్టాలని భావిస్తోంది. బ్యాట్‌తో, బంతితో టీమ్ ఇండియా సూపర్ ఫామ్‌లో ఉండటంతో నేడు విజయమే లక్ష్యంగా భారత్ బరిలోకి దిగుతోంది. భారత్, ఇంగ్లాండ్ మూడో టీ20 నేడు.

- సిరీస్ విజయంపై సూర్యసేన గురి
- భారత్, ఇంగ్లాండ్ మూడో టీ20 నేడు

రాత్రి 7 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



నవతెలంగాణ-రాజ్‌కోట్

17 మ్యాచులు. 15 విజయాలు, రెండే పరాజయాలు. 2024 టీ20 ప్రపంచకప్ తర్వాత పొట్టి ఫార్మాట్‌లో టీమ్ ఇండియా జోరు ఇది. టీ20ల్లో అజేయ జట్టుగా ఎదుగుతున్న టీమ్ ఇండియా..వైవిధ్యభరిత మేళవింపుతో శత్రు దుర్భేద్యంగా మారుతోంది. జస్‌ప్రీత్ బుమ్రా, కుల్‌దీప్ యాదవ్‌లు సైతం జట్టులోకి వస్తే... భారత టీ20 జట్టును ఎదుర్కొనే ఆలోచన సైతం ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టించటం ఖాయం. భయమెరుగని ధనాధన్ క్రికెట్ ఆడుతున్న టీమ్ ఇండియా నేడు రాజ్‌కోట్‌లోనూ అదే ఫార్ములాతో బరిలోకి దిగుతోంది. 0-2తో సిరీస్‌ను చేజార్చుకునే ప్రమాదంలో పడిన ఇంగ్లాండ్.. సిరీస్‌లో ఆశలు సజీవంగా నిలుపుకునేందుకు అన్ని అస్త్రాలు సంధించేందుకు సిద్ధమవుతోంది.

అదిరే బ్యాటింగ్ లైనప్

టీమ్ ఇండియా బ్యాటింగ్ లైనప్ బలంగా ఉంది. ఓపెనర్లు సంజు శాంసన్, అభిషేక్ శర్మ నిలకడగా భారీ స్కోర్లు సాధిస్తున్నారు. పవర్‌ప్లేలో అభిషేక్ శర్మ ఊచకోత నిలువరించటం ఇంగ్లాండ్‌కు తలనొప్పిగా మారింది. తొలి రెండు మ్యాచుల్లో కాస్త వెనకడుగు వేసిన సంజు శాంసన్.. రాజ్‌కోట్‌లో మెరుపు ఇన్నింగ్స్‌పై కన్నేశాడు. హైదరాబాదీ స్టార్ తిలక్ వర్మ చెపాక్‌లో అసమాన ఇన్నింగ్స్‌తో అందరిని ఆకట్టుకున్నాడు. సహచర బ్యాటర్లు అందరూ డగౌట్‌కు చేరుకున్నా.. టెయిలెండర్ల సాయంతో భారత్‌కు అలవోక విజయాన్ని అందించాడు. స్పిన్, పేస్‌ను తిలక్ వర్మ సునాయాసంగా ఎదుర్కొన్నాడు. కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య ప్రస్తుత జట్టులో సీనియర్లు. ఈ ఇద్దరు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. బంతితో హార్దిక్ మెరిసినా.. బ్యాట్‌తో తనదైన మెరుపులు బాకీ పడ్డాడు. ధ్రువ్ జురెల్ స్థానంలో నేడు రమణ్‌దీప్ సింగ్ తుది జట్టులోకి వచ్చే అవకాశం లేకపోలేదు. తుది జట్టులో స్పిన్నర్లకు మరోసారి ప్రాధాన్యత దక్కనుంది. అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ సహా రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తిలు ఆడనున్నారు. దీంతో ఇంగ్లాండ్ ఏకంగా 14-16 ఓవర్ల మాయాజాలాన్ని ఎదురొడ్డి నిలవాల్సి ఉంటుంది. అర్షదీప్ సింగ్‌తో కలిసి హార్దిక్ పాండ్య పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు.

తుది జట్లు (అంచనా) :

భారత్ : సంజు శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి.

ఇంగ్లాండ్ : ఫిల్ సాల్ట్, బెన్ డకెట్, బట్లర్ (కెప్టెన్), హ్యారీ బ్రూక్, లివింగ్‌స్టోన్, జేమీ స్మిత్, జెమీ ఓవర్టన్, బ్రిడన్ కార్సె, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్‌వుడ్.



టీడీసీఏ క్రికెట్ టోర్నమెంట్ షురూ

హైదరాబాద్ : గ్రామీణ తెలంగాణలో ప్రతిభాంతులైన క్రీడాకారులకు కొదవ లేదని, సత్తా చాటేందుకు సరైన వేదిక కల్పిస్తే పల్లెల నుంచి ప్రపంచ చాంపియన్లను తయారు చేయగలమని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) చైర్మెన్ కె. శివసేనా రెడ్డి అన్నారు. మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, టీడీసీఏ అధ్యక్షులు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి సోమవారం దోమలగూడలోని ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ గ్రౌండ్‌లో తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) అండర్-17 క్రికెట్ టోర్నమెంట్‌ను శివసేనా రెడ్డి ప్రారంభించారు. అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణలో గ్రామీణ క్రికెటర్లకు సరైన అవకాశాలు లభించటం లేదు. తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ అభివద్ధి కోసం బీసీసీఐ నుంచి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తున్నాం. మార్చిలో అమెరికా క్రికెట్ అకాడమీ జట్టు మన తెలంగాణ గ్రామీణ క్రికెటర్లతో పోటీపడేందుకు హైదరాబాద్‌కు రానుంది. గ్రామీణ క్రికెటర్లకు అవకాశాలు దక్కేందుకు టీడీసీఏ పోరాటం సాగుతుంది' అని అన్నారు. తొలి మ్యాచ్‌లో ఖమ్మంపై వరంగల్ గెలుపొందగా, రెండో మ్యాచ్‌లో కరీంనగర్‌పై నల్లగొండ విజయం సాధించింది.

దేవరాజ్‌కు మేయర్ సన్మానం



హైదరాబాద్ : హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) కార్యదర్శి ఆర్. దేవరాజ్‌ను జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి సోమవారం సన్మానించారు. 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే భారత జట్టుకు దేవరాజ్ మేనేజర్‌గా వ్యవహరించనున్న సంగతి తెలిసిందే. ప్రతిష్టాత్మక ఐసీసీ ఈవెంట్‌లో టీమ్ ఇండియా జట్టు బాధ్యతలు చేపట్టనున్న దేవరాజ్‌ను విజయలక్ష్మి అభినందించారు. భారత జట్టు మేనేజర్‌గా హైదరాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

నాగోబా జాతర భక్తులకు
సీఎం శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాగోబా జాతర సందర్భంగా భక్తులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మెస్రం వంశస్థుల ఆధ్వర్యంలో జరిగే జాతర అయిదు రోజుల పాటు వేడుకగా సాగుతుందనీ, భక్తులు నాగోబాను దర్శించుకొని ఆశీస్సులు అందుకోవాలని సీఎం ఆకాంక్షించారు. దేశంలోనే రెండో అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందిందని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారని ముఖ్యమంత్రి వెల్లడించారు.

తెలంగాణ నీటి వాటాలను కాపాడండి

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి హరీశ్‌రావు లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాలను కాపాడేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతుల సాధనలో విఫలమవ్వడంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యం అవుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చేపట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడంతో తెలంగాణ సాగునీటి ప్రయోజనాలు హరించబడతాయని అన్నారు. విభజన చట్టం ప్రకారం గోదావరి-కృష్ణా బోర్డుల అనుమతులు తీసుకోవాల్సి ఉండగా, ఏపీ ఎలాంటి అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపట్టడం చట్టాన్ని ఉల్లంఘించడమేనని లేఖలో వివరించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు ఇప్పించడంతో పాటు రాష్ట్ర హక్కులను కాపాడే చర్యలు చేపట్టడంలో పూర్తి స్థాయి సహకారం అందించాలని కోరారు.


పద్మ అవార్డుల్లో రాష్ట్రానికి అన్యాయం

- భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పద్మ అవార్డుల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పదేండ్లుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై వివక్ష చూపిస్తూనే ఉందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సిఫారసులను లెక్కచేయకుండా అవార్డులను ప్రకటించారని చెప్పారు. అన్ని రాష్ట్రాలకు ప్రాధాన్యతనిచ్చి తెలంగాణను విస్మరించారని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీకి 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా ఏం ప్రయోజనం? అని ప్రశ్నించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత వారిపై ఉందని గుర్తు చేశారు.

హాజరు నిబంధన ఎత్తేయాలి
ఎంజీయూ విద్యార్థుల నిరసన




నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

విద్యార్థులకు 75 శాతం హాజరు ఉంటేనే పరీక్షలకు అర్హత అన్న నిబంధనను ఎత్తేయాలంటూ సోమవారం నల్లగొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. 75శాతం హాజరు లేకపోవడంతో 105 మంది విద్యార్థులను పరీక్షలకు డిటెన్షన్ విధించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. డిటెన్షన్‌కు గురైన విద్యార్థులు పరీక్ష రాయడానికి అనుమతించాలని, ఫిబ్రవరి 8 నుంచి జరిగే పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని నిబంధన ఎంజి యూనివర్సిటీలో ఉందని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పదకొండు జిల్లాలకు విస్తరణ

- హెచ్ఎమ్‌డీఏలోకి మరో 32 మండలాలు చేరిక
- ఆరు జోన్లను పది జోన్లకు పెంచే అవకాశం
- పరిపాలనా సౌలభ్యం దిశగా ప్రణాళికలు

రవాణా, నీటివనరులు, పెట్టుబడులకు అనువైన ప్రాంతాలే లక్ష్యంగా..





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్ మహానగరం అభివృద్ధి దృష్ట్యా మహానగర విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ మహానగర మాస్టర్ ప్లాన్ ఉండాలని భావించిన ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం 2030 వరకు ఉన్న మాస్టర్ ప్లాన్ నగర అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తున్నదని, అయితే భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలకు తావు ఇవ్వకుండా ఈ మాస్టర్ ప్లాన్ ఉండాలని 2050 వరకు నగర అభివృద్ధి అవసరాలను దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయనున్నట్టు అధికారులు తెలుపుతున్నారు. ఈ ఏడాది చివరాఖరిలో మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయనున్నట్టు అధికారులు తెలుపుతున్నారు.

హెచ్ఎమ్‌డీఏ ప్రస్తుతం 7,257 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఏడు జిల్లాల్లో విస్తరించి ఉంది. అయితే ప్రస్తుతం నగర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని దీన్ని విస్తరించేందుకు హెచ్ఎమ్‌డీఏ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, మెదక్, మేడ్చల్-మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, సిద్దిపేటతో పాటు కొత్తగా నల్లగొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్ పలు మండలాలను చేర్చనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 74 మండలాలు ఉండగా వాటి సంఖ్య వంద దాటనుంది. ఇలా మరో 4 జిల్లాలు, 32 మండలాలు హెచ్ఎండీఏలో చేరనున్నట్టు తెలుస్తోంది. విస్తరణతో పాటు పరిపాలనా సౌలభ్యం కోసం ప్రస్తుతం ఆరు జోన్లుగా ఉన్న హెచ్ఎమ్‌డీఏను 10 జోన్లకు పెంచనున్నట్టు అధికారులు తెలుపుతున్నారు. మహానగరానికి 2050 వరకు ఎలాంటి సౌకర్యాలుండాలి.. రహదారుల అనుసంధానం నుంచి రెసిడెన్షియల్ జోన్లు, పారిశ్రామిక జోన్లు, అర్బన్ నోడ్లు, గ్రీన్ జోన్లు, గ్రిడ్ రోడ్లు ఎక్కడెక్కడ ఎంతెంత ఉండాలన్న విషయం పొందుపర్చనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఐదు మాస్టర్‌ప్లాన్‌లు అమల్లో ఉన్నాయి. పాత బల్దియా, జీహెచ్ఎంసీ, ఎయిర్‌పోర్టు అథారిటీ, సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ, విస్తరిత ప్రాంతాల అభివృద్ధి ప్లాన్ - 2023 ఉన్నాయి. కొన్నిసార్లు ఒక ప్రాంతం రెండు మాస్టర్ ప్లాన్‌లో పరిధిలోకి వస్తుండటంతో రకరకాల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గూగుల్ మ్యాపులు, స్థానిక రెవెన్యూ మ్యాపులు, గ్రామాల మ్యాపులు, ఎన్‌జీఆర్ఐ, నేషనల్ రిమోట్ సెన్సింగ్‌ను తీసుకొని కొత్త సాంకేతిక విధానంతో తప్పులకు ఆస్కారం లేకుండా రూపొందించడానికి కసరత్తు చేస్తున్నారు. ఇక నుంచి ఒకటే మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా ఆయా స్థానిక సంస్థలు, ఇతర అథారిటీలు తమ ప్రణాళికలు రూపకల్పన చేయనున్నాయి.

పోస్టుల సంఖ్య పెంచాల్సిందే..

- రెండో ఏఎన్ఎంలకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలి : సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి
- వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనరేట్ ఎదుట రెండో ఏఎన్ఎంల ధర్నా



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఫిమేల్) పరీక్ష నోటిఫికేషన్‌కు సంబంధించి పోస్టులు పెంచాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోస్టులను పెంచడంతోపాటు పరీక్షకు అర్హత లేని రెండో ఏఎన్ఎంలకు రూ.10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, 100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని కోరుతూ సోమవారం రెండో ఏఎన్ఎంలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కోఠిలోని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా వీరితో పని చేయించుకున్న ప్రభుత్వాలు చివరకు రిటైర్మెంట్ సమయంలో ఒట్టి చేతులతో ఇంటికి పంపించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. నూతన ఆర్థిక విధానాలతో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వంటి పేర్లతో ఉద్యోగాలను సృష్టించి అరకొరా వేతనాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఉద్యోగాన్ని వదులుకోలేక.. మరొకవైపు చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకోలేక కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. 2021లో పీఆర్సీ అమలులోకి వస్తే ఇప్పటివరకు బకాయిలు చెల్లించకపోవడం అధికారుల లోపమేనన్నారు. గత ప్రభుత్వ కాలంలో రెండో ఏఎన్ఎంలు తమను బేషరతుగా రెగ్యులర్ చేయాలని పోరాటం చేశారని, అది సాధ్యం కాదని అప్పటి ప్రభుత్వం తేల్చి చెప్పిన కారణంగా కనీసం 100 శాతం గ్రాస్ శాలరీనైనా ఇవ్వాలని తాము కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు గుర్తు చేశారు. ఆ తర్వాత కార్మిక నాయకులతో జరిగిన చర్చల్లో భాగంగా గ్రాస్ శాలరీ అమలు తీరు కోసం త్రిసభ్య కమిటీ వేశారని, కానీ ఇంతవరకు దాన్ని అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి వీలైనంత త్వరగా సెకండ్ ఏఎన్ఎంలకు 100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని కోరారు. కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సాగే ఏ పోరాటానికైనా సీపీఐ మద్దతిస్తుందని తెలిపారు. పోస్టులు పెంచితే వీరు రెగ్యులర్ అయ్యే అవకాశం ఉందని, ఎక్కడెక్కడ ఖాళీలున్నాయో గుర్తించి పోస్టులను పెంచి నియామకాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రెండో ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జక్కుల పద్మ, బోయిని శ్యామల, ఉపాధ్యక్షులు పి.జయమ్మ, శీలం నాగ శేషమ్మ, సుమతి, గోపక్క, రాణి, సంధ్యారాణి, సరోజిని, సహాయ కార్యదర్శులు తన్వీరు సుల్తానా, రత్నకుమారి, రజిత, రాజేశ్వరి, ప్రైలాబ్ రాణి పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

- మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం క్షేత్రంలో ఈ ఏడాది మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతి నది పుష్కరాలకు రూ. 25 కోట్లు మంజూరు చేసినందుగాను దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం తదితర పనులను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్‌లను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనులు చేపట్టి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం 2013లో వచ్చిన సరస్వతీ నది పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో గతంలో కంటే మిన్నగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా, అత్యంత వైభవోపేతంగా సరస్వతీ నది పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

సంవిధాన్ బచావో యాత్ర ఓ రాజకీయ క్రీడ


- బీజేపీ తమిళనాడు కో-ఇన్‌చార్జి పొంగులేటి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సంవిధాన్ బచావో యాత్ర ఓ రాజకీయ క్రీడ అని తమిళనాడు బీజేపీ కో-ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి విమర్శించారు.సోమవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కొద్ది రోజులుగా కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, ఫెడరల్ స్ఫూర్తి అనే విషయాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్న తీరు విడ్డూరంగా ఉందన్నారు. మోడీ నాయకత్వంలో భారత్ అభివృద్ధివైపు సాగుతున్నదని చెప్పారు. పేదరిక నిర్మూలన కోసం చర్యలు చేపడుతున్నారన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను కాంగ్రెస్ అనేక మార్లు అవమానించిందని వివరించారు. సంవిధాన్ బచావో యాత్ర పేరుతో రాజకీయ క్రీడకు తెరలేపి, సమాజంలో అనేక బేధాభిప్రాయాలు సృష్టించేలా ఓటుబ్యాంకు రాజకీయాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.

కాంగ్రెస్‌లో వర్గీకరణ వ్యతిరేకులపై చర్యలేవి?

- మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి
- ఆవేదన చెప్పుకునేందుకే లక్ష డప్పులు-వేల గొంతులు కార్యక్రమం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్‌లో వర్గీకరణ వ్యతిరేకులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్రశ్నించారు. వర్గీకరణపై మాదిగలకు ఇచ్చిన మాటను సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోలేదని ఆయన ఆక్షేపించారు. సోమవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయుడబ్ల్యుజే) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మోడరేటర్‌గా నిర్వహించిన మీట్ ది ప్రెస్ లో ఆయన మాట్లాడారు.ఎస్సీల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకుందని సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత దేశంలోనే తొలిసారిగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వెంటనే అమలు చేస్తామనీ, అవసరమైతే ఆర్డినెన్స్ తెస్తామనీ, అంతకు ముందు ఇచ్చిన నోటిఫికేషన్లకు వర్తింపజేస్తామని తెలిపారని గుర్తుచేశారు. అయితే ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని తెలిపారు. ఆ తీర్పు అమలు కాకుండా కాంగ్రెస్ పార్టీలోని మాల సామాజికవర్గానికి చెందిన నాయకులు ఒత్తిడి చేసిన కారణంగానే రేవంత్ రెడ్డి ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. 2004లో వర్గీకరణకు సంబంధించిన తీర్పును 24 గంటల్లో అమలు చేసిన కాంగ్రెస్ పార్టీయే ప్రస్తుతం అధికారంలో ఉందనీ, అదే పార్టీ ప్రస్తుతం 4 నెలల 26 రోజులైనా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

ఉత్తరాఖండ్‌లో అమల్లోకి యూసీసీ

అధికారిక వెబ్‌సైట్‌ను ప్రారంభించిన సీఎం పుష్కర్‌సింగ్ దామి



న్యూఢిల్లీ : వివాదాస్పదమైన ఏకీకృత పౌర స్మృతి (యూసీసీ) ని ఉత్తరాఖండ్ ప్రభుత్వం సోమవారం నుంచి అమల్లోకి తీసుకువచ్చింది. యూసీసీ సర్వీసుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ఉద్దేశించిన కొత్త వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామిని ప్రారంభించారు. పౌరులందరికీ అందుబాటులో వుండేలా, పారదర్శకతకు హామీ కల్పిస్తూ ఏకీకృత పౌర స్మృతి (యూసీసీ) చట్రపరిధి కింద సర్వీసులు అందుబాటులోకి తీసుకురావడానికి, నమోదు చేసుకోవడానికి ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది. ఎస్‌టీలు, రాష్ట్రం వెలుపలకు వలస వెళ్ళిపోయిన ఈ రాష్ట్ర ప్రజలకు ఈ పౌర స్మృతి అమలు నుండి మినహాయింపు వుంది. దీంతో వివాహం, విడాకులు, వారసత్వం సహజీవనం వంటి అంశాలపై ఉమ్మడి చట్టాన్ని ఆమోదించిన మొదటి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నమోదైంది. ఆధార్ ప్రాతిపదికన వెరిఫికేషన్, కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రాతిపదికన 22 భారతీయ భాషల్లో అనువాద సర్వీసులు పోర్టల్ ద్వారా అందచేయబడతాయి. మరణవాంగ్మూలం లేని వారసత్వం కోసం చట్టబద్ధమైన వారసులను ప్రకటించేందుకు, విల్లు రిజిస్ట్రేషన్‌కు, నిర్ణయాలకు వ్యతిరేకంగా అప్పీళ్ళను ఆమోదించేందుకు, వివిధ డేటా, సమాచారం ఈ పోర్టల్‌లో అందుబాటులో వుంటుంది.

మతం లేదా కమ్యూనిటీతో నిమిత్తం లేకుండా ఉత్తరాఖండ్ ప్రజలందరి కోసం వివాహం, విడాకులు, వారసత్వం, దత్తత వంటి అంశాలకు చెందిన పర్సనల్ చట్టాలను ఏకీకృతం చేయడానికి ఉద్దేశించి సమగ్ర చట్టపరమైన చట్రపరిధిని యూసీసీ నిబంధనలు నిర్దేశిస్తున్నాయి.

పౌర సంబంధమైన అంశాల్లో సమానత్వం, పారదర్శకతను పెంపొందించేందుకు, పాలనను క్రమబద్ధీకరించేందుకు ఈ నిబంధనలు రూపొందించబడ్డాయని ఉత్తరాఖండ్ ప్రభుత్వం పేర్కొంటోంది. రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ రంజన ప్రకాష్ దేశాయ్ నేతృత్వంలో ఈ నిబంధనల రూపకల్పనకు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు బీజేపీ ప్రభుత్వం ప్రకటించింది. 2022 ఆగస్టులో, రెండు ఉప సంఘాలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీ మొత్తంగా 72సార్లు సమావేశాలు నిర్వహించింది. 2023 చివరిలో ముసాయిదా కోడ్‌ను ఖరారు చేశారు. ఈ ఏడాది జనవరి 20న నిబంధనల మాన్యువల్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది.

వివాహాలు, విడాకులు, సహజీవనం, సహజీవనాన్ని తెగతెంపులు చేసుకోవడం వంటి వాటికి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడంతో సహా పలు సేవలను ఈ పోర్టల్ అందిస్తుంది. యుసిసిలో చేర్చిన ఈ అంశాల్లో చివరి రెండు అంశాలు అత్యంత వివాదాస్పదంగా వున్నాయి.

ముస్లిం పర్సనల్ లాలో వివాహం, విడాకులకు సంబంధించిన ఆచారాలు, సాంప్రదాయాలైన హలాలా, ఇద్దత్, తలాక్ వంటి వాటిపై పూర్తి నిషేధాన్ని యుసిసి ప్రకటిస్తోంది. ఆస్తులు, వారసత్వం హక్కులకు సంబంధించిన అంశాల్లో మహిళలకు సమాన హక్కులు ఇస్తూ ఇది హామీ కల్పిస్తోందని ప్రభుత్వం పేర్కొంది.

పోలీసులు, న్యాయస్థానాలు, స్థానిక సంస్థలతో సహా మొత్తంగా 13 ప్రభుత్వ విభాగాలకు చెందిన డేటాను ఈ పోర్టల్‌లో సమగ్రంగా అందిస్తారు. అత్యవసర కేసుల్లో తత్కాల్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టారు. ఈ సర్వీసుకు లాంఛనంగా ఫీజు వుంటుంది. యూసీసీ అమల్లోకి వచ్చిన తర్వాత వచ్చే ఆరు మాసాల్లోగా రాష్ట్రంలో జరిగిన వివాహాలను ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవాల్సి వుంటుంది. చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత జరిగిన వివాహాలను వివాహం జరిగిన 60రోజుల్లోగా నమోదు చేసుకోవాల్సి వుంటుంది.

అలాగే సహ జీవనాలను కూడా నెల రోజుల వ్యవధిలో నమోదు చేయాల్సి వుంది. భాగస్వాముల్లో ఇరువురూ లేదా ఒకరు ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో ఈ సంబంధాన్ని తెగతెంపులు చేసుకోవచ్చు. ఒకవేళ ఒక్క భాగస్వామే దరఖాస్తు చేస్తే రెండో వ్యక్తి నుండి నిర్ధారణ తీసుకున్న తర్వాతనే రిజిస్ట్రార్ ఆమోదిస్తారు. ఒకవేళ ఈ సహజీవనంలో మహిళ గర్భవతి అయితే తప్పనిసరిగా బిడ్డ పుట్టిన 30రోజుల్లోగా ప్రభుత్వానికి తెలియచేయాల్సి వుంటుంది. సహజీవనంలో వుంటూ ప్రభుత్వం వద్ద నమోదు చేసుకున్న జంటకు ఇల్లు అద్దెకు ఇవ్వనని ఏ యజమాని చెప్పరాదని కూడా యూసీసీ పేర్కొంటోంది.



జీవో నెంబర్ 46పై నెల రోజుల్లో వైఖరి తెలపండి

- రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చేపట్టిన స్పెషల్ పోలీస్ నియామకాల్లో జీవో నెంబర్ 46పై నెల రోజుల్లో వైఖరి తెలపాలని రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్పెషల్ పోలీస్ నియామకాల్లో హైదరాబాద్, సైబరాబాద్ అభ్యర్థులకు కటాఫ్ మార్క్ తగ్గిస్తూ గత సర్కారు 2023లో జీవో నెంబర్ 46ను తీసుకొచ్చింది. ఈ జీవోతో గ్రామీణ ప్రాంత యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోందనీ, దీనిని మినహాయించాలని కోరుతూ అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా నిరాశే ఎదురైంది. ఈ తీర్పును సవాల్ చేస్తు అక్టోబర్ 19 మాటూరి శ్రీకాంత్, బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డితో పాటు మరో 74 మంది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ సోమవారం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. పిటిషనర్ల తరపు అడ్వొకేట్లు ఆదిత్య సోంధి, మిథిన్ శశాంక్ వాదనలు వినిపిస్తూ... సుప్రీంకోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం నేటికీ అఫిడవిట్ దాఖలు చేయలేదని బెంచ్‌కు నివేదించారు. ఇందుకు ప్రభుత్వ తరపు న్యాయవాది స్పందిస్తూ.. అఫిడవిట్ దాఖలుకు మరో రెండు నెలలు గడవు ఇవ్వాలని అభ్యర్థించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం ఫిబ్రవరి 28 లోపు జీవో నెంబర్ 46పై అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేస్తున్నట్టు వెల్లడించింది.

ఏసీబీకి చిక్కిన విద్యుత్ ఏఈ

- రూ.20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం
- గతంలోనే పలు ఆరోపణలు



నవతెలంగాణ-మనోహరాబాద్

ఓ ప్రయివేటు పరిశ్రమకు విద్యుత్ సర్వీసును ఇవ్వడానికి లంచం డిమాండ్ చేసిన విద్యుత్ శాఖ ఏఈని సోమవారం ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కోర్టుకు తరలించిన సంఘటన పారిశ్రామిక ప్రాంతమైన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో జరిగింది. మెదక్ జిల్లా ఏసీబీ డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొండాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఓ ప్రయివేటు పరిశ్రమకు 63 కేవీ 3 ఫేస్ లైన్ అవసరం కావడంతో విద్యుత్ సర్వీస్ గురించి ఏఈ కృష్ణను యజమాని కలిశారు. దాంతో ఏఈ కనెక్షన్‌కు రూ.30 వేలు లంచం డిమాండ్ చేశారు. కాగా ఈ నెల 17న రూ.10 వేలు ఇవ్వగా మరో రూ.20 వేలు సోమవారం విద్యుత్ శాఖ కార్యాలయంలో ఇస్తున్నట్టు ఏసీబీకి సమాచారం అందడంతో నిఘా పెట్టారు. విద్యుత్ కార్యాలయం వద్ద మిగతా డబ్బు రూ.20 వేలు ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్‌తో కలిసి ఏఈ కృష్ణను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏఈ కృష్ణను ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్టు డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

హుస్సేన్‌సాగర్ బాధితులకు రూ.5లక్షల పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హుస్సేన్‌సాగర్ బోటు ప్రమాదంలో గాయపడిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రూ.5లక్షల పరిహారం చెల్లించాలని తెలంగాణ టూరిజం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి జె.కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. రిపబ్లిక్‌డే వేడుకల్లో బాగంగా భరతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాగర్‌లో నిర్వహించిన వేడకల్లో టపాకాయలు పేలటంతో జరిగిన ఘటనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు. ప్రమాద సమయంలో బోటులో ఉన్న 11 మంది సిబ్బందిని, బోటు డ్రైవర్లు ప్రాణాలకు తెగించి రక్షించారని గుర్తు చేశారు. అయితే ఈ దుర్ఘటనలో గణపతి అనే వ్యక్తికి 90 శాతం, ప్రణీత్, సునీల్ చేతులకు, తీవ్ర గాయాలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. టూరిజం యాజమాన్యం తక్షణం స్పందించి బాధితులకు రూ.5 లక్షల నష్టపరిహారంతో పాటు పూర్తి వైద్య ఖర్చులు భరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రూ.50 లక్షలతో కొత్త బోట్లు కొనడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మంత్రి శ్రీధర్‌బాబుతో అయిచి ప్రతినిధి బృందం భేటీ

- 20వ ఆసియా క్రీడలకు ఆహ్వానం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జపాన్‌లోని అయిచి రాష్ట్రానికి చెందిన ప్రతినిధి బృందం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో హైదరాబాద్‌లోని సచివాలయంలో సోమవారం భేటి అయింది. 2026లో తమ రాష్ట్రంలో జరిగే 20వ ఏషియన్స్ గేమ్స్‌కు మంత్రిని ఆహ్వానించారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర వాణిజ్య, వ్యాపార అవాకాశాలపై సమావేశంలో చర్చించారు. తమ రాష్ట్రం టొయోటా కార్ల పరిశ్రమతో పాటు, ఏరోస్పేస్, ఆటోమొబైల్, రోబోటిక్స్, యంత్ర పరికరాల తయారీలో అగ్రగామిగా ఉందనీ. ఇటీవలే 'స్టేషన్ ఏఐ' పేరుతో దేశంలోనే అతిపెద్ద అంకుర సంస్థల ఇంక్యుబేషన్ కేంద్రాన్ని ప్రారంభించామని ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించిన అయిచి శాసనసభ్యులు హిరోహిటో కొండా మంత్రికి వివరించారు. రాష్ట్రంలోని టీ హబ్ కూడా అంకుర సంస్థల ప్రోత్సాహంలో దేశంలో ప్రముఖంగా నిలుస్తోందని మంత్రి తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలకు తెలంగాణా ఆహ్వానం పలుకుతోందని ఆయన వెల్లడించారు. ఇరు ప్రాంతాలు ప్రయోజనం పొందేలా సహకారం కొనసాగించాలని భేటీలో నిర్ణయించారు. ఈ సమావేశంలో ఇండోబాక్స్ ఇండియా ఎండీ డైసుకే టాంజీ, షిన్యా సుకాడా, సపల ఆర్గానిక్స్ సీఈవో పైడి ఎల్లారెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నర్సింహాచార్యులు, సీఎం కార్యాలయ ముఖ్య కార్యదర్శి జి.చంద్రశేఖర్ రెడ్డి, ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ మేయర్‌పై అవిశ్వాసం

- కలెక్టర్‌కు కలిసి బీఆర్ఎస్ కార్పొరేటర్ల వినతి
- పదవీకాలం మరో 24గంటలే
- చివరి నిమిషంలో బీజేపీలో చేరడంతో భగ్గుమన్న గులాబీదళం
- ఉన్న ఒక్కరోజైనా అవిశ్వాసం పెట్టాలని నిర్ణయం
- ఇదే సమయంలో సోషల్‌మీడియాలో సునిల్‌రావుపై పోస్టులు
- చర్యలు తీసుకోవాలని సీపీకి మేయర్ ఫిర్యాదు



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / కరీంనగర్

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవీకాలం మంగళవారంతో ముగియనున్న క్రమంలో మేయర్‌పై బీఆర్ఎస్ కార్పొరేటర్లు అవిశ్వాసానికి సిద్ధమయ్యారు. రెండ్రోజుల కిందట మేయర్ బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరారు. దాంతో కార్పొరేటర్లు సోమవారం ఉదయం కరీంనగర్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఇదే సమయంలో తనపై సోషల్ మీడియాలో అసభ్యరంగా ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పోలీసు కమిషనర్‌కు మేయర్ సునిల్‌రావు ఫిర్యాదు చేశారు.

బీఆర్ఎస్ పార్టీ తరపున మేయర్‌గా ఐదేండ్లు పదవి అనుభవించి, తీరా చివరి రోజుల్లో బీజేపీలో చేరారంటూ సునిల్‌రావుపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుంకు గులాబీ పార్టీకి చెందిన 29 మంది, కాంగ్రెస్‌కు చెందిన మరో ఆరుగురు కార్పొరేటర్లు సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సివిల్ సప్లయి కార్పొరేషన్ మాజీ చైర్మెన్, మాజీ మేయర్ రవీందర్‌సింగ్, కార్పొరేటర్లు రాజేందర్‌రావు, మహేష్, గందె మాధవి మీడియాతో మాట్లాడారు. సునీల్‌రావు మేయర్‌గా తన పదవిని ఉపయోగించుకుని అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నిధులను దుర్వినియోగం చేశారన్నారు. సునీల్‌రావుపై అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెజారిటీ కోల్పోయి కూడా పదవిలో కొనసాగడం చట్టానికి విరుద్ధమని, మున్సిపల్ చట్టం ప్రకారం ఆయన్ను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని అధికారికంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

అవిశ్వాసం కోసం తయారు చేసిన దరఖాస్తుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు సంతకాలు చేశారు. అయితే, కొంత మంది వెంటనే మేయర్‌కు ఫోన్ ద్వారా తెలిపినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో 24గంటల వ్యవధిలో కంప్లీట్ కానున్న పదవీకాలానికి విశ్వాస పరీక్ష పెట్టడం అనేది బీఆర్ఎస్‌లోని కొంత మంది కార్పొరేట్లకు, నాయకులకు కూడా ఇష్టం లేదని ఆ పార్టీ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. అయినప్పటికీ ఈ అంశంపై మేయర్ కూడా వ్యూహాత్మకంగా వ్యవహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంగళవారం పాలవర్గ పదవీకాలం ముగుస్తుండటంతో ఏజెండా రహిత సమావేశం ఏర్పాటు చేసే అవకాశాలు లేకపోలేదు. ప్రజాప్రతినిధులందరికీ సన్మానం చేసే కార్యక్రమంతో సరిపెట్టాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది.

సీపీకి మేయర్ సునిల్‌రావు ఫిర్యాదు

తనపై 56వ డివిజన్ కార్పొరేటర్ రాజేందర్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, 43వ డివిజన్‌కు చెందిన నవాజ్‌హుస్సేన్ సహా మరికొందరు ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మేయర్ సునిల్‌రావు కరీంనగర్ పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. తన ఫొటోలతో కూడిన అసభ్యకరమైన, తన పరువు, ప్రతిష్టలకు భంగం కలిగంచే ఫొటోలు, వీడియోలు పోస్టు చేస్తూ కామెంట్లు చేస్తున్నారని తెలిపారు. వీరిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించాలి

- రాష్ట్రమంతా కామన్ మెనూ అమలు చేయండి
- మెస్ చార్జీలు పెంచాలి
- ఆహార నాణ్యత, పరిశుభ్రత, సదుపాయాలు కల్పించండి : సీఎస్ శాంతికుమారికి విద్యా కమిషన్ నివేదిక



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకాన్ని అందించాలని తెలంగాణ విద్యాకమిషన్ కోరింది. ఇంటర్మీడియెట్ విద్యార్థుల వరకు ఆ పథకాన్ని విస్తరించాలని తెలిపింది. రాష్ట్రమంతా విద్యార్థులకు ఒకే రకమైన కామన్ మెనూను అమలు చేయాలని సూచించింది. పాఠశాలల్లో ఆహార నాణ్యత, పరిసరాల్లో పరిశుభ్రత, మౌలిక సదుపాయాలను కల్పించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారిని సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో విద్యాకమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, సభ్యులు సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు, డాక్టర్ చారకొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డి కలిసి నివేదికను అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తోన్న మధ్యాహ్న భోజన పథకంలో పలు కీలక మార్పులు చేయాల్సి ఉందని సూచించారు. ఇటీవల పలు ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకుల విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలను విద్యా కమిషన్ సందర్శించి పలు అంశాలను పరిశీలించింది. ఫుడ్ పాయిజన్ ఘటనలకు కారణాలపై ఆరా తీసింది. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలను కమిషన్ పరిశీలించి ఓ నివేదికను రూపొందించింది. వారం వారం మధ్యాహ్న పథకానికి బిల్లులను చెల్లించాలనీ, పెండింగ్‌లో ఉంచొద్దని సూచించారు. కట్టెల పొయ్యి మీద వండొద్దనీ, గ్యాస్ సిలిండర్లపైనే వంట చేయాలని కోరారు. వంట చేయడంతోపాటు తాగేందుకూ బోర్ నీళ్లను వాడొద్దనీ, మిషన్ భగీరథ నీటినే వినియోగించాలని తెలిపారు. మెస్ చార్జీలను అన్ని కేటగిరీల వారికీ రూ.రెండు పెంచాలని సూచించారు. అంగన్‌వాడీలు, గురుకులాలు, హాస్టళ్లు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలలు అన్న వ్యత్యాసం లేకుండా అన్నింటికీ ఒకే తరహాలో మెస్‌చార్జీలను అమలు చేయాలని సిఫారసు చేశారు. గురుకులాల్లోని విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాసంస్థల విద్యార్థులకు అవసరమైన కాస్మొటిక్స్, ఇతరత్రా సామగ్రిని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా మాత్రమే కొనుగోలు చేసి అందించాలని కోరారు. కేంద్రకృత కొనుగోలు విధానం వల్ల విద్యార్థులకు నాణ్యమైన ఉత్పత్తులను అందించొచ్చని పేర్కొన్నారు.

సైబర్ నేరాల నివారణపై మార్గాన్వేషణ

- వచ్చేనెల 18,19 తేదీల్లో రాష్ట్రస్థాయి సదస్సు : సీఎస్‌బీ డీజీపీ షికా గోయెల్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల నివారణపై ఒక యుద్ధ స్థాయిలో ప్రతిచర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని రాష్ట్ర సీఐడీ, సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సీఎస్‌బీ) డీజీపీ షికా గోయెల్ అన్నారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సైబర్ నేరాల నివారణపై విస్తృతస్థాయిలో చర్చ జరిపి నిపుణులతో మార్గాన్వేషణ చేయటానికి రెండ్రోజులపాటు సదస్సును నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. వచ్చేనెల 18, 19 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించే ఈ సదస్సుకు జాతీయస్థాయి మొదలుకొని అంతర్జాతీయస్థాయిలో నిపుణులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. 'షీల్డ్' పేరిట జరిగే ఈ సదస్సులో ఆన్‌లైన్ ఫ్రాడ్స్, డిజిటల్ మోసాలు, క్రిప్టో కరెన్సీ నేరాలు మొదలుకొని సైబర్ నేరాలతో ముడిపడిన పలు అంశాలపై కూలంకశంగా చర్చించటం జరుగుతుందని ఆమె తెలిపారు. ముఖ్యంగా, మహిళలు, బాలికలపై సాగుతున్న సైబర్ మోసాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని అన్నారు. రాష్ట్రస్థాయిలోనేగాక జాతీయ, అంతర్జాతీయస్థాయిలలో సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపురేఖలు దాలుస్తూ అమాయక ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై ఏదో ఒక చర్య తీసుకోవటం వల్ల ఈ నేరాలు సమసిపోవనీ, వీటిపై ప్రజలందరూ సమిష్టిగా పోరాటం చేయాల్సినవసరం ఉన్నదని ఆమె అన్నారు. ఈ రెండు రోజుల సదస్సులో పాల్గొనటానికి ఆసక్తి కలిగినవారు తమ విభాగంలో పేర్లను నమోదు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహనను పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఎన్ని నేరాలూ వెలుగు చూస్తున్నప్పటికీ.. కొందరు చదువుకున్నవారే ఈ నేరాలకు గురవుతున్నారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించబోయే సదస్సుకు సంబంధించి ప్రత్యేక పోస్టర్‌ను డీజీపీ షికా గోయెల్, అవినాశ్ మహంతిలు ఆవిష్కరించారు.

గద్దర్‌కు అవార్డు ఎలా ఇస్తాం..?

- బీజేపీ కార్యకర్తలు, పోలీసులను చంపిన వారికి ఇవ్వం : కేంద్ర మంత్రి బండి సంజయ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'పద్మ అవార్డులు స్థాయి ఉన్న వారికి ఇస్తాం, గద్దర్‌కు అవార్డు ఎలా ఇస్తాం? బీజేపీ కార్యకర్తలను, పోలీసులను చంపిన వారికి అవార్డులు ఇవ్వబోం'అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం పేర్లనే రాష్ట్రాలు పెట్టాలని కేంద్రమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తే ఇందిరమ్మ పేరు ఎలా పెడతారని ప్రశ్నించారు. రేషన్ ఇచ్చేది కేంద్రమైతే రాష్ట్ర ప్రభుత్వం ఫొటో ఎందుకు పెడుతున్నారన్నారు. పేదల ఇండ్ల కోసం కాకుండా పేర్ల కోసం కాంగ్రెస్ నేతలు పాకులాడుతున్నారని విమర్శించారు. ఇస్తామన్న ఆరు గ్యారంటీలు ఇంకా ఎందుకు అమలు చేయట్లేదని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రగతికి సహకరిస్తోందని చెప్పారు. కేంద్రం, రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి అని తెలిపారు. అయితే గద్దర్‌పై కేంద్రమంత్రి చేసిన వ్యాఖ్యలు రాజకీయం వేడెక్కింది.

బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి :టీపీసీసీ అధ్యక్షులు మహేశ్

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బీజేపీ భావజాలమున్న వ్యక్తులకే పద్మ అవార్డులు ఇస్తామంటూ వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకే అవార్డులు ఇవ్వాలని రాజ్యాంగంలో ఉందా? గతంలో గద్దర్‌ను ఆలింగనం చేసుకున్నప్పుడు భావజాలం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. బీజేపీ నేతలు ఒప్పుకోకపోయినా గద్దర్ పేరు చిరస్మరణీయమని తెలిపారు. వామపక్ష భావజాలం ఉన్న వారు బీజేపీలో లేరా అని నిలదీశారు. నక్సలైట్లు దేశ భక్తులు అన్న ఎన్.టి.ఆర్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోలేదా? అని గుర్తు చేశారు. ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన వారు, ఆ పార్టీ మండలాధ్యక్షుల్లో ఎంత మంది బీజేపీ భావజాలమున్న వారున్నారో చెప్పాలన్నారు. బీజేపీ నేతలు సిద్ధాంతాలకు, భావజాలానికి ఎప్పుడో తిలోదకాలిచ్చారని విమర్శించారు. పార్టీకి రాష్ట్ర అధ్యక్షునిగా కొత్త వ్యక్తి వస్తున్నారనీ, తన ప్రాధాన్యత తగ్గుతుందని బండి ఒత్తిడిలో మాట్లాడుతున్నారని చెప్పారు.

బండి సంజయ్‌ను తరిమికొట్టండి : ఇందిరాశోభన్

గద్దర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని కాంగ్రెస్ నేత ఇందిరాశోభన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాని మోడీ పొగిడిన అమరుడైన గద్దర్‌పై అనుచితంగా మాట్లాడిన బండికి మెదడు, మేధస్సు పని చేయడం లేదని విమర్శించారు. సంజయ్ మాటలు గల్లీ లీడర్ కంటే హీనంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం, తెలంగాణ కోసం జీవితాన్ని త్యాగం చేసిన అమరుడు గద్దర్ అని చెప్పారు. గద్దర్‌పై సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యావత్ తెలంగాణ బండి సంజయ్ హటావో నినాదాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

కులం పేరుతో వేధించడం వల్లే : తండ్రి ఫిర్యాదు

నవతెలంగాణ-హయత్‌నగర్

తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరి మండలం అంబగిరి గ్రామానికి చెందిన ఉడతనూరి సౌమ్య(17) పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ పరిధిలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం (బైపీసీ)చదువుతున్నది. వసతి గృహంలో ఆదివారం రాత్రి అందరూ భోజనానికి వెళ్లగా ఆమె తరగతి గదిలోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆ తర్వాత తోటి విద్యార్థినులు గమనించి సిబ్బందికి చెప్పగా వెంటనే బాలికను వనస్థలిపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కానీ, అప్పటికే ఆమె చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. ఆమె గతంలో కూడా ఆత్యహత్యాయత్నం చేయగా.. హాస్టల్ నుంచి ప్రిన్సిపాల్ పంపించేశారు. తల్లిదండ్రులు బతిమలాడటంతో మళ్లీ హాస్టల్‌లో చేర్చుకున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

కులం పేరుతో వేధింపులు..

తన కూతురిని కులం పేరుతో టీచర్ వేధించడంతోనే ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి శివశంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని, పెద్ద కూతురైె సౌమ్యను ఇక్కడ హాస్టల్‌లో ఉంచి చదివిస్తున్నామని తెలిపారు. క్లాస్ టీచర్ వేధించడంతో పాటు అందరిలో కాకుండా వేరుగా గదిలో కూర్చోబెట్టేదని తన కూతురు ఫోన్ చేసి చెప్పేదని ఆవేదన వ్యక్తం చేశారు.


(ఫైల్)

రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి : సీపీఐ(ఎం)

విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన వారిపై, హాస్టల్ ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కీసరి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు.

మాడిఫైడ్ సైలెన్సర్ వాడితే చర్యలు

- ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ గట్టు మల్లు



నవతెలంగాణ-హయత్ నగర్

మాడిఫైడ్ సైలెన్సర్ వాడితే చర్యలు తీసుకుంటామని వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ గట్టుమల్లు ద్విచక్ర వాహనదారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్టు తెలిపారు. అందులో భాగంగా మాడిఫైడ్ చేసి వాడిన సైలెన్సర్ లను స్వాధీనం చేసుకుని, ఆ వాహనదారులపై కేసులు నమోదు చేశామని చెప్పారు. ఆయన వెంట ఎస్ ఐ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఆకిటి



నవతెలంగాణ-హయత్‌నగర్

ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా ఆకిటి బాలరాజు ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యాక్షుడి దసరమోని శ్రీధర్,పిడుగు సురేష్,ప్రధాన కార్యదర్శి నీరుడు రఘునాథ్,ఉప కార్యదర్శులుగా చెన్నామోని రమేష్,గువ్వల శ్రీకాంత్, కోశాధికారి గా నీరుడు ధనపాల్,సాంస్కృతిక కార్యదర్శి గా గొడుగు రమేష్,సమాచార కార్యదర్శి గా దేనమోని రవీందర్లు నియమితులయ్యారు. తర్వాత నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలని వినతి



నవతెలంగాణ - మీర్ పేట్

బాలాపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్సి) లో రెగ్యులర్ డాక్టర్, సిబ్బందిని నియమించాలని రంగారెడ్డి జిల్లా డిఎంఎచ్ఓ కు పివైఎల్ బృందం సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం బాలాపూర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా బాలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూభీమేష్ మాట్లాడుతూ అత్యధికంగాః నివసించే పేద ప్రజలు.. బాలాపూర్ మండల ప్రాంతంలో ప్రభుత్వ వైద్యసేవలపైనే ఆధారపడతారని తెలిపారు. కానీ ఈ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో నేటికీ పూర్తిస్థాయి(పర్మినెంట్) వైద్యులు లేకపోవడం సిగ్గుచేట న్నారు. డిప్యుటేషన్ పై వచ్చిన వైద్యుని వలన ఒకపూట మాత్రమే వైద్యసేవలందుతున్నాయని, దాంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 6 పడకల సామర్థ్యం గల ఆస్పత్రిలో ఒక్క పవర్మినెంట్ డాక్టర్ లేకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. 24గంటల వైద్యం అందాలంటే పూర్తిస్థాయి వైద్యుల నియామకం అత్యవసరమని డాక్టర్ తోపాటు నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను వెంటనే మంజూరు చేసి భర్తీ చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినతి అందజేసిన వారిలో పివైఎల్ బాలాపూర్ మండల కమిటీ సహాయ కొల్లూరు శంకర్, అడ్వైజర్ కండ్లపల్లి నరేందర్, కోశాధికారి గంధమల్ల మహేష్, సభ్యులు మహమ్మద్ మౌలానా, రేగోటి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'బడంగ్ పేట్'ను ఎంతో అభివృద్ధి చేశా

- మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని మాజీ మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి అన్నారు. సోమవారం బాలాపూర్ లోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. రూ.450 కోట్ల నిధులతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎంతో కృషి చేసినట్టు తెలిపారు. 2020సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు 5 ఏండ్లుగా మున్సిపల్ కార్పొరేషన్ ను ప్రజా ప్రతినిధుల, అధికారుల, ప్రజల సహకారంతో అన్ని డివిజన్లలో ఎంతో అభివృద్ధి చేసినట్టు పేర్కొన్నారు. కోట్లాది రూపాయల ఎస్ఎన్ డి పి, డి ఆర్ సి సి,హెచ్ ఎం డి ఏ,మున్సిపల్ సాధారణ నిధులతో అన్ని డివిజన్లలో ప్రధాన రహదారులు, కాలనీల్లో సీసీ ,బీటీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేసినట్టు చెప్పారు. ముఖ్యంగా ప్రజలకు రవాణా సౌకర్యం కోసం బాలాపూర్ నుండి బడంగ్ పేట్ వరకు రోడ్డు నిర్మాణ కోసం రూ.5కోట్లు, బడంగ్ పేట్ నుండి నాదర్ గుల్ వరకు రూ.9కోట్లు,టెలికం కాలనీ నుండి సాగర్ రోడ్డు వరకు రూ.2.50లక్షలు,అల్మాస్ గూడ నుండి గుర్రంగూడ వరకు రూ 3కోట్లు,వెంకటాద్రి నివాస్ కాలనీ నుండి జనప్రియా విల్లాస్ వరకు రూ.2కోట్లు,అయ్యంగారి బెక్రీ నుండి అల్మాస్ గూడ వరకు రూ.2కోట్లు,ఆర్ సి ఐ నుండి ఎయిర్ పోర్టు హొటల్ వరకు రూ.32కోట్లతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్టు వివరించారు. గడిచిన 5సంవత్సరాలుగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రూపు రేఖలు మారిపోయాయని వెల్లడించారు. 2023లో కోవిడ్,వరుదల సమయంలో ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందించినట్టు చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సంవత్సరం కాలంలో ప్రజా పాలనలో గ్రామ సభలను నిర్వహించి.. అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అందజేయడం కోసం ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. 2019లో నిలిచిపోయిన స్టాంపు డ్యూటీ నిధులు సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు రూ.89కోట్ల నిధులను విడుదల చేయడ హర్ష నీయమన్నారు.తన రాజకీయ ప్రస్థానం 2006 బాలాపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రారంభం అయ్యి 2020 నుండి 2025 వరకు మేయర్ గా ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వడం తాను అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.బాలాపూర్ పెద్ద చెరువు,అల్మాస్ గూడలోని కోమటి కుంట, పొచ్చమ్మ కుంట చెరువులను కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పార్కులను గుర్తించి, వాటిని కాపాడడం కోసం ప్రహరి గోడలను నిర్మించినట్టు పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బంది కృషితో జాతీయ స్థాయిలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా స్వచ్ఛత అవార్డు అందుకున్నామన్నారు.పేద, బడుగు ,బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,పెద్దబావి దర్శన్ రెడ్డిలు పాల్గొన్నారు.

'బడంగ్ పేట్' ప్రత్యేక అధికారిగా పి.శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా సీఎం రేవంత్ రెడ్డి పర్సనల్ సెక్రటరీగా ఉన్న పి.శ్రీనివాస్ రెడ్డిని ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపల్ కార్పొరేషన్ ప్రజా ప్రతినిధుల పాలన ముగిసింది.ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన ఇప్పటి నుండి తిరిగి ఎన్నికలు నిర్వహించే వరకు అధికారుల పాలన జరుగుతుంది.

అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయి

- సుప్రజ ఆస్పత్రి ఎండీ శిగ విజయ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-నాగోల్

తోటి వారికి సాయం అందించి వారి కళ్ళల్లో ఆనందాన్ని చూడడమే తమ లక్ష్యం అని దీంతో తమ సేవలను గుర్తించి ఇచ్చే అవార్డులు ఆభరణాలు కాదని మరింత బాధ్యతను పెంచుతాయని నాగోల్ సుప్రజ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆయన సేవలను కెనడాకు చెందిన బ్రోమిటోన్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం గుర్తించి కర్ణాటకలోని బెంగళూర్ పట్టణంలో గౌరవ డాక్టరేట్ అందజేసింది. విశ్వవిద్యాలయ ఇంచార్జి ప్రతినిధులు, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి డా. శివప్ప, డా. సురేష్ గుప్తాలు విజయ్ కుమార్ గౌడ్ కు పట్టాని అందజేశారు. యాదాద్రి జిల్లా మూటకొండూర్ మండలం నాంచారిపేటకు చెందిన విజయ్ కుమార్ గౌడ్ ఉన్నత చదువులు చదివి చేసిన పలు సేవలు , పేదలకు సాయం , విద్యార్థులకు చేయూత , వృద్ధులకు ఆసరా, పేదలకు ఉచిత వైద్యం, గీత కార్మికులకు ఉచిత వైద్యం, కార్మికులకు రాయితీ వైద్యం తదితర అంశాలను విశ్వవిద్యాలయ బృందం 3 నెలల క్రితం హైదరాబాద్కి వచ్చి పరిశీలించారు. ఈ నేపథ్యంలో విజయ్ కుమార్ గౌడ్ కు గౌరవ డాక్టరేట్ అందించాలని ఎంపిక చేశారు. పేదల కోసం విజయ్ కుమార్ గౌడ్ చేస్తున్న పనితీరు అభినందనీయమని అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ఇచ్చే అవార్డులు ఆభరణం కాదని మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. ఈ అవార్డు అందించినందుకు విశ్వవిద్యాలయ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జల్‌పల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బి.శ్రీనివాస్..

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బి.శ్రీనివాస్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.సోమవారం జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బి.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు.ఈయన ప్రస్తుతం సిడిఎంఎ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు ప్రత్యేక అధికారిగా తన బాధ్యతలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారుల, ప్రజల సహకారంతో పని చేస్తానని తెలిపారు.

కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్‌గా నంది గామ నర్సింహా



నవతెలంగాణ - ఎల్బీనగర్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగామ నరసింహ కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం నరసింహ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చినందుకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు, రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మెన్ నగరగారి ప్రీతంకు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి , మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి , మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకూ న్యాయం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకువెళ్లి ప్రజా ప్రభుత్వంలో ప్రతిపక్షానికి స్థానం లేకుండా చేస్తానని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీతో ఎస్సీలకు మంచి పదవులు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్, ఒత్తుల రఘుపతి, సిహెచ్ యాదయ్య,ఆవుల యాదయ్య, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, నాయక్,బొక్క భూపాల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,రాజు నాయక్,సేవ్యా నాయక్, చేపంగి ప్రవీణ్, లాజర్, నర్సింహా నాయక్ అర్జున్ నాయక్, రాజు గొల్లూరి, నడికుడ శివ, బాల్రాజ్,వెంకటేష్,ఆవుల రఘుపతి, ప్రసాద్, చంద్రు నాయక్, ప్రకాష్ నాయక్,మహేష్,కడల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-హయత్ నగర్

చంద్రపురి కాలనీలో ఓపెన్ జిమ్‌ను కాలనీ వాసులతో కలిసి సోమవారం కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రూ.12:50లక్షల నిధులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ లో 10 ఓపెన్ జిమ్ లు తీసుకురావడం జరిగిందన్నారు. వాటిలో మూడు చోట్ల ఇబ్బందులు ఎదురయ్యాయని చెప్పారు. 25 సంవత్సరాలనుండి డెడ్ ఏండ్లో వాటర్ సమస్యను 4:50 లక్షల రూపాయలతో క్లియర్ చేసామని,టెంట్ హౌస్ దగ్గర ఉన్నటువంటి సీసీ రోడ్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని 5 నెలలు శ్రమించి జీహెచ్ ఎంసీ నిధులు దాదాపు 1 కోటి 52లక్షలతో పూర్తి చేసామని తెలిపారు. చంద్రపురి కాలనీతో దాదాపు 25సంవత్సరాల నుండి ప్రత్యేక అనుబంధం ఉన్నదని ఎల్లవేళలా అందుబాటులో ఉండి కాలనీ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు.

గో ఆధారిత విక్రయ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ -చంపాపేట్

ధర్మరక్షణలో గోసేవ అతి ముఖ్యమైనదని, గో ఆధారిత ఉత్పత్తులను ఆదరించవలసిన అవసరం ఉన్నదని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం జి జి జి (గోబర్, గోమూత్ర, గోదుగ్ధ్) గో ఆధారిత మొదటి విక్రయ కేంద్రాన్ని హైదరాబాద్ లో సైదాబాద్ డివిజన్ లోని వి.కే డాగే నగర్ లో కార్పొరేటర్ అరుణ రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెన్నై నుండి వచ్చిన శంతన్ కుమార్ జెన, కేంద్రం నిర్వాహకులు శ్యామ్ సుందర్ సికారియా, సురేష్ బాబు, అనూప్ తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో బోరు వేయించిన చిలుక



నవతెలంగాణ - దిల్ సుఖ్ నగర్

యువజన కాంగ్రెస్ నేత, ప్రజా సేవకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి సొంత నిధులతో బోరు వేయించారు. ఆర్కేపురం డివిజన్ హరిపురం కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని కాలనీవాసులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన మధుర ఉపేందర్ రెడ్డి సోమవారం కాలనీలో బోరు వేయించారు. హరిపురి కాలనీ మహిళా భవనంలో నీటి సరఫరా కోసం సొంత నిధులతో ముందుకు వచ్చిన చిలుక మధుర ఉపేందర్ రెడ్డికి కాలనీ వాసులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఆర్కేపురం డివిజన్ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తానని భరోసా ఇచ్చారు. మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్ రెడ్డిల సహకారంతో తను చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, కాలనీ వాసులు నోముల మురళీ, శ్రీనివాస్ రావు, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ గుప్త, యాదిరెడ్డి, వేమారెడ్డి, అనిల్, శేఖర్ ముదిరాజ్, సురేందర్, వంశీ, మహిళా అధ్యక్షురాలు సుకన్య, వాణి, లక్ష్మి, సుజాత రెడ్డి, హేమ రెడ్డి, అనిత, పద్మజ, వనిజలు పాల్గొన్నారు.

'మాదిగ జాతిని అవమానపర్చిన సీఎం'



నవతెలంగాణ-హయత్ నగర్

తెలంగాణ రాష్ట్రం నుంచి అవార్డ్స్ కోసం కేంద్రానికి కేవలం 5గురిని మాత్రమే సిఫారసు చేశారని.. అందులో మాదిగ జాతి ముద్దు బిడ్డ మంద కృష్ణ మాదిగ కు పద్మ శ్రీ రావడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీర్ణించుకోలేక పోతున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ అన్నారు. ఏ ముఖ్యమంత్రి కూడా కేంద్రం ఇచ్చే పురస్కారాలపై ఎప్పుడు చర్చ పెట్టలేదని, మాదిగ జాతిని అవమానించారని, రాష్ట్ర ప్రభుత్వం ఆ ఐదు మంది పేర్లలో మందకృష్ణ మాదిగ పేరు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల జాతులలో మా జాతిపై ఎందుకంత కక్ష పెట్టుకున్నారని మండిపడ్డారు.

కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా



- శ్రీసాయినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు రమేష్

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ 22వ వార్డు పరిధిలోని శ్రీసాయినగర్ కాలనీ అభివృద్ధి కి తనవంతు కృషి చేస్తానని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కామిశెట్టి రమేష్ అన్నారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా కామిశెట్టి రమేష్ ఏకగ్రీవంగా పాధ్యక్షుడిగా మునగపాటి మురళి, జనరల్ సెక్రటరీగా తన్నీరు నాగేశ్వరరావు, కోశాధికారిగా కోట్ల కీర్తి చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శిగా కె.కేశవులు, జాయింట్ సెక్రటరీలుగా కె.ప్రవీణ్‌కుమార్, బి.వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎం.సంతోష్, టి.శివసాయి, గౌరవ లహాదారులుగా యారసురేష్‌రెడ్డి, ఎస్.రవీంద్రకుమార్, ఎ.రాములు, నవీన్‌రెడ్డి, రామాంజనేయులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కామిశెట్టి రమేష్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానిక కాంగ్రెస్ నాయకుల సహాయంతో దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా వి.భరత్, మహిళా అధ్యక్షురాలిగా ఎస్.ప్రభావతి, ఉపాధ్యక్షులుగా నవీన్‌రెడ్డి, జి.శ్రీశైలం, జనరల్ సెక్రటరీగా ఎం.రాంప్రకాశ్, కార్యదర్శులుగా ఎం.సాయి, బి.దీక్షిత్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా టి.శివసాయి, జి.గణేష్, లింగయ్య, ఎ.నరహరిరెడ్డిలు ఎన్నికయ్యారు.

ఆలయంలో షెడ్డు ప్రారంభించిన ఈవో లావణ్య



నవతెలంగాణ- చంపాపేట్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన ప్రాంగణంలో నవగ్రహ మంటపం నుండి దుర్గామాత ఆలయం వరకు భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో చేపట్టిన టీన్ షెడ్డును సోమవారం ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఎన్ లావణ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాతలు రాజులపాటి శ్రీనివాస్ ఇంజనీరియన్ ఇన్నా,దంటపల్లి వెంకట్ రెడ్డి, ఉష గుజ్జ జైవీర్ రెడ్డి వాణి, బొల్లంపల్లి విశాల మనోహర్, పానెం శ్రీనివాస్ గౌడ్, కృష్ణవేణి, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్,శ్రీలత గోపు క్రిష్ణ ప్రదీప్,నివేదిత తదితరులు పాల్గొన్నారు.

ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలి



- ఏకీకృత పెన్షన్ విధానంలో చేరొద్దు : పీఆర్‌టీయూ టీఎస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం సీపీఎస్‌కు బదులు ఇటీవల ప్రవేశపెట్టిన యూపీఎస్‌ను వ్యతిరేకిస్తూ.. తెలంగాణ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆ సంఘం హైదరాబాద్ జిల్లా విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ జిల్లాలోని ఖైరతాబాద్, షేక్‌పేట్, గోల్కొండ, ఆసిఫ్‌నగర్, నాంపల్లి, ముషీరాబాద్, సికింద్రాబాద్, మారేడుపల్లి, సైదాబాద్, బండ్లగూడ, చార్మినార్ బహదూర్‌పూర మండలాలలో తహసీల్దారులకు వినతి పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా పీఆర్‌టీయూటీఎస్ ఖైరతాబాద్ మండల శాఖ పక్షాన ఆ మండలం తహసీల్దార్ నయీమొద్దిన్‌కి భోజన విరామ సమయంలో పీఆర్‌టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మధు సూధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఐఎస్ఎస్ఆర్ శ్రీనివాసన్, ఖైరతాబాద్ మండల అధ్యక్షులు ఎం.చంద్రరావు, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.సురేందర్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షురాలు దుర్గాదేవి, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం వీరకుమారీ కార్యదర్శులు రాజు, రాముడు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సీపీఎస్‌కు బదులుగా ఇటీవల ప్రవేశపెట్టిన ఏకీకృత పెన్షన్ విధానాన్ని(యూపీఎస్) వ్యతిరేకిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఈ యూపీఎస్‌లో చేరొద్దని, ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని(ఓపీఎస్) అమలు చేయాలని కోరారు.

'విద్యా జ్యోతి'లో సెమినార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

"మొదటి ప్రయత్నం లో సివిల్స్ సాధించడం ఎలా" అనే సెమినార్ ను అజీజ్ నగర్‌లోని విద్యా జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎక్స్‌ప్లోరా మీడియా, జీ మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో, 21వసెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో సోమవారం నిర్వహించారు. 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మెన్ పీ. కష్ణ ప్రదీప్, మాట్లాడుతూ శివ గురు ప్రభాకరన్ అనే ఐఏఎస్ ఆర్థిక ఇబ్బందులను ఎలా అధిగమించి, ఇంజినీరింగ్ పూర్తిచేసి నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్ పరీక్షలో విజయాన్ని సాధించిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రజా సేవకు అంకితమైన ఆయన తన గ్రామంలో వారానికి రెండు రోజుల పాటు వైద్య సమస్యలను పరిష్కరించడానికి సేవ చేస్తానని శపథం చేశారని చెప్పారు. ఈ లక్ష్యాన్ని నెరవేర్చడానికి 2021లో ఒక డాక్టర్‌ను వివాహం చేసుకున్నారని.. ఐఏఎస్ అధికారిగా ఉన్న అధికారాలు, బాధ్యతల ప్రాముఖ్యతను ప్రదీప్ వివరిం చారు. విద్యార్థులు ఇలాంటి స్ఫూర్తిదాయకమైన, ప్రభావవంతమైన కెరీర్‌లను సాధించాలని ఉత్సాహపరిచారు. అకాడమీ చీఫ్ మెంటర్ డాక్టర్ భవాని శంకర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 20 యూపీఎస్సీ ర్యాంకులు సాధించడం తమ లక్ష్యమని చెప్పారు. విద్యార్థులు సోషల్ మీడియాను సరైన విధంగా ఉపయోగించి యూపీఎస్సీ కోసం ప్రిపేర్ కావాలన్నారు. యూపీఎస్సీ పరీక్షలో తరచుగా అడిగే ప్రశ్నలపై పీపీటీతో వివరించారు. సెమినార్‌లో అకాడమీ నిపుణులు రూపొందించిన ప్రత్యేక పుస్తకాలను ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆర్. వెంకటాచలం (సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్), డాక్టర్ ప్రవీణ్ (ప్లేస్మెంట్ ఆఫీసర్), డాక్టర్ స్రుజనా (కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్), గిరి ప్రకాష్ (ఎక్స్‌ప్లోరా మీడియా, జీ5 మీడియా గ్రూప్ డైరెక్టర్), గణేష్ (ఎడిటర్), మహేష్ (మేనేజర్) హాజరయ్యారు.

శరణార్థుల ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభం



నవతెలంగాణ- సిటీబ్యూరో

'7 డికేడ్స్: ఎ సైలెంట్ రెఫ్యూజీ క్రైసిస్' ఫొటో ఎగ్జిబిషన్ ను ఓల్డ్ స్కూల్ బృందావనం హోస్ట్ చేసింది. ఏడు శతాబ్దాలుగా దేశవ్యాప్తంగా ఉన్న శరణార్థుల జీవితాలను కండ్లకు కట్టినట్లు చూపించే ఫొటోలు ఈ ఎగ్జిబిషన్ లో దర్శనమిచ్చాయి. ఈ ఫొటోలన్నీ ప్రఖ్యాత మానవ హక్కుల న్యాయవాది, ఫొటోగ్రాఫర్ కిరణ్ చుక్కపల్లి క్యురేట్ చేసి, కెమెరాలో బంధించినవి. ఏడు శతాబ్దాలుగా శరణార్థుల జీవితాల్లోని సమస్యలను ఈ ఎగ్జిబిషన్ హైలైట్ చేస్తోంది. హైదరాబాద్ పద్మాలయ స్టూడియోకు ఎదురుగా ఉన్న ఓల్డ్ స్కూల్ బృందావనంలోని ఈ ఎగ్జిబిషన్ భారతదేశం అంతటా ఉన్న శరణార్థుల జీవితాల్లోని సంక్షోభం, సంఘర్షణలు, సామాజిక-రాజకీయ పరిణామాలు వారి మనుగడపై చూపిన ప్రభావాన్ని నగవాసులకు ప్రదర్శిస్తోంది. ఎగ్జిబిషన్‌లోని ప్రతి చిత్రం గుండెల్ని తడిపే భావోద్వేగాన్ని కలిగిస్తుంది. శరణార్థ కుటుంబాల పోరాటాలు, విజయాలు ప్రతి మనసును హత్తుకుంటాయి. అలాగే ఈ ఈవెంట్‌కు మరో కోణం ఉంది. అదే 'స్టేట్‌లెస్' అనే ప్రత్యేకమైన దుస్తుల ప్రదర్శన. ఇందులో శరణార్థి శిబిరాల్లోని మహిళలు రూపొందించిన వస్త్రాలు ఉన్నాయి. ఇలా కిరణ్ చుక్కపల్లి తీసుకున్న ఈ చొరవ మహిళా సాధికారతకూ తోడ్పడింది. మహిళల సృజనాత్మకత, స్థితిస్థాపకతకు నిదర్శనంగా నిలిచింది. గాయని స్మిత, టాలీవుడ్ నటులు నాని, డాక్టర్ రవి ప్రకాశ్, ఫిల్మ్ డైరెక్టర్ దేవ కట్టా, సినిమాటోగ్రాఫర్ చోటా కె నాయుడుతో పాటు ఎంతోమంది హాజరై ఫొటోలను సందర్శించారు.

ఒకే వాహనానికి మూడు నెంబర్ ప్లేట్లు

- తనిఖీల్లో వాహనం పట్టివేత
- సీజ్ చేసిన ఉప్పల్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ఒకే వాహనానికి మూడు నెంబర్లను ఏర్పాటు చేసి యథేచ్ఛగా తిరుగుతున్న వాహనాన్ని ఉప్పల్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి సీజ్ చేశారు. సోమవారం ఎంవీఐ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో ఓ వాహనం ఉత్తరప్రదేశ్ నుంచి తెలంగాణ వస్తుండగా నాగోల్ వద్ద చేపట్టిన తనిఖీలలో పట్టుబడింది. ఆ వాహనం ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పేరిట 3 నెంబర్ ప్లేట్లు ఒకదాని పై ఒకటి ఏర్పాటు చేసుకున్నట్లు గుర్తించారు.

మల్లాపూర్ కురుమ సంఘం అధ్యక్షుడిగా చిగుళ్ల శ్రీనివాస్



నవతెలంగాణ - చర్లపల్లి

మల్లాపూర్ కురుమ సంఘం అధ్యక్షుడిగా చిగుళ్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కురుమ సంఘం ఎన్నిక కార్యక్రమాన్ని సుర్ణం రాజేష్, బెల్లం గట్టయ్య, బెల్లం బక్కయ్య కంది రాములు, నాగ మల్లేష్ కొమురయ్య, రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మల్లాపూర్ కురుమ సంఘం అధ్యక్షుడిగా చిగుళ్ల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ..కురుమ సంఘాన్ని అందరి సహకారంతో బలోపేతం చేస్తానని తెలిపారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

విజేతలకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-కాప్రా

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీమేధా హై స్కూల్‌లో 8,9 తరగతి విద్యార్థులకు రాజ్యాంగం విశిష్టతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం శ్రీమేధా విద్యాలయ హై స్కూల్‌లో బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచడానికి స్ఫూర్తి గ్రూపు బాగా పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం అభినందనీయం అన్నారు.స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఎల్లప్పుడూ ప్రశ్నించే దృక్పథం అలవాటు చేసుకో వాలన్నారు. ప్రతి ఒక్కరూ అనుకరణను పాటించకుండా శాస్త్రీయ దృక్పథంతో జీవించాలని కోరారు. వ్యాసరచన పోటీలలో విజేతలకు శారద, జి.శివరామకృష్ణ, గొడుగు యాదగిరిరావు బహుమతులు అందజేశారు. ఎనిమిదో తరగతిలో మొదటి ప్రైజ్ మానస, రెండో ప్రైజ్ నవదీప్, మూడో ప్రైజ్ సుదీక్ష సాధించారు. తొమ్మిదో తరగతిలో మొదటి ప్రైజ్ జ్ఞాన ప్రసూన, రెండో ప్రైజ్ అజామత్, మూడో ప్రైజు హసాన్ సాధించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు స్ఫూర్తి గ్రూపు బాధ్యులు భాగస్వామ్యం అయ్యారు.

కల్చరల్ ప్రోగ్రాం స్టేజీని ప్రారంభించిన బండారి



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డలో జై జవాన్ కాలనీలో మాజీ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్చర్ స్టేజిని స్థానిక కార్పొరేటర్ శిరీషాసోమ శేఖర్ రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సైనికులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, జై జవాన్ కాలనీ అధ్యక్షుడు తిరుమలయ్య, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కరీం, సహాయ కార్యదర్శి జీఎస్ఎస్ రావు కోశాధికారి రాజు, సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడ మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపల్ పాలకవర్గం సభ్యుల పదవీకాలం ఐదేండ్లు పూర్తికావడంతో మున్సిపల్ కమిషనర్ నాగమణి ఆధ్వర్యంలో వారిని శాలువాలతో సన్మానించారు. దమ్మాయిగూడలోని తిరుమల గార్డెన్‌లో మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి పాలకవర్గం అందించిన కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ బాల మురళి, మేనేజర్ వెంకటేశం, మాజీ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు నాను నాయక్, నాగయిపల్లి సుజాత, కొత్త హేమలత, మంగళ్‌పూరి వెంకటేష్, కొత్త సురేఖ, వరగంటి వెంకటేష్, సంపన్ బోల్ స్వప్న, గోగుల సరిత, గురువెల్లి వెంకటరమణ, పాండాల అనురాధ, వసుపతి రమేష్ గౌడ్, మాదిరెడ్డి నరసింహారెడ్డి, మోర మౌనిక, రామారం శ్రీహరి గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు, వహిదా బేగం, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

దోమల సమస్యను పరిష్కరించాలి



- అర్హులందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి
- మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

దోమల సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. సోమవారం మల్కాజిగిరిలోని జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. దోమల సమస్యను పరిష్కరించి, అర్హులందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక మందికి ఉచిత కరెంటు, గ్యాస్ రావడం లేదన్నారు. ఇండ్ల సర్వే పూర్తయిన వారికి వెంటనే ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవి, మధు, నరేష్, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపల్ రేషన్ జాబితాలో కోతలు

- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించాలి
- నాగారం మున్సిపల్ మాజీ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్ పరిధిలో రేషన్ కార్డుల జాబితాలో కోతలు విధించడం సరికాదని, అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలని నాగారం మున్సిపల్ మాజీ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. 600 మంది రేషన్‌కార్డులకు ఎంపిక అయితే ఇంటింటి సర్వే అనంతరం 253 మందికి మాత్రమే అర్హత ఉందని అధికారులు ప్రకటించడం సమంజసం కాదన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. వందల కుటుంబాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నాయన్నారు. ప్రభుత్వ తీరుపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించి ప్రజలను ఆదుకోవాలని అన్నారు. కాగా రేషన్ కార్డుల ద్వారా ఆరోగ్యశ్రీ, విద్యుత్ బిల్ మాఫీ, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు. కానీ పేదల ఆశలు నెరవేరడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పీర్జాదిగూడలో ఐదేండ్ల ఆదర్శ పాలన

- సభ్యులందరి సహకారంతో సమగ్రాభివృద్ధి
- ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు
- తొలి మేయర్ జక్క వెంకట్ రెడ్డి
- పాలక మండలి సభ్యులను సన్మానించిన కమిషనర్ త్రిలేశ్వర్ రావు



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్‌గా భవిష్యత్ తరాలకు ఆదర్శ పాలన అందించామని జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో తొలి మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొ ఆప్షన్ సభ్యులు నాజియా జావీద్ ఖాన్‌లను కమిషనర్ త్రిలేశ్వర్ రావు శాలువాతో సన్మానించి జ్ఞాపికలను బహూకరించారు. అనంతరం జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాతో పాటు రాష్ట్రంలో పీర్జాదిగూడ నగర పాలక సంస్థకు ప్రత్యేక స్థానం ఉండేలా బాధ్యతలు స్వీకరించిన నాడు రాజ్యాంగంపై చేసిన ప్రమాణం మేరకు నిజాయతీగా.. అవినీతికి ఆస్కారం లేకుండా సభ్యులందరి సహకారంతో పాలన చేశామన్నారు. పదవి చేపట్టిన మొదటి సంవత్సరంలో కోవిడ్ మహమ్మారి వ్యాపించడంతో నగర ప్రజలకు అండగా నిలిచి రెండు పర్యాయాలు కోవిడ్ ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి భరోసా కల్పించామన్నారు. నగరంలో ఎన్నడూ లేనివిధంగా వరదలు ముంచెత్తడంతో అనేక కాలానీలు నీట మునిగిన సందర్భంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్లకు ఎస్ఎన్డీపీ ద్వారా రూ.110 కోట్లను మంజూరు చేశామని తెలిపారు. పీర్జాదిగూడ కమాన్ నుండి పర్వాతాపూర్ వరకు 4లైన్ల రోడ్డు విస్తరణకు హెచ్ఎండీఏ ద్వారా సుమారు రూ.26 కోట్ల నిధులను సమకూర్చుకొని నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు. సుమారు రూ13.5కోట్లతో పీర్జాదిగూడ చెరువును మినీ ట్యాంక్ బండ్ మాదిరి అభివృద్ధి చేయడం ద్వారా నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. నగరవాసుల దాహార్తిని తీర్చడానికి గతంలో నిర్మించిన 40 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకులు, రిజర్వాయర్లకు అదనంగా సుమారు 90 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన నూతన రిజర్వాయర్లు, మంచి నీటి సరఫరాకు నూతన పైప్‌లైన్ నిర్మాణం చేపట్టడంతో భవిష్యత్‌లో నీటి సమస్యకు పరిష్కారం లభించునుందని తెలిపారు. పేద, మధ్యతరగతి మహిళలు, నిరుద్యోగ యువతీయువకుల కోసం సెట్విన్ సెంటర్ ఏర్పాటుతో నైపుణ్య శిక్షణ పొంది మెరుగైన ఉద్యోగం, స్వయం ఉపాధి పొందుతున్నార న్నారు. రూ.7.5కోట్లతో సమీకృత శాకాహా ర, మాంసాహార మార్కెట్, స్వచ్ఛ పీర్జాదిగూడ నిర్మాణంలో భాగంగా ఐటీసీ సహకారంతో (WoW) కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.4.5 కోట్లతో సమీకృత వ్యర్థాల శుద్ధీకరణ పార్క్‌ను అభివృద్ధి చేసి తడి, పొడి, హానికారక చెత్తను వేరుచేసి సంపద సృష్టించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా సమీకృత హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల వైకుంఠధామం అభివృద్ధి చేసి ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిపామన్నారు. పార్కుల అభివృద్ధి, సీసీ రోడ్లు, భూగర్భ డ్రయినేజీ, మంచి నీటి సరఫరా, వీధి దీపాలు, సీసీ కెమెరాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, వీధికుక్కల నియంత్రణ కోసం అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ వంటి మెరుగైన మౌలిక సదుపాయలు కల్పించామని చెప్పారు. ప్రభుత్వం అందించిన ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ నగర పాలక సంస్థగా అవార్డులు దక్కించుకోవడం ఆనందాన్ని కలిగించిందన్నారు. భవిష్యత్ తరాల పాలకులు ఆదర్శంగా ఉండాలనే సంకల్పంతో ఐదేండ్లు ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా.. సమన్వయంతో పాలన సాగించామన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, చామకూర మల్లారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో ప్రజలకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉంటామన్నారు.

జవహర్ నగర్ స్పెషల్ ఆఫీసర్‌గా సంధ్య

- మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ
- స్వాగతం పలికిన కమిషనర్ డాకు నాయక్



నవతెలంగాణ - జవహర్ నగర్

జవహర్ నగర్ స్పెషల్ ఆఫీసర్‌గా సంధ్య (జేడీఏంఏ) సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆమెకు కమిషనర్ డాకు నాయక్ స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారిణిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. జవహర్ నగర్ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని, నగరాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తానని అన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం : గూడూర్ శైలేష్‌రెడ్డి



నవతెలంగాణ - చర్లపల్లి

మనిషి అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమని జీఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గూడూరు శైలేష్ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మల్లాపూర్ డివిజన్‌లోని సూర్య నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, టిఫిన్ బాక్సులను అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నార్త్ అల్వాల్‌లోని సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-అల్వాల్

నార్త్ అల్వాల్‌లోని పలు సమస్యలను పరిష్కరించాలని నార్త్ అల్వాల్ అసోసియేషన్స్ (నాసా) ప్రతినిధులు అల్వాల్ డివిజనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి కి ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. నార్త్ అల్వాల్ పరిధిలోని 20 కాలనీల ప్రజల ప్రధాన సమస్యలను వినతి పత్రంలో పొందుపరిచారు.

ఐజీ స్టాచ్యూ అభివృద్ధి :
నార్త్ అల్వాల్‌లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్నందున ఐజీ స్టాచ్యూ సర్కిల్‌ను అభివృద్ధి చేయాలని కోరారు.

హైటెన్షన్ లైన్ రోడ్డును అభివృద్ధి :
వీబీఆర్ నుండి పంచశీల వరకు ఉన్న హైటెన్షన్ లైన్ రోడ్డును అభివృద్ధి చేయాలని, దీనివలన ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతాయని పేర్కొన్నారు.

లయోలా కాలేజ్ రోడ్డు విస్తరణ:
ఐజీ స్టాచ్యూ నుండి లయోలా కాలేజ్ వరకు ఉన్న రోడ్డును వెంటనే విస్తరించాలని వారు కోరారు. ఈ రోడ్డు ఇరుకుగా ఉండటం వల్ల తరచుగా ట్రాఫిక్ జామ్ అవుతోందని తెలిపారు.

రోడ్డు ఆక్రమణల తొలగింపు:
రోడ్లపై ఉన్న అక్రమ ఆక్రమణలను తొలగించాలని నాసా ప్రతినిధులు డీసీని కోరారు. ఈ ఆక్రమణల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ సమావేశంలో నాసా ప్రతినిధులు వి.మహేందర్ రెడ్డి, జి.మహేందర్ రెడ్డి, వి.భూపాల్ రెడ్డి, కె.నర్సింగరావు, ఐ.మల్లారెడ్డి, శ్రీనివాస్ రావు, బుచ్చిరెడ్డి, విట్టల్, ఇంద్రారెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రావు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

134వ డివిజన్ సమస్యలపై కార్పొరేటర్ శాంతి వినతి



నవతెలంగాణ-అల్వాల్

134వ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి పలువురు డివిజన్ ప్రతినిధులతో కలిసి డివిజన్‌లోని సమస్యలపై ప్రజావాణిలో డివిజనల్ కమిషనర్ (డీసీ) శ్రీనివాస్ రెడ్డిని వినతి పత్రం అందజేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంటింటికి సర్వే నిర్వహించి అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. డీసీ శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, అర్హులైన వారందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాదగిరి గౌడ్, శరణ్‌గిరి, ప్రేమ్ కుమార్, హనుమంతు ఇతర నాయకులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

కార్పొరేషన్ల పాలక వర్గాల పదవీ కాలం ముగియడంతో సోమవారం బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా ఎడీఎంఏ కార్యనిర్వాహక డైరెక్టర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ కమిషనర్, త్రిలేశ్వర్ రావు, బోడుప్పల్ కమిషనర్ జీ.రామలింగంలు ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రెడ్డికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాలక వర్గాల పదవీ కాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వంప్రత్యేక అధికారిగా నియమించిందని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఘనంగా పాలకవర్గం వీడ్కోలు సమావేశం



- మెమెంటోలతో కమిషనర్ డాకు నాయక్ సత్కారం
- ఎల్లప్పుడూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- మాజీ మేయర్ శాంతి, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

నవతెలంగాణ - జవహర్ నగర్

జవహర్ నగర్ పాలక వర్గం పదవీ కాలం ముగియడంతో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ డాకు నాయక్ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి శాలువాతో సన్మానించి, మెమెంటోలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజకీయంలో వీడ్కోలు అనేది పదవికే గాని సేవకు కాదన్నారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుండే నాయకులకు ప్రజల గుండెల్లో ఎప్పుడూ పదవి ఉన్నట్టే అన్నారు. సేవా దృక్పథం ఉన్న నాయకులకు విరమణ ఉండదని, మళ్ళీ ఎన్నికలు వచ్చే వరకు మీ డివిజన్‌లో బాధ్యతయుతంగా పని చేస్తామన్నారు. పదవి లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ ఐదేండ్లు అధికారాన్ని అప్పగించిన జవహర్ నగర్ ప్రజలకు రుణపడి ఉంటామని తెలిపారు.

కాలనీల్లోని సమస్యలను పరిష్కరించాలి



- చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు పద్మారెడ్డి
- సీసీఎస్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ - చర్లపల్లి


కాలనీలు, బస్తీలలో వీధి దీపాలు వెలగకపోవడంతో పోకిరీలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడంతో పాటు నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి అన్నారు. సోమవారం కాప్రా సర్కిల్ పరిధిలో కాలనీల్లోని సమస్యలను పరిష్కరించాలని సీసీఎస్ (చర్లపల్లి కాలనీల సమాఖ్య) ఆధ్వర్యంలో కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపల్లి పద్మారెడ్డి మాట్లాడుతూ మైకులు పెట్టి అంతా బాగుందని గొప్పలు చెప్పుకునే బల్దియా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి కాలనీవాసుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇంటింటి చెత్త సేకరణపై నియంత్రణ లేదన్నారు. రోడ్లకు మరమ్మతులు, వీధి కుక్కల నియంత్రణ చేపట్టాలని, మంచినీటి సరఫరా తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఉపాధ్యక్షులు మురళి పంతులు, మహేందర్ రెడ్డి, యావపురం రవి, కృష్ణ, శ్రీనివాస్ నాయక్, నరసింహారెడ్డి, తిరుమల్ రెడ్డి, కిషోర్, నరేష్, శ్రీనివాస్, వీరబ్రహ్మం, హరికిషోర్, రమణ, సుధాకర్, శివారెడ్డి, లక్ష్మీనారాయణ, రాజుగౌడ్, నరసింహ వంశరాజ్, కొండగళ్ల అశోక్, నారా నరసింహులు, బర్ల రామచంద్రారెడ్డి, మీనా, మహేశ్వరి, కాలనీల సంక్షేమ సంఘం సభ్యులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

మేడ్చల్ మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహా రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సర్వ సభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ అభివృద్ధి, మెంటెనెన్స్ పనులకు సంబంధించిన అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించింది తీర్మానించారు. అనంతరం మేడ్చల్ మున్సిపాలిటీ తొలి పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ కౌన్సిల్ సభ్యులందరికీ సన్మానం చేశారు. అనంతరం ఈటల మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపల్ ఏర్పాటు తర్వాత ఎన్నికైన మొదటి పాలక వర్గ సభ్యులు మేడ్చల్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ సభ్యులంతా ఎన్నిక కావాలని కాంక్షించారు. చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. తాను ఎల్లపుడు ప్రజలలో ఉండే నాయకురాలినని పదవి ఉన్నా లేకపోయినా ఎల్లప్పుడూ మేడ్చల్ పట్టణ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, కమిషనర్ బి.నాగిరెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



జవహర్ నగర్ పాలక వర్గం పదవి కాలం ముగియడంతో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో 12 వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ ను మున్సిపల్ కమిషనర్ దాకు నాయక్ శాలువాతో సన్మానించి, మెమెంటోతో వీడ్కోలు పలికారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పదవి లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అయిదు సంవత్సరాలు అధికారాన్ని అప్పగించిన డివిజన్ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. నవతెలంగాణ - జవహర్

జీఎంపీఎస్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

గొల్ల కురుమలు ఆర్థికంగా, విద్యావంతులుగా ఎదగాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి (జేడీ) డాక్టర్ సుధాకర్, లీడ్ డైరెక్టర్ మేనేజర్ శివప్రసాద్, ఏడీ డాక్టర్ జి.ప్రభు రాజు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) 2025 నూతన సంవత్సర డైరీని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల కుమార్, ఎక్కలదేవి కొమురయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలను విస్మరించకుండా ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. గొల్ల కురుమలు ఉద్యోగ వ్యాపార రంగాలతోపాటు రాజకీయంగా కూడా చాలా వెనుకబడి ఉన్నారనీ, రానున్న రోజుల్లో అన్ని రంగాలతో పాటు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి భావన వెంకటేష్, బోదారి నరసింహ, ఎర్రోళ్ల అశోక్, తరీ మల్లేష్, చీర గోపాల్, పొనిగంటి అశోక్, మంచ ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
మంగళవారం | జనవరి 28, 2025 | www.navatelangana.com

సాయినాథ్ పదవీ బాధ్యతలు స్వీకరణ



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ ప్రభుత్వంలో ఇటీవల వరకు మున్సిపాలిటీల పాలకమండలి గడువు పూర్తయిన నేపథ్యంలో.. మున్సిపాలిటీలకు కొత్తగా స్పెషల్ ఆఫీసర్‌ల నియామకం జరిగింది. అందులో భాగంగా దుండిగల్ మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్‌గా వి.సాయినాథ్, డీప్యూటీ డైరెక్టర్(సీడీఎంఏ) ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ స్పెషలాఫీసర్‌గా వి. సాయినాథ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. దుండిగల్, మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ రావు, స్పెషల్ ఆఫీసర్‌ని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మయ్య, రెవిన్యూ ఆఫీసర్ ప్రభాకర్,

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో నివసించే జి.దేవరాజ్ (61) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. డివిజి ట్రస్ట్ ద్వారా రూ.5000 ఆర్థిక సహాయం అందించారు. ఆయన అరుణ, సాయి, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత..



- అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తే సహించేది లేదు : కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, జిల్లా కలెక్టర్ శ్రీ గౌతమ్ పోట్రుని సోమవారం కలిశారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అధికారులు అవకతవకలు చేశారు. మళ్లీ పునరావృతం కాకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం కావున అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందాలన్నారు. అధికారులు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తే సహించబోమన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు పూర్తిస్థాయిలో అర్హులైన వారికి గుర్తించాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ రాము గౌడ్, యాదిరెడ్డి, ముత్యం రెడ్డి, జీమ్మీ దేవేందర్, మల్లేష్ యాదవ్, పరశురాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నియోజకవర్గంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పంపిణీ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆస్పత్రిలో చేరిన తలారి సంపత్‌కు రూ.13,500, తాడుపర్తి శంకర్‌కు రూ.60,000, వణుకూరు జ్యోతికి రూ.30,000, వి.సత్యవతికి రూ.60,000, సిహెచ్ నరసింహారెడ్డికి రూ.50,000, రంగయ్యకు రూ.60,000, నారెడ్డి నరేందర్ రెడ్డికి రూ. 27,500 చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా చాలా లబ్ది చేకూరుతుందన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు అండగా... ఈ ప్రజా పాలన ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, చాంద్ భాషా, సూర రవీందర్ గౌడ్, ప్రభు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు



- ఫిబ్రవరి 3-22 వరకు ప్రాక్టికల్స్
- అవసరమైన ఏర్పాట్లు చేయాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మార్చి 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 3 నుంచి 22వ తేదీ వరకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఇంటర్ పరీక్షల్లో మొత్తం 1,26,423 విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు తెలిపారు. మార్చి 5 నుంచి 25వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు జిల్లా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో ముందస్తు ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సోమవారం తన ఛాంబర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల వసతులు సమకూర్చి విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చూడాలనీ, ఇప్పటి నుంచే పరీక్ష కేంద్రాలకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ వారి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు థియరీ, ఎథిక్స్, ఎన్విరాన్మెంటల్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ప్రాక్టికల్స్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 22వ తేదీ వరకు రెండు, మూడు సెషన్లలో జరుగుతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జనరల్, ప్రాక్టికల్స్, ఒకేషనల్ కోర్సులకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను జిల్లాలో ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగం నుంచి 62829 మంది, ఒకేషనల్ కోర్సులో 1,278 మందితో కలిపి మొత్తం 64,107 మంది పరీక్షలు రాయనున్నట్టు తెలిపారు. ద్వితీయ సంవత్సరం జనరల్‌లో 61,286 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1,030 మందితో కలిపి మొత్తం 62,316 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. జనరల్ విభాగానికి మొత్తం 1,24, 115 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో మొత్తం 2,308 మందితో కలిపి మొత్తంగా 1,26,423 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు తెలిపారు. ఈ పరీక్షలకు గాను జిల్లా వ్యాప్తంగా 150 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పరీక్షలు నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్‌శాఖ అధికారులను, పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల నుంచి జవాబు పత్రాలను పగడ్బందీగా తీసుకువెళ్లేందుకు పోస్టల్‌శాఖ సహకరించాలని కోరారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.కిషన్, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

త్వరగా దరఖాస్తులను పరిశీలించాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు
- ప్రజావాణికి 90 ఫిర్యాదులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

దరఖాస్తులను సంబంధిత అధికారులు త్వరగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డీఆర్‌ఓ హరిప్రియతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణికి 90 ఫిర్యాదులు అందాయన్నారు. వివిధ శాఖల్లో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనివ్వాలనీ, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా పరిశీలిస్తూ, సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, డీఆర్డీఓ సాంబశివరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల విలువలను కాపాడండి..



- తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జర్నలిస్టుల విలువలు దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్న వారి పట్ల చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధి బృందం మండల తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం కేపీహెచ్‌బీ కాలనీలోని మండల తహసిల్దార్ స్వామి నాయక్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ బోర్లు వేసే దగ్గర కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. జర్నలిస్టుల పేరుతో సామాన్యులను బెదిరించడమే కాకుండా ఉన్నతాధికారులకు కూడా ఫోన్‌లు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు తెలిసింది. ఇది సరైన చర్యలు కావనివారు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పేరు చెప్పుకొని బెదిరింపులకు పాల్పడుతున్న వారికి కొందరు రెవెన్యూ సిబ్బంది కూడా వత్తాసు పలుకుతున్నారని ఫిర్యాదు చేశారు. సామాన్యులను ఇబ్బందుల గురిచేయడంలో జర్నలిస్టుల ముసుగులో ఉన్నవారికి వత్తాసు పలుకుతున్న రెవిన్యూ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నానాటికి దిగజారిపోతున్న జర్నలిస్టుల విలువలను కాపాడటంలో మండల మేజిస్ట్రేట్‌గా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అడ్డదిడ్డంగా ఫోన్‌లు చేస్తూ.. ఇబ్బందుల గురి చేస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ స్వామి నాయక్ జర్నలిస్టుల సంఘాలు తీసుకుని నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నటువంటి తమ సిబ్బంది పై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, సంఘం రాష్ట్ర నాయకులు దయసాగర్, నిమ్మల శ్రీనివాస్, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎంఏ.కరీం, జర్నలిస్టుల సంఘం నాయకులు లక్ష్మణ్, దామోదర్ రెడ్డి, మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సికింద్రాబాద్ ఏ సర్కిల్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (2025)క్యాలెండర్, డైరీ బాలానగర్ సామ్రాట్ హెూటల్ (టీఈసీడబ్ల్యూఏ)రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సంబంధిత కాంట్రాక్టర్ల బృందంతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్ష సికింద్రాబాద్ సర్కిల్ (ఏ) గ్రేడ్ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాజా సలావుద్దీన్ సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఈసీడబ్ల్యూఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దూనూరి వెంకటేష్, రాష్ట్ర కోశాధికారి రంగారెడ్డి జిల్లా కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తు నాగయ్య, ఉపాధ్యక్షులు జీవన్ రెడ్డి, సలహాదారులు ఆకుల సత్యం, సికింద్రాబాద్ సర్కిల్ కార్యదర్శి అశోక్, శ్రీకాంత్, సదానందం, గీత, ఇతర రాష్ట్ర సర్కిళ్ల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టర్లు తమ సమస్యలను రాష్ట్ర కమిటీకి వివరించారు.రాష్ట్ర కమిటీ ప్రతినిధులు సానుకూలంగా స్పందించి.. తగు నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రజలకు సేవ చేయాలి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పదవితో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇటీవల పదవీకాలం పూర్తి చేసుకున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేని కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనకు పదవులు అడ్డుకావని, పదవులతో సంబంధం లేకుండా నాయకులు ప్రజల్లో తిరిగినప్పుడే రాజకీయంగా భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం ఐదేండ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్‌లను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ అభివృద్ధికి ఎమ్మెల్యే వెచ్చించిన నిధులు, చేసిన సంక్షేమం గురించి కోనియాడారు. సహాయ, సహకారాలతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. పదవులు ఉన్నాలేకున్నా ప్రజల కోసమే పని చేస్తామని అన్నారు. తమ రాజకీయ గురువు అయిన ఎమ్మెల్యేకి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డీప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రజిత రవికాంత్, రవి కిరణ్, గాజుల సుజాత, ఆగం రాజు, కాసాని సుధాకర్ ముదిరాజ్, పైడి మాధవి,తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను తీర్చిదిద్దాం ..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 - జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్‌లో సుమారు రూ.72 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ... గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహా రెడ్డి, స్థానిక నాయకులు సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీం రాయ్, ఆటో బలరాం, ఎల్లా గౌడ్, మహబూబ్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



దుండిగల్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.డి.ఎస్ డాన్స్ స్టూడియోను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఉద్యోగమే పరమావధిగా కాకుండా నేటి యువత వ్యాపారాలు ఏర్పాటుచేసి స్వయంకృషితో ఎదగాలనుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నాయకులు శ్రీకర్ గుప్త, సాంబశివరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



శ్రీనిధి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో గల శ్రీ నిధి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాల నల్లపాటి వెంకటేశ్వర్లుతో కలిసి మొదట జ్యోతి ప్రజ్వలన చేశారు. చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించారు. అనంతరం హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు చిన్నతనం నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, అలాంటప్పుడే రానున్న రోజులలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని స్పష్టం చేశారు. విద్యతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు క్రీడలలో కూడా పాల్గొనేలా ప్రోత్సహించాలని, చిన్నారుల ప్రతిభను ముందే గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ వర్మ ,సతీష్ ,దొర అరుణ్ గఫ్ఫార్, రహీం తదితరులు పాల్గొన్నారు.

కట్టమైసమ్మ జాతరకు సహకరించాలి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో.. సోమవారం సూరారం కట్ట మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ని కలిసి జాతర విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కట్టమైస మ్మ దేవి చల్లని దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, ప్రతి యేడు అమ్మవారికి సేవ చేసేందుకు నాకు భాగ్యం కల్పిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు నా ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు వీరారెడ్డి, ప్రసాద్, మల్లేష్, దారం సాయి, కృష్ణారెడ్డి, ఈ. సురేష్, ఇంద్రసేన, సాయి గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై కార్పోరేటర్ పాదయాత్ర



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శాతవాహన కాలనీలో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై.. ఇరిగేషన్ విభాగం, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం, ఎంటామాలజీ విభాగం, జీహెచ్ఎంసీ స్ట్రీట్ లైట్ అధికారులతో, కాలనీ వాసులతో కలిసి కాలనీలో కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ లో పర్యటించి చెరువు వలన దోమల నివారణ కొరకు డ్రోన్‌ను తెప్పించి చెరువులో మందు చెల్లించి, ఆయిల్ సీడ్ బాల్స్‌ను చెరువులులో వేస్తామన్నారు. ప్రతి రెండు రోజులకు ఒకసారైనా ఫాగింగ్ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. డివిజన్‌లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయినను నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ.. కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు.. సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అన్నారు. మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్, సత్యనారాయణ, ఎంటామాలజీ నరసింహ వారి సిబ్బంది, స్ట్రీట్ లైట్ సుధాకర్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్

సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో టెక్నాలజీ అవేర్‌నెస్ మంత్ ..



నవతెలంగాణ-దుండిగల్

దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం టెక్నాలజీ అవేర్‌నెస్ మంత్ (టీఏఎం) నిర్వహించారు. ఈ ఆర్థిక విద్యా సంవత్సరానికి నెల రోజులపాటు ఈవెంట్‌లను నిర్వహించాల్సి ఉండగా.. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జి.చంద్ర శేఖర్ యాదవ్, ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్ డా.పి.సంతోష్ కుమార్, హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్నాలజీ అవేర్‌నెస్ అనేది విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడం నెల రోజుల పాటు వివిధ రంగాలలో విద్యార్థులు తమను తాము అప్‌గ్రేడ్ చేసుకోవడానికి ఈ వేదిక ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమం ఒక నెలపాటు ఉంటుందన్నారు. తమ యొక్క విద్యార్థులందరూ, వివిధ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఈ ఈవెంట్‌లలో పాల్గొంటున్నరన్నారు. గత 8 సంవత్సరాలలో విజయవంతమైన ఈవెంట్‌ల గురించి అవగాహన కల్పించారు. సాంకేతిక ప్రపంచంలో ఇటీవల ప్రవేశపెట్టిన కొన్ని కొత్త టెక్నాలజీలు యాప్‌లను ఈ సందర్భంగా వివారించారు. విద్యార్థులందరికీ వారి ప్రతిభను ప్రదర్శించడానికి ఇది ఉత్తమ పోర్ట్‌ఫోలియో అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్‌లు,హెచ్ ఓడిలు, నిర్వహణ సభ్యులు, విద్యార్థులు, విద్యార్థి ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

పద్మారావును పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఓయూ

ఇటీవల గుండె పోటుకు గురై చికిత్స పొంది కోలుకున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్‌ను సోమవారం మోండా మార్కెట్ లోని ఆయన నివాసంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడే కౌశిక్ రెడ్డి, పలువురు నాయకులు, జీహెచ్ఎంసీ అధికా రులు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఓయూలో గద్దర్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

ప్రజా యుద్ధనౌక గద్దర్ 77వ జయంతిని ఈనెల 30 మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఆర్ట్స్ కాలేజ్ రూమ్ నెంబర్ 57లో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. దానికి సంబంధించి జయంతి పోస్టర్‌ను ఓయూ ఆర్ట్స్ వద్ద ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు ఆవిష్కరించాయి. ఈ కార్యక్రమంలో డి.సునీల్ శెట్టి, రవీందర్ నాయక్, నరసింహ, దర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లిలో పలు శ్మశాన వాటికల్లో సమస్యలు పరిశీలించేందుకు సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పర్యటించారు. నరసింహపేట్ శ్మశాన వాటిక, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని పలు శ్మశాన వాటికలను పరిశీలించి ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి కార్పొరేటర్ తీసుకువెళ్లారు. శ్మశాన వాటికలో కొత్త బోర్లు, మంచి నీటి సదుపాయము, వాటర్ ట్యాంకులు, కాంపౌండ్ వాల్స్, స్ట్రీట్ లైట్లు, రోడ్లు, ఆర్చ్, బర్నింగ్ ఫ్లాట్ ఫామ్, టాయిలెట్స్ తదితర సమస్యలను ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ భాయ్ డివిజన్, సయ్యద్ ఎజాజ్ భాయ్, రాజు భాయ్, మేకల.కర్రె జంగయ్య, నర్సింగ్‌రావు, బాలరాజు, పిట్ల కదిరి, మట్టి శీను, రాజు గౌడ్, అశోక్, గుడి రాజు, సత్తన్న నాగేష్, శివ, అరుణ్, శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఎందుకు పరిష్కరించలేదో వివరించాలి

- జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 164 అర్జీలు
- జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడం పై దృష్టి సారించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. ఒక వేళ పరిష్కరించలేనట్టైతే అందుకు గల కారణాలను అర్జీదారులకు వివరించాలని సూచించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుంచి కమిషనర్ ఇలంబర్తి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డితో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ఆయా విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ సంభందించిన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను ఆయా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జాప్యం చేయరాదని తెలిపారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సమస్య పరిష్కరించగలిగినదైతే వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించ లేనట్టైతే కారణాలను అర్జీదారులకు వివరించాలని సూచించారు. ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 6 విన్నపాలు రాగా, సత్వర పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపించడం జరిగింది. జీహెచ్ఎంసీ



ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 73 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 41, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్ 8, హౌసింగ్ 4, ట్యాక్స్, ఫైనాన్స్, ల్యాండ్ అక్విజేషన్, వెటర్నరీ, యూబీడీ విభాగాలకు మూడు చొప్పున, ఎలక్ట్రికల్ 2, శానిటేషన్, హెల్త్, ఎస్టేట్స్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 91 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్‌లో 45, సికింద్రాబాద్ జోన్‌లో 16, శేరిలింగంపల్లి జోన్‌లో 17, చార్మినార్ జోన్‌లో 6, ఎల్బీనగర్ జోన్‌లో 7 అర్జీలు రాగా, ఖైరతాబాద్ జోన్‌లో ఎలాంటి అర్జీలు అందలేదు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, సుభద్ర దేవి, నళిని పద్మావతి, పంకజ, గీతా రాధిక, సత్యనారాయణ, అశోక్ సామ్రాట్, రఘు ప్రసాద్, యాదగిరి రావు, అలివేలు మంగతాయారు, సీసీపీ శ్రీనివాస్, సీ.ఇ కోటేశ్వరరావు, యూబీడీ డైరెక్టర్ వెంకటేశ్వర్, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, అడిషనల్ సీసీపీ ప్రదీప్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, విజిలెన్స్ డీఎస్పీ సుదర్శన్, జేసీ రెవెన్యూ మహేష్ కులకర్ణి, హౌసింగ్ ఈఈలు పీ.వీ రమణ, రాజేశ్వర్ రావు, ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ కంట్రోలర్ మూర్తి రాజు, డిప్యూటీ సీ.ఇ.ఓ పనస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ వ్యాపారమే వారి జీవనాధారం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- ఫుట్‌పాత్ వ్యాపారుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలి: ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

ఫుట్‌పాత్ వ్యాపారమే వారి జీవనాధారమని, వారిపట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులకు సూచించారు. సోమవారం పద్మారావునగర్‌లో ఫుట్‌పాత్ వ్యాపారులు, పార్క్ అభివృద్ధి కమిటీ, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్ల నుంచి ఫుట్‌పాత్‌లపై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని వివరించారు. స్పష్టమైన మార్గదర్శకాలు చేసి వాటి ప్రకారం వ్యాపారాలు చేసుకునే వెసులుబాటు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పలు కాలనీల ప్రజలు మాట్లాడుతూ.. రోడ్లపై ఇష్టానుసారంగా వ్యాపారాలు నిర్వహించుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తమ కాలనీలలోకి వెళ్ళే రోడ్లను సైతం ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా కాలనీలలో వాహనాలను సైతం అడ్డగోలుగా పార్కింగ్ చేస్తున్న కారణంగా రాకపోకలకు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఫుట్‌పాత్ వ్యాపారులకు త్వరలోనే ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందని, ట్రాఫిక్ పోలీసు అధికారులు నిర్దేశించిన ప్రాంతాలలో మాత్రమే వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఆదేశించారు. పద్మారావు పార్క్‌ను లక్షలాది రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ పార్క్‌కు వచ్చే వాకర్స్ సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని వివరించారు. పార్క్‌కు వచ్చే వారికి కూడా ఇబ్బందులు కల్పించకుండా చూసుకోవాలని ఫుట్‌పాత్ వ్యాపారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, డీసీ సమ్మయ్య, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, వాటర్ వర్క్స్ జీఎం వినోద్, హార్టికల్చర్ అధికారి గణేష్, పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, లక్ష్మీపతి, చక్రధర్ యాదవ్, పుశ్వంత్ రెడ్డి, మహేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, అంబులెన్స్ సురేష్, ప్రేమ్ కుమార్, ముక్కా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

లష్కర్ జిల్లా సాధన సమితికి వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-బేగంపేట్

పొట్ట కూటి కోసం రోడ్డు మీద వ్యాపారం చేసుకుంటు జీవనం సాగిస్తున్న తమ పట్ల ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు విచక్షణ రహితంగా వ్యవహరిస్తూ తమ వ్యాపారాలను తొలగిస్తున్నారని జాతియా వీధి వ్యాపారుల సమాఖ్య సికింద్రాబాద్ శాఖ అధ్యక్షులు జేమ్స్ జాన్ సోమవారం పద్మారావునగర్‌లో లష్కర్ జిల్లా సాధన సమితికి వినతిపత్రం అందజేశారు. మేము చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపల్సిందిగా కోరారు. సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాలలో దాదాపు లక్ష, 60వేల మంది చిరు వ్యాపారాలు రోడ్డు మీద వ్యాపారం కొనసాగిస్తూ తమ జీవనం కొనసాగిస్తున్నారని, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ట్రాఫిక్ పోలీసులు తమ పొట్ట కొడుతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. 2016 సంవత్సరంలో జీహెచ్ఎంసీ అధికారులు సర్వే నిర్వహించి గుర్తింపు కార్డ్‌లు కూడా జరిచేసారని అయన వివరించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రతి సర్కిల్‌లో టౌన్ వెండింగ్ కమిటీలు ఉన్నప్పటికీ వాటి సమావేశాలు నిర్వహించడం లేదని, అధికారులు ఏ మాత్రం సమాచారం లేకుండా తమ జీవనోపాదిని దెబ్బ తీస్తున్నారని, ఈ విషయంలో తమ పోరాటానికి లస్కర్ జిల్లా సాధన సమితి మద్దతు తెలపాలని అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్‌కు సమర్పించిన లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై రాష్ట్ర డీజీపీ జితేందర్, నగర పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్, జీహెచ్ఎంసీ కమీషనర్‌లకు స్వయంగా కలిసి సమస్య పరిష్కరించాలని కోరుతమని పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ విషయంలో సుప్రీం కోర్ట్ అదేశాల్ని సైతం పరిశీలన చేసి అవసరమైతే న్యాయ పోరాటం కూడా చేస్తామని వారికీ పవన్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ యాదవ్, శైలందర్, కృష్ణ ముదిరాజ్, అశోక్, ఏసురి మహేష్, పుశ్వంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ముక్క శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

పర్యావరణ పునరుద్ధరణకు స్వచ్ఛంద కార్యాచరణ



నవతెలంగాణ-ఓయూ

భూమి పర్యావరణ పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తూ, సరస్సు చుట్టుపక్కల శుభ్రపరిచే కార్యక్రమాన్ని ఎఎస్ఈజెడ్ (ఎ టూ జెడ్ సేవ్ ద ఎర్త్) విశ్వవిద్యాలయ విద్యార్థుల స్వచ్ఛంద సమూహం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సంజీవయ్య పార్క్ వద్ద ఉదయం 8:30 గంటలకు ప్రారంభమైంది. దాదాపు 200 ఎఎస్ఈజెడ్ సభ్యులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యమై సరస్సు చుట్టుపక్కల శుభ్రపరిచారు. కాలేజీ విద్యార్థుల సమూహం పర్యావరణ పరిరక్షణలో తమ బాధ్యతను చాటిచెప్పింది. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. "యువతగా మీరు చేపట్టిన ఈ పర్యావరణ కార్యాచరణ గొప్పది, మమ్మల్ని ఆహ్వానించినందుకు ధన్యవాదాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి మీకు అవసరమైన అన్ని విధాల సహాయం అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు కుమారుడు గ్లోబల్ ఫౌండేషన్ చైర్మెన్ పి.వి. ప్రభాకర్ రావు, జర్నలిస్టు యువత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జితేందర్ రావు, తెలంగాణ ఉన్నత విద్యా మండలిచైర్మెన్ వి. బాలకిష్ట రెడ్డి, రామ్‌గోపాల్‌పేట్ కార్పొరేటర్ సుచిత్ర పాల్గొన్నారు.

నిర్బంధాలతో ప్రజపాలన సాధ్యమా?



- సర్పంచుల బకాయిలు వెంటనే చెల్లించాలి
- తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జేఏసీ

నవతెలంగాణ-బంజారాహిల్స్

పార్టీలకు అతీతంగా ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గెలిచిన తమను ప్రజా పాలన ప్రభుత్వంలో అక్రమ అరెస్టు చేసి నిర్బంధించడం ప్రజాపాలన ఎలా అవుతుందో చెప్పాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జేఏసీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. సోమవారం సోమాజిగూడ ప్రెస్ కబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాదయ్య గౌడ్, నాగయ్యలు మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో మొదటి పౌరులుగా ఉన్న తమను అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడం ప్రజాపాలన ఎలా అవుతుందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని కోరారు. అప్పులు తెచ్చి వాటిని చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా సర్పంచ్‌ల గాధ ప్రభుత్వానికి పట్టదా.. ఇందిరాపార్క్ వద్ద తాము గతంలో ధర్నా చేస్తే అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లిస్తామని చెప్పిన మాటలను సీఎం రేవంత్ రెడ్డి మరిచిపోయారా.. అని ప్రశ్నించారు. 9 శాతం నుంచి 12 శాతం కమిషన్ తీసుకొని బాడ కాంట్రాక్టర్లకు ఇస్తున్నారని కేంద్రంలో కీలక పదవులు అనుభవిస్తున్న బీజేపీ నాయకులు ఆరోపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో డిజిటల్ మార్కెటింగ్‌పై శిక్షణ



నవతెలంగాణ-ఓయూ

ఓయూ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (HCDC) ఆధ్వర్యంలో "డిజిటల్ మార్కెటింగ్" పై ఐదు రోజుల ఉచిత శిక్షణా కార్యక్రమం సోమవారం నుంచి 31 వరకు నిర్వహించనున్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ప్రతి రోజూ మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు హెచ్‌సీడీసీ కార్యాలయం, సీఎఫ్ఆర్‌డీ భవనం, ఓయూ కాంపస్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సీ.వి. రంజని, డైరెక్టర్ హెచ్‌సీడీసీ డా.పీ.మురళీధర్‌రెడ్డి, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రొ సీ.వి.రంజని ప్రారంభించి మాట్లాడారు. డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ ప్రధానతను వివరిస్తూ ఈ శిక్షణ విద్యార్థులకు వివిధ డిజిటల్ వేదికలపై ప్రాక్టికల్ నైపుణ్యాలను అలవర్చడం ద్వారా వారి ఉద్యోగావకాశాలను మెరుగుపరుస్తుందని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమం విద్యార్థులను డిజిటల్ ప్రపంచానికి అనుసంధానం చేసి, వారికి పలు అవకాశాల ద్వారాలను తెరుస్తుందని పేర్కొన్నారు. డా పీ. మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ శిక్షణ విద్యార్థుల ప్రగతికి దోహదపడే విధంగా విస్తృతమైన నేర్చుకునే మార్గాలను అందించడమే లక్ష్యమని చెప్పారు. విద్యార్థులు శ్రద్ధగా ఉండి, ఈ శిక్షణలో నేర్చుకున్న విషయాలను లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం..



- బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని మార్కెట్ కార్యాలయంలో నిర్వహించారు. ప్రమాణ స్వీకార మహోత్సవానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ ఆనంద్ బాబు, దేవేందర్, డైరెక్టర్ల చేత మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాలకమండలి సభ్యులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ నమ్మకంతో ఈ బాధ్యతలు కట్టబెట్టారని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుని మార్కెట్‌ను అభివృద్ధి పథంలో నిలపాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్‌లను రైతులకు మరింత చేరువ చేసి అభివృద్ధి చేయడానికి కంకణబద్ధులై పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిరంతరం పనిచేసిన కార్యకర్తలందరికీ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తప్పకుండా న్యాయం చేస్తారని తెలిపారు. పదవులు రానివారు నిరాశకు గురి కావొద్దన్నారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు, మహిళలు, పురుషులకు వేర్వేరుగా మరుగుదొడ్ల నిర్మాణం సాధ్యమైనంత తొందరగా పూర్తి అయ్యేలా చేస్తానన్నారు. మార్కెట్‌లో నూతన డ్రయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్, కూకట్ పల్లి, మల్కాజ్ గిరి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా కార్మికుడు మృతి



నవతెలంగాణ-బంజారాహిల్స్

నిర్మాణంలో ఉన్న ఒక బిల్డింగ్‌లో పనులు చేపడుతున్న సదానందం(45) అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తీవ్ర గాయాల పాలైన కార్మికున్నీ స్థానికంగా ఉన్న ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. స్థానికులు మాత్రం మృతిని కుటుంబ సభ్యులు, భవన నిర్మాణ యజమాని నిర్లక్ష్యం వల్లే మృతి చెందాడని న్యాయం చేయాలంటూ అపోలో ఆస్పత్రి వద్ద నిరసన వ్యక్తం చేయగా పోలీసులు వారిని సంజాయించి దర్యాప్తు తర్వాత పూర్తి చేసి వివరాలు వెల్లడిస్తామని తెలియజేశారు.

మందకృష్ణ మాదిగ పోరాటానికి గుర్తింపే పద్మశ్రీ

- మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం సబ్బండ వర్గాలకి దక్కిన గౌరవం
- ఓయూ విద్యార్థి సంఘాలు



నవతెలంగాణ-ఓయూ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించటాన్ని ఓయూ విద్యార్థి సంఘాలు స్వాగతిస్తూ.. ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ 30 ఏండ్ల అవిశ్రాంత పోరాటానికి దక్కిన గౌరవమే ఈ పద్మశ్రీ అవార్డు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, డీబీఎస్ఏ స్టేట్ కోఆర్డినేటర్ జంగిల్ దర్శన్, టీఎస్‌పీ జాక్ వ్యవస్థాపక అధ్యక్షులు వలిగొండ నరసింహ, టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ మాదిగ, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జిడి అనీల్ కుమార్, జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమంత్, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేదాంత్ మౌర్య, ఆదివాసి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి అరుణ్, భీమ్ ఆర్మీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు తీగల శివ, సీనియర్ విద్యార్థి నాయకులు కాంతి జగన్, నకిరేకంటి నాగరాజు, ఏర్రం నాగేంద్రం, శ్యామ్ మాదిగ పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



- ఏకశిలా నగర్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

మేడ్చల్ జిల్లా ఏకశిలా నగర్లో చెలరేగిపోతున్న భూ మాఫియా పై చట్టపరంగా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఏకశిలా నగర్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరింది. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు జుబేర్ అక్రమ్, రామ్ రెడ్డి, చెరుకు శివారెడ్డి, ముత్తారెడ్డి మాట్లాడారు. మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ మండలం కొర్రెముల గ్రామం ఏకశిలా నగర్ కబ్జాదారుల ఆగడాలకు అడ్డే లేకుండా పోతుందని వాపోయారు. వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు చేసిన తామంతా 1985 కొర్రెముల గ్రామం సర్వే నెంబర్లు 739 నుంచి 749 వెంచర్ చేయగా తాము కొనుగోలు చేసినట్లు చెప్పారు. సదరు భూమిపై కన్నేసిన కబ్జాదారులు నకిలీ ధ్రువపత్రాలను సృష్టించి స్థానిక అధికారులను ప్రలోభాలకు గురిచేసి తమ భూములను వ్యవసాయ భూములుగా చూపుతూ స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారని తెలిపారు. బాధితులంతా హైకోర్టును ఆశ్రయించగా తమకు అనుకూలంగా ఆదేశాలు జారీ చేసినట్టు చెప్పారు. న్యాయస్థానం ఆదేశాలను సైతం బే ఖాతరు చేస్తూ తమ స్థలాల్లోకి తమను వెళ్లకుండా గుండాలచే అడ్డుకుంటున్నారన్నారు. లక్షలు వెచ్చించి నిర్మించిన ఇండ్లను సైతం నేలమట్టం చేశారని విలపించారు. బాధితుల పక్షాన నిలబడాలని కోరడంతోనే స్థానిక ఎంపీ అక్కడికి వచ్చారని ఆయన సమక్షంలో సైతం భూమాఫియా చెలరేగిపోయిందని అన్నారు. దీంతోనే ఆ ప్రాంతంలో ఘర్షణ వాతావరణం ఏర్పడినట్టు చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి మాఫియాను అనిచి వేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తారెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, నిర్మల, కళ్యాణి, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

31న రవీంద్ర భారతిలో గద్దర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

31న రవీంద్ర భారతి వేదికగా మూగబోయిన రాగన్నీ స్మరించుకుంటూ ప్రజా యుద్ధ నౌక జయంతి వేడుకలు ప్రభుత్వంతో సంయుక్తంగా గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఫౌండేషన్ వ్యవస్థాపకులు జీవీ సూర్య కుమార్ ప్రకటించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ప్రెస్ అకాడమి చైర్మెన్ అల్లం నారాయణ, దర్శకుడు శంకర్, మాజీ ఎమ్మెల్యే క్రాంతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అద్దానికి దయాకర్ హాజరై ఇందుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించి ప్రసంగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గద్దర్ ఫౌండేషన్ ప్రభుత్వంతో కలిసి సంయుక్తంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై అవకబిస్తున్న పక్షపాత ధోరణిపై రాజకీయ, సామాజిక విశ్లేషకులాల ప్రసంగాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ రక్షణపై ఆయన కల్పించిన అవగాహన మాటల, పాటల రూపంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన చేసిన విప్లవ పోరాటం స్ఫూర్తి చిరస్మరణయం అన్నారు. గద్దరన్న స్ఫూర్తిగా రెండు పుస్తకాలు మా పల్లె, ప్రతి పాటకు ఓ కథ ఉంటుంది అనే పుస్తకాల ఆవిష్కరణలు జరుగుతాయని తెలిపారు.

కేంద్ర సహాయక హెూం మంత్రి బండి సంజయ్ ఇటువంటి సమయంలో చేసిన వ్యాఖ్యల పట్ల ఆత్మ విమర్శన చేసుకోవాలనీ కోరుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ గద్దర్ మర ణం పట్ల తెలిపిన సంతాపం పంపిన లేక చిర స్మరణీయంగా ఉంటుందని రాజకీయాలకు తావు లేకుండా రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్టు ప్రకటిం చారు. ఈ సమావేశంలో టీఎస్ మూర్తి, ఓయూ జేఏసీ భాస్కర్, కోట శ్రీనివాస్, డీబీఎఫ్ శంకర్, జస్పాల్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
మంగళవారం | జనవరి 28, 2025 | www.navatelangana.com



విధి నిర్వహణలో ఉత్తమ సేవలకుగాను 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా జిల్లా సైన్స్ అధికారి సి.ధర్మేందర్ రావు ప్రశంసాపత్రం అందుకున్నారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర మార్కెట్‌లోకి స్కోడా కైలాక్ కారు

- అవిష్కరించిన హైదరాబాద్ జేటీసీ రమేష్

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ స్కోడా తయారు చేసిన స్కోడా కైలాక్‌ను హైదరాబాద్ మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ మేరకు సోమవారం మహావీర్ షోరూంలో దీనిని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ ఆవిష్కరించారు. కైలాక్ క్లాసిక్, సిగ్నేచర్, సిగ్నేచర్ ప్లస్, ప్రెస్టీజ్ వంటి వేరియంట్లలో లభిస్తుంది. పలు వెరియంట్లలో లభించే ఈ కారు మోడల్ ధరలు రూ.9.50-14.40 లక్షల మధ్య ఉంటుందని అంచనా.



ధనలక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలి

- తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కోశాధికారి ఉన్నికృష్ణన్
- ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ధనలక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కోశాధికారి ఉన్నికృష్ణన్ కోరారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉన్ని కృష్ణన్ మాట్లాడుతూ డి.ధనలక్ష్మి అనే మహిళ ఘట్కేసర్ మండలంలోని రాజీవ్ గహకల్ప ప్రైమరీ స్కూల్‌లో మధ్యాహ్న భోజన వర్కర్స్ పని చేస్తున్నారని తెలిపారు. గతేడాది డిసెంబర్ 17వ తేదీన ఆమె వంట చేస్తుండగా కాలుమీద నిప్పులు పడి కాలు కాలడంతో ఘట్కేసర్ ప్రభుత్వాస్పత్రికి వెళ్లి చికిత్స తీసుకున్నట్టు తెలిపారు. అయినా కాలుకు ఇన్ఫెక్షన్ వచ్చిందనీ, ఇప్పటికి 40 రోజులు గడిచిందనీ, అప్పటి నుంచి ధనలక్ష్మి కుటుంబం ఇబ్బందులకు గురవుతున్నారనీ, కుటుంబ పోషణ కూడా ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధనలక్ష్మికి న్యాయం చేయాలని కోరారు. స్కూల్‌లో గ్యాస్ సౌకర్యం కూడా కల్పించాలని కోరారు. స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకానికి సబ్సిడీ గ్యాస్(గృహలక్ష్మి పథకం) ద్వారా సరఫరా చేయాలనీ, మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులకు ప్రమాద బీమా పథకం అమలు చేయాలని కోరారు.



నగరంలోని మోడరన్ ధోబిఘాట్‌లకు నిధులు కేటాయించాలి

- రజక వృత్తిదారుల సంఘం సెంట్రల్ జిల్లా కమిటీ

నవతెలంగాణ-బంజారాహిల్స్

కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన గ్రేటర్ హైదరాబాద్ రజక వెల్ఫేర్ కమిటీ మీటింగ్‌లో హైదరాబాద్ జిల్లాలో ఉన్నటువంటి పలు దోబీఘాట్‌ల సమస్యలపై రజక వృత్తిదారుల సంఘం సెంట్రల్ జిల్లా కమిటీ తరపున అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డికి బీసీ అధికారి ఆశన్న పలు దోబి ఘాట్‌ల సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ఈ సమావేశంలో పలు ధోబిఘాట్‌ల సమస్యలపై సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, జిల్లా కార్యదర్శి మరియాల గోపాల్ కలసి మాట్లాడారు. నగరంలోని వివిధ ప్రాంతాలలో దోబీఘాట్‌లతో పాటు మరుగుదొడ్లు పహారిలు ప్రత్యేక గేట్లు ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా ప్రత్యేక చొరవ చూపాలని, అందుకు కావాల్సిన నిధులు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. నగరంలోని సిక్కు విలేజ్ మడ్ పోర్ట్ దోబీ ఘాట్, రాంగోపాల్ పేట్ సదాశివ రజక సంఘం దోబీఘాట్, తుకారం గేట్ ది ఫైవ్ స్టార్ కోఆపరేటివ్ సొసైటీ దోబీ ఘాట్, సికింద్రాబాద్ చిలకలగూడ క్రాంతి దోబి ఘాట్, లాలాపేట్ రజక సంఘం దోబీ ఘాట్, తార్నాక ఎర్రగుంట రజక సేవ సంఘం దోబిఘాట్, అంబర్‌పేట్ 6 నెంబర్ దోబీఘాట్, మొహిదిపట్నం గుడిమల్కాపూర్ భోజగుట్ట దోబిఘాట్ ఈ దోబిఘాట్‌లలో ల్యాండ్ అలాట్మెంట్, ప్రహరీ, ఎల్‌టీ ఫోర్ యూనిట్ పవర్ బోర్ కమ్యూనిటీ హాల్ మరుగుదొడ్లకు సంబంధించిన వసతులు కల్పించాలని వినతి పత్రాలు అందించామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు కేశరాజు యాదగిరి, అలవల బాబు, జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి రాజు, హనుమంతు, సోమయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో సనాతన ఎంటర్ప్రెనేర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిజినెస్ ఎక్స్‌పో మీట్

నవతెలంగాణ - చర్లపల్లి

తెలంగాణ రాష్ట్రంలో సనాతన ఎంటర్ప్రెనేర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మల్లాపూర్ నోమా ఫంక్షన్ హాల్ లో 2025 బిజినెస్ ఎక్స్‌పో మీట్‌ను సోమవారం నిర్వహించారు. ఈ బిజినెస్ ఎక్స్‌పోమీట్‌లో సుమారు 10 స్టాళ్లను నిర్వహించాగా, 300 మంది సభ్యులు తమ పేర్లను ఎంట్రీ చేయించుకున్నారు. ఈ ఎక్స్పోలో సనాతన ఎంటర్ప్రెనేర్స్ అసోసియేషన్ ఇండియా ప్రెసిడెంట్ సత్యశ్రీరంగం, అమృత్ ముళ్ళపూడి, శ్రీకాంత్ గోటేటి, శ్రవణ్ కొండల, పీసపాటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సనాతన ఎంటర్ప్రెనేర్స్ అసోసియేషన్ బ్రాహ్మణ సామాజిక వర్గంకు చెందినదని.. అందులో ఉన్న మేధావులను, అనేక వ్యాపారాలలో ఉన్న వ్యాపారవేత్తలను సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతూ, ఆర్థికంగా ఏ విధంగా అభివృద్ధి చెందాలి, తోటి వారికి ఏ విధంగా ఉపయోగపడాలి అనే అంశాల పైన సనాతన ఎంటర్ప్రెనేర్స్ అసోసియేషన్ ఎక్స్‌పో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బిజినెస్ మీట్ లో అనేక సంస్థల సీఈఓలు మాట్లాడారు. వారు బిజినెస్ కు సంబంధించిన అనేక సలహాలు సూచనలను తెలిపారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో ఏ వ్యాపారం అయితే లాభదాయకంగా ఉంటుంది. ఏ వ్యాపారం తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు వస్తాయి. ఆ వ్యాపారాలు కూడా ప్రజలకు ఏవిధంగా ఉపయోగపడతాయి, అనే అంశాలపైన స్థూలంగా సూక్ష్మంగా వివరించారు. ఇలాంటి ఎక్స్‌పోల వల్ల వ్యాపారంలో ప్రగతి సాధించడానికి, వ్యాపారంలో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లడానికి ఇది ఒక వేదికగా నిలిచిందన్నారు. సనాతన ఎంటర్ప్రెనేర్స్ అసోసియేషన్ సభ్యులు ఈ ఎక్స్‌పోలో పాల్గొన్న సభ్యులకు, కంపెనీల అధినేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి

- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రజావాణికి 1411 దరఖాస్తులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజావాణిలో ప్రజలు అందచేసిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డితో కలసి కలెక్టర్ అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం 1411 దరఖాస్తులు అందచేశారని తెలిపారు. సదరు అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో 1411 దరఖాస్తులు అందగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖవి 1052, రేషన్ కార్డుల కోసం 271, పెన్షన్ 47, డీఈవో 03, ఎస్సీ కార్పొరేషన్ 04, రెవెన్యూ 11, ఐసీడీఎస్ 4, ఇతర శాఖలకు సంబంధించినవి 19 దరఖాస్తులు అందాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఈ. వెంకట చారి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం జిల్లా అధికారులు జి ఆశన్న, ఆర్.రోహిణి, పవన్ కుమార్, కోటాజీ, సుబ్రహ్మణ్యం, ఇలియాజ్ అహ్మద్, రాజేందర్, శ్రీరామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యూజీసీ పే స్కేల్స్ అమలు చేసి ఉద్యోగ నియామకాలు చేపట్టాలి



- రాష్ట్ర యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు కోఆర్డినేషన్ కమిటీ

నవతెలంగాణ-ఓయూ

యూజీసీ పే స్కేల్స్ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల కోఆర్డినేషన్ కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ఎదుట కమిటీ విలేకరుల సమా వేశం నిర్వహించింది. ఈ సందర్భంగా కమిటీ నాయకులు డా.ఈ.ఉపేందర్, తాళ్లపల్లి వెంకటేశం మాట్లాడుతూ ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా హైదరాబాద్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహా విష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడం కోసం త్వరలో యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తామని మాట్లాడడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కానీ అదే సందర్భంలో గత 20 ఏండ్లుగా యూనివర్సిటీలను నమ్ముకుని అన్ని రకాల విద్యా అర్హతలు కలిగిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు తక్షణమే పే స్కేల్స్‌ను అమలు చేయాలని, తద్వారా ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాతనే యూనివర్సిటీలలో పోస్టులను భర్తీ చేయాలని కోరారు. గత కేసీఆర్ ప్రభుత్వం యూనివర్సిటీలను ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసిందని, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు తగిన న్యాయం చేయలేదు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో యూనివర్సిటీలు కీలకంగా పని చేశాయని గుర్తు చేశారు. యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఈ ప్రజా ప్రభుత్వంలో తప్పకుండా న్యాయం జరగాలన్నారు. ఉద్యోగ భద్రతతో కూడిన యూజీసీ పే స్కేల్స్‌ను అమలు చేయాలని వారు కోరారు. ఏన్నో ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా వారి సేవలను అందిస్తూ సతమతమవుతున్న తమ కుటుంబాలలో వెలుగు నింపిన వారవుతారని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా వారి మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రులు, శ్రీధర్ బాబు, సీతక్క, పలు సందర్భాల్లో అసెంబ్లీ సాక్షిగా విశ్వవిద్యాలయ కాంటాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పుడు డిమాండ్ చేసి ఇప్పుడు వారి గురించి ప్రస్తావించకపోవడం అత్యం త బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. అన్ని అర్హతలు ఉండి విశ్వవిద్యాలయాలనే నమ్ముకుని బోధన పరిశోధన, అడ్మినిస్ట్రేషన్‌లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ విశ్వవిద్యాలయాలను వారి బుజస్కందాలపై మోసుకొస్తున్న వారి గురించి సీఎం ప్రస్తావించకపోవడం అత్యంత విచారక రమని వాపోయారు. ఏన్నో ఏండ్ల అనుభవం కలిగిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సేవలను ఇంతకాలం ఉపయోగించుకొని ఇప్పుడు వారిని విస్మరించి తగిన న్యాయం చేయకుండా ఉద్యోగ నియామకాలను చేపడితే త్వరలో రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలను స్తంభింపచేస్తామని హెచ్చరించారు. సీఎం సానుకూలంగా ఉన్నప్పటికీ అధికారులు సీఎం ఆలోచనలను ఆచరణ రూపం దాల్చనివ్వకుండా పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. విశ్వవిద్యాలయాల ప్రక్షాళన అంటే నూటికి 90 శాతంగా ఉన్న కాంట్రాక్ట్ అధ్యాపకుల జీవితాలకు భరోసా ఇవ్వటమేనని తద్వారా ఇంకా మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించ గలుగుతారని తెలిపారు. విశ్వవిద్యాలయాల్లో అన్ని రకాల విధులను నిర్వర్తిస్తూ ఈ ప్రజా ప్రభుత్వం పై పూర్తి నమ్మకంతో కొనసాగుతున్న వారిని విస్మరిం చడం తగదని హితవు పలికారు. ఒకవేళ రానున్న 20 రోజుల్లో వారి సమస్య పరిష్కారం కాకపోతే తప్పకుండా నిరవధిక సమ్మెను కొనసాగించి విశ్వవిద్యాలయాలను పూర్తిస్థాయిలో స్తంభింప చేస్తారని తెలిపారు.

క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్



క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మోండా డివిజన్‌లోని ఆదయ్య నగర్ గ్రౌండ్‌లో వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. బాలికల విభాగంలో మొదటి బహుమతిని ఆదయ్యనగర్ వాలీబాల్ టీం, ద్వితీయ బహుమతి కోటిలోని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం టీంకు, తృతీయ బహుమతి అల్వాల్‌లోని లయోలా కాలేజీ టీంకు అవార్డ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాకారులకు రోజులో కొంత సమయం కేటాయించాలని సూచించారు. క్రీడలలో పాల్గొనడం వలన మానసికంగా, శారీరకంగా ఎంతో దృడంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడలలో నిరంతర కృషి చేయడం ద్వారా రాష్ట్ర, జిల్లా స్థాయిలలో రాణించాలని చెప్పారు. చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించినప్పుడే తల్లిదండ్రులకు గౌరవం, గుర్తింపు తీసుకొచ్చిన వారవుతారని అన్నారు. ఇలాంటి పోటీలను వేదికగా చేసుకొని తమ ప్రతిభను చాటాలని కోరారు. పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు దినేష్ ఆనంద్, విజయానంద్, అఖిలేష్, నాయకులు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆపద మిత్ర శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆపద మిత్ర శిక్షణకు జిల్లాలోని అర్హులైన జిల్లా యువతీ యువకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అడిషనల్ కలెక్టర్, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జి.ముకుంద్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలైన లాండ్ స్లైడ్స్, భూకంపాలు, తుఫాన్లు, వరదలు సంభవించినప్పుడు స్వచ్ఛందంగా సేవ చేసేందుకు సన్నద్ధులను చేసేందుకు 3 విడతలు శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించామనీ, శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి, సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. అభ్యర్థులు 18ఏండ్లు పైబడిన వారు కనీసం 7వ తరగతి ఆపైన విద్య అర్హతలు (కళాశాల,యూనివర్సిటీ విద్యార్థులు) సేవాభావం కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులని చెప్పారు. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు జిల్లా యువజన, క్రీడా కార్యాలయం, స్నేహ సిల్వర్ జూబ్లీ భవనం, 3వ అంతస్తు బి-303, కలెక్టరేట్ కాంప్లెక్స్, లక్డీకాపూల్‌లోని జిల్లా కార్యాలయంలో దరఖాస్తు ఫారంలను పొందవచ్చుననీ, పూర్తిచేసిన దరఖాస్తులుపైన తెలిపిన కార్యాలయంలో వచ్చేనెల 2 తేదిలోపు సమర్పించాలని అదనపు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HONOLURABLE PEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR, KRISHNA DISTRICT, MACHILIPATNAM
ACP.NO.20/2023

Between:
Margadarsi chit fund Private limited, Rep.by its Foreman/ Branch Manager Machlipatnam. ...Disputant
AND
Mr.Nathireddy Subbaiah Dora & Others ...Opponents

To
Opponent No.7:
Mr.Nathireddy Kanaka Durga Malleswara Rao S/o.N.Narayana Swamy, R/o.D.No.2-22-148/5, G3 Srinivasa Aparetments, Susudaya Colony, Kukatpally. Hyderabad.
Please take notice that the above Dispute is filed by the disputant for recovery of Rs.6,41,669/- with subsequent interest and costs etc., Stands posted on 12.02.2025 for your appearance. In case of your failure to appear before the Honourable Deputy Registrar of Chits/Arbitrator, Krishna District, Machilipatnam at 11-00 A.M on 12.02.2025, the mater will be decided exparte.
MANAGER/FOREMAN OF THE DISPUTANT COMPANY

CHANGE OF NAME

I,P.ANASUYA W/o.LINGAM GOUD Aged about 66 Years, Occu: House Wife, residing at H.No.6-477/A, Dwaraka Nagar, Chinthal, Now Residing at H.No.12-B3, Rajeev Gruhakalpa, Pragathi Nagar, Near My life School, Nizampet, KV Rangareddy District Telangana 500090, **My old Name PANJALA ANASUYA, at the time of my marriage as per BHUMANNAGARI MANEELA W/o.BHUMANNAGARI LINGAM GOUD changed my name**

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL PRINCIPAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT
AT: RAJENDRANAGAR
O.S.No.16 OF 2025

Between:
R.Suneela Devi & Others ....Petitioner/Plaintiff
AND
The Mandal Revenue officer & others ....Respondentefendant

NOTICE

To,
All Concerned
Please take notice that the above named petitioner has filed the above Legal heir Suit seeking for Declaration of Legal Heirs of Late Ramasahayam Rangareddy and the same is posted on 10.02.2025, therefore any person having objections for the same may kindly appear on 10.02.2025 at 10.30 am either by yourself or through your counsel before the Hon'ble II Additional Junior Civil Judge, Ranga Reddy District at Rajendranagar and express your objections failing which the matter will be heard and decided in accordance with law.
(BY THE ORDER OF THE COURT)
(MN AKSHARA REDDY)
ADVOCATE
Counsel for the Plaintiff
Mb.No.9100918668

IN THE COURT OF THE HON-BLE V SENIOR CIVIL JUDGE COURT, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO.72 OF 2024

Between:
Mr. Dora Mohan Rao Vijay Sai & another ...Plaintiffs
AND
Sahasra Educational Society Represented by Vice President Mrs.J.Rajani & 7 others ...Defendants

To
3.G. Nirmala W/o
G. Raghavareddy, aged about 36 years, Occ: Accountant, R/o H.No.20-18/ 15/C, Kummarikunta, Uppal,RR Dist-39 ...Defendant No.3

NOTICE

Please take the notice in the above case which is filed by the Plaintiffs against the Defendants for Recovery of Possession, Recovery of Arrears of Rents, Mesne Profits and Declaration of Lease Deed Document No.451/2015 dated 4-2-2015 as Null & Void. The above case is posted for your appearance on 3-2-2025. You are requested appear at 10:30 AM on 3-2-2025 in the above HONBLE V SENIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD. Otherwise matter will be decided on the merits.
//BY ORDER OF THE COURT//
M.M.GOUD
ADVOCATE
7-1-977 SHANKER VEEDHI, SECUNDERABAD-03.
Cell No.9246171517

IN THE COURT OF THE HON'BLE II Adl JUNIOR CIVIL JUDGE, CUM – II Addl JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAGIRI DISTRACT
AT :: MALKAGIRI
O.S.NO. 6 OF 2025

Between:-
1) D. Lavanya, W/o. Late D. Yadi Reddy. Aged about 45 Years, Occ: Home maker, R/o. 5-7-76, Yapral Govt School Kindibasthi Alwal , erstwhile Rangareddy Andhara Pradesh (Presently Medhchal Malkagiri District, Telangana) Pin 500087
2) D Praneeth Reddy, S/o. Late D. Yadi Reddy, Aged 23 years , Occ Student R/o. 5-7-76, Yapral Govt School Kindibasthi Alwal , erstwhile Rangareddy Andhara Pradesh (Presently Medhchal Malkagiri District, Telangana) Pin 500087
3) D Varshini, D/o D. Yadi Reddy, Aged 24 years , Occ. Pvt E,ployee. R/o. 5-7-76, Yapral Govt School Kindibasthi, Alwal ,erstwhile Rangareddy Andhara Pradesh (Presently Medhchal Malkagiri District, Telangana) Pin 500087
....Plaintiffs

AND

1) Mandal Revenue Officer, Alwal, GG52+6W2, Banda Basti, Old Alwal, Alwal, Mandal, Secunderabad, Telangana 500010
2) All concerned
3) D. Vineeth Reddy , S/o. Late D. Yadi Reddy, Aged 29 years, Occ: umeployed, R/o. 5-7-76, Yapral Govt School Kindibasthi Alwal , erstwhile Rangareddy Andhara Pradesh (Presently Medhchal Malkagiri District, Telangana) Pin 500087
...Defendants

Take notice that the above named plaintiffs filed the above suit for declaration, declaring the above name persons as legal heirs of Late D. Yadi Reddy S/o D. Sutap Reddy to declare the above named persons as legal heirs of Late Late D. Yadi Reddy who died intestate on 30-4-2014 and case is posted to **3-2-2025 AT 10:30 A.M.** before the said court .If any person is claiming to be the legal hairs of the said deceased or having any objection in granting the said relief may appear before the said court on said date at **10:30 A.M.** either in person or through your advocate and submit your contention with documentary proof Failing with the matter will be heard and decided ex parte .
// BY ORDER OF THE COURT //
Sd/-
D.S KISHEN
ADVOCATE
#Flat No G-3, Jewel Residency Plot No 64&65 , Teachers Colony Opp Union Bank .East Marredpally Secunderabad 5000026. Telangana Mobile 9885440966
// COUNSEL FOR PLAINTIFFS //
Place: Secunderabad
Date: 28/1/2025

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
IA. NO. 977 OF 2024
IN
O.S.NO. 526 OF 2020

Between :
D. Roja Rani and others ..Petitioner /Plaintiff
AND
Tenali Ajay Babu and others ... Respondents/ Defendants/ Proposed Party

To
R.10 Sambireddy Kurri S/o. Anji Reddy Kurri, Aged about 36 years, Occ: Employee, R/o. Flat NO. 101, N. SrinivasaNilyam, Tulasi Nagar Community Hall, Kukatpally, Medchal-Malkajgiri district, Telangana state 500072.

NOTICE

Take notice that our clients Smt. D.Roja Rani and othersfiled petition Vide I.A. NO. 977 of 2024 to Implead you in O.S. NO. 526 of 2020 before the Hon'ble Principal Junior Civil Judge, At: Sangareddy. The above case is mistakenly posted to Sunday 09-02-2025 the case will be called on next working day 10-02-2025 for your appearance. On that day you may appear before Hon'ble Principal Junior Civil Judge, At: Sangareddy by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.
// BY ORDER OF THE COURT//
P.VIVEKANAND,
M.VINOD KUMAR,
ADVOCATES
SANGAREDDY

IN THE COURT OF THE HON-BLE V SENIOR CIVIL JUDGE COURT, CITY CIVIL COURT AT: HYDERABAD
I.A.NO. 1 OF 2024
IN
O.S.NO. 72 OF 2024

Between:
Mr. Dora Mohan Rao Vijay Sai & another ...Petitioners/Plaintiffs
AND
Sahasra Educational Society Represented by Vice President Mrs. J. Rajani& 7 others ...Respondents/Defendants

To
3.G.Nirmala W/o
G.Raghavareddy,aged about 36 years, Occ: Accountant,R/o H.No.20-18/ 15/C, Kummarikunta, Uppal,RR Dist-39 ...RespondentNo.3

NOTICE

Please take the notice in the above I.A.No.1 of 2024 which is filed by the Petitioners against the Respondents to pay or deposit the arrears rents. The above I.A.No.1 of 2024 in O.S.No.72 of 2024 on the file of the Honble V Senior Civil Judge Court, CCC at Hyderabad is posted for your appearance on 3-2-2025. You are requested appear at 10:30 AM on 3-2-2025 in the above HONBLE V SENIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD. Otherwise matter will be decided on the merits.
//BY ORDER OF THE COURT//
M.M.GOUD
ADVOCATE
7-1-977 SHANKER VEEDHI, SECUNDERABAD-03.
Cell No.9246171517

IN THE HON'BLE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE, AT: MALKAJGIRI
O.S.No.458 OF 2020

Between:
State Bank of India, SME Cherlapally, Udai Square, Plot 3A/3B, EC Nagar X Road, Hyderabad. ...Plaintiff
And:
Mr.Ghulam Haider ...Defendant

To
Mr.Ghulam Haider S/o Ghulam Jiliani Aged about 43 yrs, Occ: Pvt. Employee H.No.8-72/2, Narsinghi Alkapuri, Puppalguda, Hyderabad - 500 089.
Please take notice that you are evading to receive summons sent by this Hon'ble Court. The above mentioned Hon'ble Court was pleased to order notice to you by way of publication in this daily. You are hereby directed to appear either in person or through duly instructed Advocate at 10-30 AM on 03-02- 2025 in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court.
SMT.RAPAKA ARUNA,
Advocate
11-78, Flat No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyd-500 060.
Cell: 9030617991

IN THE HON'BLE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE, AT: MALKAJGIRI
O.S.No.454 OF 2020

Between:
State Bank of India, SME Cherlapally, Udai Square, Plot 3A/3B, EC Nagar X Road, Hyderabad. ...Plaintiff
And:
Anmala Manoj Kumar ...Defendant

To
Anmala Manoj Kumar S/o Satyanarayana Aged about 27yrs, Occ: Private Employee, H.No. 13-96, P & T Colony, Near Post Office, Dilsukhnagar, Hyderabad-500 036.
Please take notice that you are evading to receive summons sent by this Hon'ble Court. The above mentioned Hon'ble Court was pleased to order notice to you by way of publication in this daily. You are hereby directed to appear either in person or through duly instructed Advocate at 10-30 AM on 03-02- 2025 in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court.
SMT.RAPAKA ARUNA,
Advocate
11-78, Flat No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyd-500 060.
Cell: 9030617991

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT::L.B.NAGAR.
I.A.NO.173 OF 2024
IN
O.S.NO.422 OF 2024

BETWEEN:
J.V.RAJESH AND ANOTHER ...PETITIONERS/PLAINTIFFS
AND
A.JANAKIBAI & OTHERS ...RESPONDENTS /DEFENDANTS

To
Ambure Anuradha W/o. A.Arun Kumar, Age:50 years, Occ: House wife, R/o. H.No.18-82/11, Flat No.207, Road No.6, Hanumanpet, Medchal-Malkajgiri District, State of Telangana.
Please take Notice that the above named Petitioners/Plaintiffs filed the above said I.A.No.173 of 2024 in O.S.No.422 of 2024 for Interim injunction, wherein you have been arrayed as Respondent No.7. The said I.A. stands posted on 03-02-2024 at 10:30 A.M before the Hon'ble Court for your appearance, to appear either in person or through your duly instructed Counsel, otherwise the above matter will be will be heard and determined in you absence the Hon'ble Court.
// BY ORDER OF THE HON'BLE COURT//
G.KRISHNA,
ADVOCATE
#4-1-834/1, Attapur Village, Hyderguda, Rajendernagar, Ranga Reddy District.
Ph:8096632471.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | జనవరి 28, 2025 | www.navatelangana.com

స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

● కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట

స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పర్యటించి స్థానికులను ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే రోడ్ల ప్యాచ్ వర్క్, మంచినీటి సమస్య తదితర సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఫిమేల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

● ప్రెసిడెంట్‌గా దేవికారొక్కం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఫిమేల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేవికారొక్కం, వైస్ ప్రెసిడెంట్ దేవేంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్ కుమారి, పబ్లిసిటీ ప్రెసిడెంట్ వినోద, జాయింట్ సెక్రెటరీ సుజాతలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు దేవికారొక్కం మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం కోఠిలోని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్‌ను కలిసి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. సమస్యలన్నిటిని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

'సమాచార హక్కు పరిరక్షణకు కృషి చేయాలి'

● తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యావంతులు, మేధావులు కృషి చేయాలని, గతంలో పాలకులు సమాచార హక్కు చట్టం స్ఫూర్తిని దెబ్బ తీసేలా వ్యవహరించాలని, ఆ తీరు సరైంది కాదని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం-2025 క్యాలెండర్‌ను సమితి అధ్యక్షులు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో చైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఉమ్మడి రాష్ట్రాల మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రిక చైర్మన్ డాక్టర్ కాచం సత్య నారాయణ, డాక్టర్ యార్ర మాద కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పారదర్శకత పాలన కోసం అవినీతి రహిత అధికారులను నియమించడం ద్వారా సీఎం ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయాలు అభినందనీయమన్నారు. అనంతరం వీ3 న్యూస్ చానల్, విశ్వంభర చైర్మెన్ డాక్టర్ కాచం సత్య నారాయణ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పథకాలను అర్హులు మాత్రమే పొందాలని, ఆ పథకాలు సద్వినియోగం అయ్యేలా సమాచార కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత, ఉపాధ్యక్షులు కోడుమూరి దయాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులకు సముచిత స్థానం కల్పించాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఇందిరమ్మ కమిటీలలో నామినేటెడ్, పార్టీ పదవుల్లో హైదరాబాద్ కాంగ్రెస్ నాయకులకు సముచిత స్థానం కల్పించాలని బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి పులిపాటి రాజేశ్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆయన గాంధీ భవన్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. త్వరలో నియమించనున్న నామినేటెడ్ పార్టీ పదవులలో హైదరాబాద్ పార్లమెంట్ 7నియోజకవర్గాలలో కాంగ్రెస్ నాయకులకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీలు నియమించడం జరిగిందని, హైదరాబాద్‌లో నేటికీ ఈ ప్రక్రియ చేపట్ట లేదని గుర్తు చేశారు. నామినేటెడ్, పార్టీ పదవుల్లో హైదరా బాద్ పార్లమెంట్ 7 నియోజకవర్గాలలో పార్టీ కోసం పని చేసిన నాయకులకు తగిన స్థానం కల్పిం చాలన్నారు. దీనికి మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ ఇన్‌చార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ తో చర్చించి త్వరలో పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తారని హామీ ఇచ్చారని తెలిపారు.

అభివృద్ధి పనులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

● కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులపై ప్రత్యేక చర్య తీసుకోవాలని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను తన కార్యాలయంలో కలిసి చర్చించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు వారి శుభకార్యాలు, పలు కార్యక్రమాలు జరుకోవాడానికి నిర్మించిన కమ్యూనిటీ హాల్ ఇప్పుడు శుభకార్యాలు నిర్వహించుకునేందుకు భారంగా మారిందని తెలిపారు. హాల్ లో కనీస సౌకర్యాల లోటు ఏర్పడిందని, కార్యక్రమాలు నిర్వహించేందుకు జీహెచ్ఎంసీకి రుసుము చెల్లించినా, బయటనుండి మంచినీటిని కొనుగోలు చేసుకునే భారం పడుతుందన్నారు. వసతులు అదనపు ఖర్చులు చేయాల్సిస్తుందని జోనల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి వహించాలని కోరారు. అలాగే జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసి హాల్ అభివృద్ధి చర్యలకు అధికారులను ఆదేశించాలని కోరారు. ముందస్తుగా కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో వెంటనే హాల్ వద్ద సెక్యూరిటీ గార్డ్‌ను నియమించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వెంటనే సెక్యూరిటీ గార్డ్‌ను నియమించి, అతి త్వరలో జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు మల్లేష్, కమిటీ సభ్యులు మహేందర్, కృష్ణ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయుసీ 3194 యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఐఎన్‌టీయుసీ 3194 హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ యూనియన్ క్యాలెండర్‌ను సోమవారం డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తను ఎప్పుడు ముందుంటానని ఉద్యోగులకు ఇవ్వాలసిన ప్రమోషన్లను పూర్తిచేసేందుకు కృషి చేస్తానన్నారు. ఉద్యోగులు బాధ్యతతో పనిచేసి వైద్య ఆరోగ్యశాఖకు మంచి పేరు తీసుకొచ్చేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వర్‌రెడ్డి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. ఇటీవల రెగ్యులర్ పోస్టుల నియామకం కొరకు వ్రాత పరీక్షలు నిర్వహించిన ల్యాబ్ టెక్నీషియన్ ఏఎన్ఎం స్టాఫ్ నర్స్ ఫార్మసిస్ట్ ఫలితాలను త్వరలోనే విడుదల చేయాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు విజ్ఞప్తి చేశారు. క్యాలెండర్ ఆవిష్కరణలో మెడికల్ జేసీ చైర్మెన్ డాక్టర్ బొంగు రమేష్, హైదరాబాద్ జిల్లా సెక్రెటరీ మొగరాల శ్రీనివాస్, మహిళా యూనియన్ నాయకురాలు రామేశ్వరీ, రామలక్ష్మి, యూనియన్ రాష్ట్ర నాయకులు శ్రవణ్ కుమార్, భాస్కర్, అనిల్, బీసీ శ్రీనివాస్ నిరంజన్, ఎంహెచ్ రామారావు, భోగ ప్రకాష్, జ్ఞానేశ్వర్, ప్రమీల, హైదరాబాద్ జిల్లా నాయకులు శంకర్, యాదగిరి, రాజు, శ్రీనివాస్, శ్రీకాంత్, సంతోష్, కరీనా, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావొద్దు..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కావొద్దని ఆగాపుర పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమేరా సమ్రీన్ అన్నారు. సోమవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆగాపుర పట్టణ ప్రాథమిక కేంద్రం పరిధిలోని పారామౌంట్ హైస్కూల్, వనిత కళాశాలలో పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఒత్తిడి ఎలా అధిగమించాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమేరా సమ్రీన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. సమయానికి నిద్రపోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమయం ప్రకారం సబ్జెక్టులు చదవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటూ ఎలాంటి ఆందోళనకు విద్యార్థులను గురి చేయవద్దని కోరారు. తల్లిదండ్రులు పిల్లలపైన ఒత్తిడి తేవద్దని వారిని, పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులకు ప్రతి విషయంలో తల్లిదండ్రులు అండగా నిలవాలని కోరారు. మానసికంగా ఇబ్బందులు ఏర్పడితే సలహా కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14416ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఎం లక్ష్మి, ఆశ వర్కర్లు రజిని, ఆండాలు ,నాగమణి ,చందన, పారమౌంట్ హై స్కూల్ ప్రిన్సిపల్ పద్మ, వనిత కళాశాల కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఉమాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'బోట్ ప్రమాదంలో గాయపడిన కార్మికులకు న్యాయం చేయాలి'

తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ కాంట్రాక్ట్స్, బోట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు వి.ఎస్.బోస్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఆదివారం రాత్రి హుస్సేన్ సాగర్ వద్ద జరిగిన మహాహారతి కార్యక్రమంలో ఫైర్‌వర్క్స్ కార్యక్రమం మూలంగా గాయపడిన టూరిజం బోట్ సోర్సింగ్ కార్మికులకు ఉచితంగా వైద్య సహాయం, అలాగే సెలవులు ఇవ్వాలని వాటితో పాటు గాయపడిన ప్రతి కార్మికుడికి నష్టపరిహారం రూ.10 లక్షలు ఇవ్వాలని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కాంట్రాక్ట్, బోట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు వి.ఎస్.బోస్, ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హుస్సేన్ సాగర్‌లో జరుగుతున్న ఏలాంటి ఈవెంట్స్ అయినా వాటిలో ఫైర్‌వర్క్స్ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. ఈ ప్రమాదంలో మహేందర్ అనే కార్మికుడు ప్రాణాలకు తెగించి ధైర్యంతో స్పీడ్ బోట్‌ను నడిపి అనేక మందిని కాపాడటంలో అతను చూపిన చొరవకు అభినందనలు తెలిపారు. మహేందర్, ప్రేమ్ అనే కార్మికుడు గాయాలతో ఔట్ పేషెంట్స్‌గా చికిత్స పొందుతుండగా, ప్రణీత్, సునీల్ అనే కార్మికులు యశోద సికింద్రాబాద్ ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్స్‌గా చికిత్స పొందుతున్నారన్నారు. ఇలాంటి సంఘటనపై టూరిస్టు యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించటానికి హుస్సేన్ సాగర్‌లో ఫైర్ కార్యక్రమాలను, ప్రయివేట్ వ్యక్తులను నిషేధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీడీసీ యాజమాన్యం ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వరాదని వారు విజ్ఞప్తి చేశారు.

అవసరమైతే నేనే వస్తా..

● 'ప్రొటెక్టడ్ బై హైడ్రా' అని బోర్డులు ఏర్పాటు చేయాలి
● కబ్జాదారుల మీద కేసులు పెట్టాలి
● అధికారులు మీవద్దకే వచ్చి విచారిస్తారు
● సంబంధిత పత్రాలను చూపించాలన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్
● హైడ్రా ప్రజావాణికు భారీగా ఫిర్యాదులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రోజురోజుకు హైడ్రాకు ఫిర్యాదులు వెళ్లువెత్తున్నాయి. బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు, సంఘటనా స్థలానికి వెళ్లి విచారిస్తున్నారు. అవసరమైతే హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వయంగా వెళ్లి విచారిస్తున్నారు. మీ ఫిర్యాదులను స్వీకరించామని, అధికారులు మీ వద్దకు వచ్చిన సమయంలో అన్ని పత్రాలను చూపించాలని హైడ్రా కమిషనర్ ఫిర్యాదుదారులకు సూచిస్తున్నారు. అవసరమైతే తానే వస్తానంటూ భరోసా ఇస్తున్నారు. దాంతో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి సైతం బాధితులు తరలివస్తున్నారు. సోమవారం నిర్వహించిన మూడో ప్రజావాణికి నగరంతోపాటు ఔటర్ రింగురోడ్డు పరిధివరకూ నలువైపుల నుంచి ఫిర్యాదు దారులు వచ్చి హైడ్రా కమిషనర్‌ను కలిసి వినతి పత్రాలు అందజేశారు. చెరువులు, నాలాలు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాలకు గురి అవుతున్నాయని స్థానికుల నుంచి 78 ఫిర్యాదులు అందాయి.

ఫిర్యాదు దారుల సమక్షంలోనే గూగుల్ మ్యాప్స్ చూపించి వివరాలపై ఆరా

ఫిర్యాదు దారుల సమక్షంలోనే గూగుల్ మ్యాప్స్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించి పూర్తి వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకుంటున్నారు. అక్కడికక్కడే వారి ఫిర్యాదులను విచారించి, సంబంధిత అధికారులకు ఆయా ఫిర్యాదులను కేటాయించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని కమిషనర్ ఆదేశిస్తున్నారు. స్థానిక అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకుని, ఫిర్యాదు దారుల సమక్షంలోనే విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించారు. రెండు వారాల్లో మీ వద్దకే అధికారులు వచ్చి విచారణ చేపడతారని బాధితులకు వివరిస్తున్న కమిషనర్ సంబంధిత అధికారుల ఫోను నంబర్లను కూడా ఫిర్యాదుదారులకు ఇస్తున్నారు. 4 వారాల్లో సమస్య పరిష్కారం కాకుంటే తర్వాత తానే నేరుగా వచ్చి విచారిస్తానని చెప్పారు. కబ్జాల చెర నుంచి కాపాడిన ప్రభుత్వ భూములు, పార్కుల చుట్టూ ఫెన్సింగ్ వేసి వాటిలో ప్రొటెక్టడ్ బై హైడ్రా అని బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు కబ్జాదారుల మీద కేసులు పెట్టాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. జులై 2024 తర్వాత అనుమతి లేని నిర్మాణాలు జరుగుతుంటే వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలు పెరుగుతున్నాయనే ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో వెంటనే ఈ విషయమై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. సర్వే ఆఫ్ ఇండియా, ఎన్.ఆర్.ఎస్.సీ శాటిలైట్ ఇమేజీలతో పాటు గ్రామాలకు చెందిన మ్యాప్‌లను పరిశీలించి, ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధారించాలని సూచించారు. అమీన్‌పూర్ చెరువు, దుర్గం చెరువు, మన్సూరాబాద్ పెద్ద చెరువు, మాసబ్ చెరువు(తుర్కయాంజల్) లను ముందుగా పరిశీలించాలన్నారు.

అన్ని వ్యవస్థలను మేనేజ్‌చేసి ఇంటి స్థలాలుగా అమ్మేస్తున్నారని ఫిర్యాదు

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామం సర్వే నంబరు 119 నుంచి 220 వరకూ ఉన్న 408 ఎకరాల్లో అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయని పలువురు ఫిర్యాదు చేశారు. గతంలో 3800 మంది అక్కడ గ్రామ పంచాయతీ లే ఔట్‌లో ఇంటి స్థలాలు కొని రిజిస్టర్ చేసుకున్నామని, అయితే ఆ భూమి ప్రభుత్వానిదని తేలిందని, దాంతో తామంతా కోర్టును ఆశ్రయించామని హైడ్రా కమిషనర్‌కు వివరించారు. హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చినప్పటికీ అక్కడ వారు అన్ని వ్యవస్థలను మేనేజ్‌చేసి ఇంటి స్థలాలుగా అమ్మేస్తున్నారని పేర్కొన్నారు. ఇలా 700ల పైచిలుకు ఇళ్ల నిర్మాణం జరిగాయని, ప్రభుత్వ శాఖలు కూడా కరెంటు, తాగు నీరు, రహదారుల సౌకర్యం కల్పిస్తున్నాయని ఫిర్యాదు దారులు పేర్కొన్నారు. హైడ్రా ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని గతంలో అక్కడ ఇంటి స్థలాలు కొన్నవారు అభ్యర్థించారు.

59 జీవో ప్రకారం రెగ్యులరైజ్ చేసుకునే ప్రయత్నం

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మండలం కుంట్లూర్ (పెద్ద చెరువు) చెరువులో 2 ఎకరాల స్థలాన్ని కబ్జాచేశారని, 59 జీవో ప్రకారం రెగ్యులరైజ్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని, వెంటనే ఆ భూమిని కాపాడాలంటూ ఫిర్యాదు చేశారు. ఇదిలావుండగా నిజాంపేట మున్సిపాలిటీలోని మొదటి డివిజన్‌లో 2900 గజాల పార్కును స్థానికులు కబ్జా చేస్తున్నారని కేపీఆర్ రెయిన్‌బో కాలనీ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఈ పార్కులో వ్యాయామానికి సంబంధించిన పరికరాలు అమర్చితే వాటిని తొలగించి కబ్జా చేయబోగా తాము అడ్డుకున్నామని, అక్కడ హైడ్రా బోర్డు పెడితే పార్కును కాపాడిన వారౌతారని కోరారు.

ఎఫ్‌టీఎల్ పరిధిని పెంచారు

రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం చింతలకుంట ప్రాంతంలోని మన్సూరాబాద్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని పెంచేసి తమ ఇంటి స్థలాల్లో ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం లేదని వాసవి గ్రాడ్యుయేట్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. గతంలో ఉన్న గ్రామపంచాయతీ లే ఔట్‌ను 1993లో హుడా ఆమోదించిన విషయాన్ని గుర్తు చేశారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించవద్దు

● 30 గంటల బోనాల శ్రీనివాస్ దీక్ష విరమణ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని కోరుతూ సోమవారం ప్రజాఏక్త పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజు కు చేరుకుంది. నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును ప్రభుత్వం కొనసాగించాలని కోరారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు అభిమాన సంఘం (ఏపీ ఒంగోలు) అధ్యక్షులు నాగ ఆంజనేయులు పాల్గొని 30 గంటలుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బోనాల శ్రీనివాస్ కు నిమ్మరసం అందించి దీక్ష విరమింపజేశారు. ప్రభుత్వానికి వివిధ రూపాల్లో రానున్న రోజుల్లో నిరసనలు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఏక్తా పార్టీ నాయకులు సాంబ రవీందర్, నరేష్ దుప్పల, ఎంకే నరేందర్, రాచర్ల విష్ణు, నేలంటి మధు, కొల్ల శ్రీధర్ తెలుగు భాష అభిమానులు పాల్గొన్నారు.

మార్కెట్ రోడ్డు ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి

● ఎంసీపీ హైదరాబాద్ జిందాబాద్

నవతెలంగాణ-అంబర్‌పేట

జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తిని, జీహెచ్ఎంసీ కమీషనర్ కార్యాలయం ప్రజావాణిలో ఎంసీపీ ప్రతినిధి బృందం ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇలంబర్తి మార్కెట్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంసీపీ హైదరాబాద్ జిందాబాద్ నాయకులు మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలోని నల్లకుంట డివిజన్ కూరగాయల మార్కెట్ రోడ్డు దాదాపుగా 50-60 ఫీట్ల వెడల్పుతో ఉంది. కొంతకాలం నుంచి రోడ్డులో కొన్ని చోట్ల 25 -30 ఫీట్లకు తగ్గిపోయింది. కూరగాయల వ్యాపారస్తులు బండ్లను పూర్తిగా రోడ్లమీద పెడుతున్నారు. దీంతో రోడ్డు మీద ట్రాఫిక్ సమస్య ఎక్కువైంది. ఉదయం పూట ట్రాలీలో కూరగాయాల తెచ్చుకొని, కూరగాయాలు తీసుకున్న తరువాత కూడా రోడ్డుపై ఖాళీ ట్రాలీలు అక్కడే ఉంటున్నాయని ఈ సమస్యలతో మార్కెట్‌లో రోజు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. కొన్ని సందర్భాల్లో టూ వీలర్స్ పోవడానికి కూడా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. వారి వెంట విద్యుత్తు రిటైర్డ్ సీఈ సలహాదారులు డి. రామకృష్ణారావు, అధ్యక్షులు వి. మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి డి.మోహన్‌నాయుడు, సలహాదారులు డాక్టర్ జయసూర్య, నిర్వహణ కార్యదర్శి వీరయ్య, కోశాధికారి పి. శ్రీనివాస్‌రావు, ఇరిగేషన్ గజిటెడ్ ఆఫీసర్ రిటైర్డ్ భవానీ శంకర్, ఉపాధ్యక్షులు అశ్విన్, సహాయ కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల కండ్లల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం

● తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్



నవతెలంగాణ-మెహిదీపట్నం

రైతుల కండ్లల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిర మ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మంజూరు చేయడం లాంటి నాలుగు కీలక పథకాలు ప్రారంభించడం ద్వారా మరో ముందడుగు వేసిందని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా ప్రజలు ముఖ్యంగా అనేక మంది బీసీలు లబ్ధి పొందే అవకాశం ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని బీసీలకి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమం ఒక గొప్ప వరమన్నారు. దావోస్‌లో జరిగిన ఆర్థిక సదస్సు-2025లో ముఖ్యమంత్రి కృషితో తెలంగాణ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబ డులు రావడం అభినందనీయమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ కులాల మద్దతు కాంగ్రెస్‌కి ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలంతా స్థానిక సంస్థల ఎన్నికలలో సమర శంఖారావం పూరించి ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేసేందుకు తమ వంతు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

చర్చి వ్యవహారంలో రాజకీయం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

భారత క్రిస్టియన్ కౌన్సిల్, దళిత క్రైస్తవ ఐక్యవేదిక



నవతెలంగాణ-హిమాయత్ నగర్

హెబ్రోన్ చర్చి వ్యవహారంలో రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్ రావు, అతని అనుచరులు మోహన్ బాబు, ప్రసాద్ రావులపై వెంటనే చర్యలు తీసుకోవాలని భారత క్రిస్టియన్ కౌన్సిల్, దళిత క్రైస్తవ ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కౌన్సిల్, ఐక్యవేదిక నాయకులు బిషప్ ముల్కల భాస్కర్, రెవరెండ్ షావాలా జోసెఫ్, రెవరెండ్ ఆర్.మోజస్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 20 వేల సంఘాలు, లక్షలాది మంది క్రైస్తవ భక్తులు కలిగి ఉన్న హెబ్రోన్ చర్చి వ్యవహారంలో రాజకీయ జోక్యం తగదన్నారు. గత కొంత కాలంగా డి.రాజేశ్వర్ రావు, అతని అనుచరులు హెబ్రోన్ చర్చిలో ప్రయివేట్ సైన్యాన్ని తీసుకువచ్చి పేద దళిత క్రైస్తవులు సమర్పించే కానుకలను దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాజేశ్వర్ రావుపై ఏలాంటి దాడి జరగకపోయినప్పటికి దాడి జరిగిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఇటీవల రాజేశ్వర్ రావు చిల్లర రౌడీలను, బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ అరవింద్, డీసీపీ, ఏసీపీలతో ఫోన్ చేయించి చర్చి సొసైటీ, ట్రస్ట్ సభ్యులను బెదిరిస్తున్నారని ఆరోపించారు.

గౌడ వృత్తి దారుల సమస్యలు పరిష్కరించండి

● గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలి కట్టె విజయ్ కుమార్ గౌడ్ వినతి



నవతెలంగాణ-ముషీరాబాద్

గౌడ వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలి కట్టె విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర కమిటీ ప్రతినిధుల బృందం మంత్రి జూపల్లి కృష్ణారావును తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం యెలి కట్టె విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2లక్షల 25 వేల మంది గౌడ వృత్తి దారులు, కల్లు గీత వృత్తి మీద ఆధారపడి బతుకుతున్నారని ఈ వృత్తిలో నిత్యం ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే అందరికీ కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ కిట్స్) పంపిణీ చేయాలని కోరారు. వృత్తిలో మరణించిన, అంగవైకల్యం పొందిన కుటుంబాలకు ఇప్పటికే రూ.8 కోట్ల ఎక్స్‌గ్రేషియా పెండింగ్‌లో ఉందని వాటిని వెంటనే విడుదల చేసి వృత్తిచేసే కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలన్నారు. వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్స్ రక్షణ కవచం పంపిణీ చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు న్యాయం చేసే దానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దుర్గా గౌడ్, మూల వెంకటేశ్వర్లు గౌడ్, ఆంజనేయులు గౌడ్, బిక్కి బుచ్చన్న గౌడ్, చిత్తలూరు నారాయణ గౌడ్, పూధరీ రాజు గౌడ్, దేవేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అన్ని జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు .

'ఉద్యోగుల వయోపరిమితి పెంపుదల ఆలోచనను విరమించుకోవాలి'

● ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వయోపరిమితిని పెంచే ప్రతిపాదనకు ప్రయత్నాలు చేస్తుందని, ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగుల వయోపరిమితి వయస్సు పెంచాలనే ప్రతిపాదన వల్ల రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. గతంలో 58 ఏండ్లుగా ఉన్న రిటైర్మెంట్ వయస్సును 61 సంవత్సరాలకు పెంచారని, ఉద్యోగుల పదవి విరమణ వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందనే కారణంతో రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు రిటైర్మెంట్ వయస్సు పెంచాలనే ప్రతిపాదన సరికాదన్నారు. రాష్ట్రం లో సుమారు 45 లక్షల మంది నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నా రన్నారు. రిటైర్మెంట్ అయిన ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్లు వేసి రిక్రూట్మెంట్ చేపట్టాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఒకవేళ ఉద్యోగ వయోపరిమితి వయస్సును పెంచాలనే కుట్ర చేస్తే ఏఐవై ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు టి.సత్య ప్రసాద్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్.బాలకృష్ణ, నాయకులు మజీద్, కళ్యాణ్, అనీల్, అరుణ్ పాల్గొన్నారు.



మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న నేటి దేశ పాలకులకు శ్రమన్నా, శ్రమ చేసే మహిళన్నా గౌరవం లేదు. మహిళా హక్కులు మానవ హక్కుల్లో భాగమనే విషయం మర్చిపోతున్నారు. కాదు మర్చిపోయినట్టు నటిస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం మహిళల హక్కులను హరిస్తుంది. దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లలపై లైంగిక దాడులు, హింస బాగా పెరిగిపోయింది. మహిళలకు సమాన హక్కులు, శ్రమకు తగ్గ గుర్తింపు, సమాన పనికి సమాన వేతనం, చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ల అమలు... ఇవేవీ ప్రభుత్వాలకు పట్టడం లేదు. మహిళా కార్మికులు ఇటువంటి ఎన్నో సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉన్నారు. సీఐటీయూ జెండా నీడలో అనేక ఉద్యమాలు చేస్తున్నారు. వీరు చేస్తున్న పోరాటాలన్నింటికీ సీపీఐ(ఎం) అండగా నిలబడుతోంది. సంగారెడ్డిలో సీపీఐ(ఎం) నాల్గవ మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో మహిళా కార్మికులు చేస్తున్న పోరాటాల గురించి శ్రామిక మహిళా కన్వీనర్ రమ మానవితో పంచుకున్నారు.

ఆమె శ్రమకు విలువేది..?



మన దేశ జనాభాలో సగం మంది మహిళలలో అత్యధిక మంది సంరక్షణ, సేవా పనులు చేస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీ, ఆషా, మధ్యాహ్న భోజన కార్మికులుగా సేవలు అందిస్తున్నారు. వీరంతా స్కీం వర్కర్లుగా ఉన్నారు. అయితే వీరందరినీ ప్రభుత్వం కార్మికులుగా గుర్తించడం లేదు. ఈ పథకాలను వ్యవస్థీకృతం చేసి విస్తృత అసంఘటిత రంగ మహిళలు, పిల్లలకు ఆరోగ్య, శిశు రక్షణా సౌక ర్యాలు కల్పించాల్సిందిపోయి కేంద్ర ప్రభుత్వం ఈ స్కీంలకు నిధులను తగ్గించి, ప్రైవేటు వారికి అప్ప గించి క్రమంగా మూసేయాలని చూస్తోంది. ప్రస్తు తం కార్మిక వర్గం పరిస్థితే అధ్వాన్నంగా ఉంది. ఇక మహిళల స్థితి మరింత దారుణంగా వుంది.

హక్కులను హరిస్తున్నారు

వేతనాలు, ప్రమోషన్లు, మెటర్నిటీ బెన్‌ఫిట్స్ మొదలైన వాటిల్లో మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. ఇలా వాళ్ళకు రావల్సిన చట్టపరమైన హక్కులు ఏవీ అమలు కావడం లేదు. ఈ సమాజం ఎలాగైతే మహిళలను రెండవ తరగతి పౌరురాలిగా చూస్తుందో, ఎలాంటి సమస్యలైతే ఎదుర్కొంటున్నారో అవి పని చేసే చోట కూడా భరించాల్సి వస్తుంది. లైంగిక వేధింపులు, మౌలిక వసతుల లేమితో ఇబ్బందులు పడుతున్నారు. దేశ వ్యాప్తంగా అనేక కుటుంబాలు మహిళలపై ఆధారపడి ఉన్నట్టు అనేక లెక్కలు చెబుతున్నాయి. అంటే మహిళలు ఒంటరిగా కుటుంబాల భారాన్ని మోయాల్సి వస్తుంది. గతంలోనూ మహిళా కార్మికులకు ఒరింగిందేమీ లేదు. అయితే మొన్నటి వరకు గుడ్డికంటే మెల్ల నయం అన్నట్టు ఉండేది. అయితే ఇప్పుడు బీజేపీ వచ్చిన తర్వాత కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొస్తూ ఉన్నపాటి హక్కులు కూడా లేకుండా చేస్తోంది. దీని ప్రభావం మహిళా కార్మికులపై తీవ్రంగా పడుతుంది.

మహిళా కార్మికుల డిమాండ్స్

- మహిళల శ్రమకు తగిన గుర్తింపునివ్వాలి.
- మహిళలందరికీ పురుషులతో సమానంగా కనీస వేతనం చెల్లించాలి.
- మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, హింసను అరికట్టాలి.
- చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అసెంబ్లీ, పార్లమెంట్‌లో తక్షణమే అమలుచేయాలి.
- మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.
- పనిప్రదేశాల్లో అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేయాలి.
- గృహహింస, కులదురంహాకర హత్యలకు వ్యతిరేకంగా చట్టం చేయాలి.
- 4 లేబర్ కోడ్‌లు, విద్యుత్ సవరణ చట్టం-2022ను వెంటనే ఉపసంహరించాలి.

నిరంతర పోరాటాలు

కేంద్రం 29 కార్మిక చట్టాలను మార్పులు చేసి 4 లేబర్ కోడ్‌లుగా తెస్తామంటుంది. వీటిని రద్దు చేయాలని దేశ వ్యాప్తంగా ఉద్యమాలు జరుగు తున్నాయి. గత పదేండ్లుగా స్కీం వర్కర్లుగా ఉన్న శ్రామిక మహిళలను ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు. అలాగే పని ప్రదేశాల్లో అంతర్గ త ఫిర్యాదు కమిటీలు వేయాలని అడుగుతు న్నారు. వీటన్నింటిపై మహిళా కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన ఘటనపై ఉవ్వెత్తున ఎగిసిపడ్డారు. అలాగే కులదురహంకార హత్యలు, సామాజికంగా మహిళలపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తూనే ఉన్నారు.

సీపీఐ(ఎం) అండతో...

కాంట్రాక్ట్ కార్మికుల్లో కూడా ప్రస్తుతం మహిళ సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. స్థిరంగా ఒక దగ్గర ఉంటారు, పని బాగా చేస్తారు, తక్కువ వేతనం ఇచ్చినా సరిపోతుంది అనే ఉద్దేశంతో మహిళలను ఎక్కువగా నియమించుకుంటున్నారు. దీని వల్ల మహిళలు తీవ్రమైన శ్రమదోపిడికి గురవుతున్నారు. వీరిని పర్మినెంట్ చేయాలని కూడా నిరంతరం ఉద్యమాలు చేస్తున్నారు. భవననిర్మాణ కార్మికుల్లో మగవారికి ఒక కూలీ, ఆడవాళ్లకు ఒక కూలీ ఉంటుంది. చివరకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా ప్రమోషన్ల విషయంలో మహిళలకు అన్యాయం జరుగుతుంది. ఆశాలు, అంగన్‌వాడీలు ఇలా అందరూ తమ సమస్యలపై ఉద్యమాలు చేస్తున్నారు. వీటన్నింటిలో సీపీఐ(ఎం) అండగా నిలబడుతోంది. ఐకేపీ వీఏఓలు 84 రోజులు సమ్మె చేస్తే పార్టీ అండగా నిలబడి ఉద్యోగాలు వచ్చేలా చేసింది. రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్ కోసం అంగన్‌వాడీ 20 రోజులు సమ్మె చేశారు, మధ్యాహ్న భోజన పథకం వారు 15 రోజులు సమ్మె చేశారు. దాదాపు అందరూ విజయం సాధించారు. ప్రభుత్వ నిర్బంధాలు వచ్చినప్పుడు, సామాజిక అణచివేత జరిగినప్పుడు, ఆర్థిక ఉద్యమాలు జరిగినప్పుడు కార్మికులకు పార్టీ అండగా నిలబడింది. ■



మా శ్రమను గౌరవించాలి



12 ఏండ్ల నుండి నేను ఆషా వర్కర్‌గా చేస్తున్నా. మాకు టార్గెట్లు ఉంటాయి. అవి చేస్తేనే పారితోషికం ఇస్తారు. నెలకు ఐదుగురు గర్భిణులను ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకురావాలి. ముగ్గు రిని తెచ్చినా డబ్బులు ఇవ్వారు. ముగ్గురు ప్రభుత్వ ఆస్పత్రిలోనే డెలివరీ అవ్వాలి. ఇలా కేసును బట్టి మాకు డబ్బులు ఇస్తారు. కానీ నర్సుల మాదిరిగానే మేమూ ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు డ్యూటీ చేయాలి. ఉదయం ఏరియాలకు వెళ్ళాలి. మధ్యాహ్నం ఆస్పత్రికి వెళ్ళాలి. వారాంతపు సెలవులు ఉండవు. పండగలైనా పనిలో ఉండాల్సిందే. అంతేకాదు ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు పెట్టినా మాకు ప్రత్యేక డ్యూటీలు వేస్తారు. ఇలా మా శ్రమను దోచుకుంటున్నారు. ఎక్కడికి వెళ్ళినా చార్జీలు మావే. మా శ్రమను గౌరవించాలి. ఫిక్స్‌డ్ జీతం ఇవ్వాలి. దీనికి ఓ జీఓ ఇవ్వాలి. **- టి.యాదమ్మ,** దోమలగూడ

శ్రమకు తగ్గ ఫలితం లేదు



గత 20 ఏండ్ల నుండి పేద, నిరుపేద మహిళలను సంఘటితం చేసి వాళ్ళను పొదుపు చేసుకునే విధంగా అవగాహన కల్పిస్తున్నాము. ఒక్కో గ్రూపులో పది నుండి 15 మంది సభ్యులు ఉంటారు. వాళ్ళకు నెలకు రెండు సమావేశాలు పెడతాము. బ్యాంకుల్లో లోన్లు తీసుకుని తిరిగి కట్టే విధంగా అవగాహన కల్పిస్తాం. ఇటీవల గ్రూపుల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో జత చేయాలని చెప్పారు. కానీ దానికి సంబంధించిన సౌకర్యాలు మాత్రం ఇవ్వడం లేదు. ట్యాబ్ కొనే పరిస్థితి లేక చిన్న మొబైల్‌లోనే ఈ పనులన్నీ చేసుకుంటున్నాం. దీని వల్ల అనారోగ్య సమస్యలు వస్తు న్నాయి. ఇంత శ్రమ చేస్తున్నా వీఓఏలు చనిపోతే ఎలాంటి నష్టపరిహారం లేదు. ఈ మధ్య గ్రూపు పెట్టుకున్నప్పటి నుండి ఇప్పటి వరకు అన్నీ లెక్కలు ఇవ్వమంటున్నారు. అది కరెక్టుగా ఇవ్వక పోతే జీతం ఇవ్వరు. వాళ్ల టార్గెట్ల కోసం రాత్రీ పగలు లేకుండా ఫోన్లు చేసి పై అధికా రలు ఒత్తిడి చేస్తున్నారు. నోటికొచ్చిన బూతులు తిడుతుంటారు. ఇవన్నీ భరిస్తూ పని చేయాల్సి వస్తుంది. **- సుమలత,** నాగర్‌కర్నూల్ అధ్యక్షురాలు, ఐకేపీ వీఓఏ

మెరుపులేని 'మిరప'

(మొదటిపేజీ తరువాయి)

పెరుగుతున్నాయి. ప్రతి సీజన్‌లో కొత్త కొత్త తెగుళ్లు విస్తృతంగా సోకుతున్నాయి. గత రెండు, మూడేండ్లుగా తామర నల్లి వ్యాప్తి ఎక్కువగా ఉంటోంది. ఈ కారణంగా పెట్టుబడుల్లో గణనీయమైన పెరుగుదల ఉంది. దీనికితోడు కోత కూళ్లు కూడా అధికమవుతున్నాయి. ఎకరం మిర్చి సాగుకు దున్నుడు, కలుపుతీత, ఎరువులు, క్రిమిసంహారక మందులు, రైతు, కుటుంబసభ్యులు, పాలేర్ల శ్రమకాకుండా రూ.1.50 లక్షల వ్యయం అవుతుంది. ఒక్కో ఎకరానికి పంట బాగా వస్తే 25 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. మిర్చి కోతకు కేజీకి రూ.10 చొప్పున కూలి చెల్లిస్తున్నారు. ఏరిన మిర్చిని ఆరబోస్తే మూడు కేజీలకు ఒక్క కేజీ మాత్రమే బరువు తూగుతుంది. మిర్చిలో తాలు కాయలు ఏరినందుకు క్వింటాకు రూ.వెయ్యి ఖర్చు వస్తుంది. మొత్తంగా ఎకరానికి కోత కూళ్లు రూ.1లక్ష వరకు వస్తున్నాయి. ఇలా చూస్తే అటు పంట పెట్టుబడులు, ఇటు కోత కూళ్లు కలిపి ఎకరానికి రూ.2.50 లక్షల ఖర్చు వస్తుంది. ఎకరానికి 25 క్వింటాళ్ల దిగుబడి వేసుకుంటే క్వింటాకు రూ.10వేల చొప్పున పంట పెట్టుబడులకే పోతాయి. మనుషుల శ్రమ, పాలేర్ల జీతం ఇవన్నీ కలిపితే ప్రస్తుత ధరల్లో రైతుకు ఒక్క రూపాయి కూడా లాభం ఉండే పరిస్థితి లేదు.

పెట్టుబడులూ వచ్చేలా లేవు

గంట్ల శ్రీధర్‌రెడ్డి, రైతు, గుండెపూడి, మహబూబాబాద్ జిల్లా

ఈ ఏడాది మిర్చి పంటకు పెట్టిన పెట్టుబడులు కూడా పూడేలా లేవు. ఎకరానికి రూ.2.50 లక్షల ఖర్చు వస్తుంది. రూ.20వేలకు పైన ధర ఉంటే ఎంతోకొంత మిగులుతుంది. కానీ ప్రస్తుతం రూ.15వేలలోపు మాత్రమే ధరలున్నాయి. పరిస్థితి ఇలాగే ఉంటే ఈ ఏడాది మిర్చి రైతులు భారీ నష్టాలను చవిచూడక తప్పదు. కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణం. ఎకరానికి రూ.20వేల కౌలు చెల్లిస్తే మిగిలేది ఏమీ ఉండదు. మిర్చికి సరైన మద్దతు ధరలు కల్పించి రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

హాలో ట్రంప్‌జీ..

న్యూఢిల్లీ: అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోడీ ఫోన్ కాల్‌లో మాట్లాడారు. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇరునేతల మధ్య ఇదే తొలి ఫోన్ సంభాషణ. ట్రంప్- మోడీ ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించినట్టు తెలుస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించిన సందర్భంగా గతంలో ఆయనకు ప్రధాని మోడీ ఫోన్ కాల్‌లో అభినందనలు తెలియజేశారు. ఆ తర్వాత ఆయన అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారి ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు.

వీటిలో అమెరికాలో జన్మత్హ పౌరసత్వం లభించే హక్కును రద్దు చేస్తూ సంబంధిత పత్రాలపై సంతకాలు చేశారు. "అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మత్హ పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు" అని ట్రంప్ స్పష్టం చేశారు. దీంతో అక్కడ నివసిస్తున్న భారతీయులకు జన్మించే సంతానంపై దీని ప్రభావం ఉంటుందని నిపుణులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అయితే.. న్యాయపరమైన వలసలకే తాము పూర్తి మద్దతు ఇస్తామని ఇటీవల భారత విదేశాంగ మంత్రిత్వశాఖ వెల్లడించింది. సరైన పత్రాలు లేకుండా వలస వెళ్లే భారతీయులను చట్టబద్ధంగా తిరిగి స్వదేశానికి రప్పించేందుకు భారత్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొంది. మరోవైపు, వీసా తీసుకునేందుకు 400 రోజులు ఎదురుచూడటం అనేది కీలకమైనదే. ఇది ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపడంతో పాటు.. వీసా ఆలస్యాల వల్ల వాణిజ్యం, పర్యటక రంగం, ద్వైపాక్షిక ప్రయోజనాలూ దెబ్బతింటాయని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఇరుదేశాధినేతలు మాట్లాడుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

4.41 లక్షల మంది ఖాతాల్లో రైతు భరోసా

(మొదటిపేజీ తరువాయి)

కుటుంబ సభ్యులను నమోదు చేసింది. వచ్చే నెల నుంచి వీరికి రేషన్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయనుంది. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 72 వేల మంది పేదలకు ఇండ్ల పత్రాలను అందించిందని ప్రభుత్వం ప్రకటించింది. ఇదే విషయాన్ని మంత్రి సీతక్క మరో ప్రకటనలో తెలిపారు.

రూ.9 లక్షల కోట్ల సంపద ఫట్

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లపై క్రమంగా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఇటీవలి కాలంలో ఇన్వెస్టర్లు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారు. సోమవారం సెషన్‌లో కుప్పకూలిన మార్కెట్లతో ఒక్క పూటలోనే మదుపర్ల సంపద రూ.9 లక్షల కోట్లు పైగా హరించుకుపోయింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 900 పాయింట్లు పైగా కోల్పోగా.. నిఫ్టీ 23వేల దిగువకు పడిపోయింది. బిఎస్ఇ సెన్సెక్స్ తుదకు 824 పాయింట్లు లేదా 1.08 శాతం పతనంతో 75,366కు దిగజారింది. అదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 263 పాయింట్లు లేదా 1.14 శాతం నష్టంతో 22,829 వద్ద ముగిసింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.9.43 లక్షల కోట్లు తుడుచుకు పెట్టుకుపోయి రూ.410.08 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. దీంతో అమ్మకాల ఒత్తిడితో వరుసగా రెండో సెషన్‌లోనూ దలాల్ స్ట్రీట్ పతనాన్ని చవి చూసినట్లయ్యింది. దాదాపు అన్ని రంగాల షేర్లు నష్టాల్లో ముగిశాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ 3 శాతం, స్మాల్ క్యాప్ 4 శాతం చొప్పున నష్టపోయాయి.

ప్రతికూలాంశాలు..

అమెరికా వాణిజ్య విధానంపై అనిశ్చితి వంటి కారణాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. మరోవైపు భారత ఆర్థిక వ్యవస్థలో బలహీన సంకేతాలు మదుపర్లను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. సెప్టెంబర్ త్రైమాసికంలో జిడిపి 5.4 శాతానికి పరిమితమై.. దాదాపు రెండేండ్ల కనిష్టానికి పడిపోయింది. డిసెంబర్ త్రైమాసికంలో అదే పరిస్థితి చోటు చేసుకోవచ్చనే భయాలు ఇన్వెస్టర్లను వెంటాడుతున్నాయి. ఇదే సమయంలో కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ఫలితాలు అంచనాలను చేరకపోవడం వృద్ధి ప్రతికూలతలపై మరింత బలాన్ని చేకూర్చుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు తమ భారత ఈక్విటీలను వరుసగా విక్రయిస్తున్నారు. జనవరి 24 నాటికి రూ.64,156 కోట్లు విలువ చేసే షేర్లను ఉపసంహరించుకున్నారు.

డాలర్ దెబ్బ..రూపాయి విలవిల

11 పైసలు కోల్పోయి రూ.86.33 కనిష్టానికి

ముంబయి : ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ వెలవెల పోతోంది. భారత స్టాక్ మార్కెట్లలో తీవ్ర అమ్మకాల ఒత్తిడికి తోడు విదేశీ మారకం నిల్వలు కరిగిపోవడంతో సోమవారం అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత క్షీణించింది. డాలర్‌తో రూపాయి విలువ 11 పైసలు పతనమై డాలర్‌తో 86.33 కనిష్ట స్థాయికి దిగజారింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వాణిజ్య టారీఫ్ భయాలు రూపాయిపై ఒత్తిడిని పెంచుతున్నాయి. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో 86.35 వద్ద తెరుచుకున్న రూపాయి విలువ.. ఇంట్రాడేలో ఏకంగా 86.45 కనిష్ఠ స్థాయిని తాకింది. శుక్రవారం సెషన్‌లోనూ రూపాయి విలువ 22 పైసలు పతనమయ్యింది. స్టాక్ మార్కెట్ల వరుస పతనం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడం, ఇతర దేశీయ బలహీన సూక్ష్మ ఆర్థికాంశాలు రూపాయి విలువను ఒత్తిడికి గురి చేస్తున్నాయి. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు బ్యారెల్ ధర 0.19 శాతం పెరిగి 78.65 డాలర్లకు చేరింది. ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడానికి తోడు భారత విదేశీ మారకం నిల్వలు జనవరి 17తో ముగిసిన వారంలో 1.88 బిలియన్ డాలర్లు తరిగి 623.983 బిలియన్ డాలర్లకు పడిపోవడం భారత కరెన్సీపై ప్రతికూల ప్రభావం చూపింది. రూపాయి పతన పరిస్థితి ఇలాగే కొనసాగితే దిగుమతి ఉత్పత్తులు మరింత ప్రియం కావడంతో పాటు విదేశీ అప్పు చెల్లింపులు భారం కానున్నాయి. దీంతో ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనుంది.

వేరుశనగ రైతుల ఆగ్రహం

నవతెలంగాణ -అచ్చంపేట

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం వేరుశనగ రైతుల ఆందోళనతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు కలిసి దోచుకుంటున్నారని, తక్కువ ధరకు పంట కొనుగోలు చేస్తున్నారంటూ ఆందోళన చేశారు. మార్కెట్ చైర్మెన్, అధికారులు వ్యాపారులకు సహకరిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ కార్యాలయంలోని ఫర్నీచర్ ధ్వంసం చేశారు. మార్కెట్ కమిటీ సెక్రటరీ నర్సింహులు, చైర్‌పర్సన్ భర్త మల్లేష్‌తో వాగ్వాదం.. తోపులాట జరిగింది. ఈ క్రమంలో చైర్‌పర్సన్ రజిత భర్త చొక్కా చినిగిపోయింది. క్వింటాల్ వేరుశనగ పంటకు ప్రభుత్వ మద్దతు ధర రూ.7200 ధర ఉండగా.. వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు కుమ్మక్కై, రూ.4500 నుంచి 6500 మాత్రమే ధర పెడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టం చేసి పంట పండిస్తే దోచుకుంటున్నారని, వేరుశనగ పంట విత్తనాలు క్వింటాకు రూ.14వేలు కొని సాగు చేస్తే.. పంటకు రూ.4 వేలు, 5వేలు ఇస్తామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రమేష్, సిబ్బందితో కలిసి మార్కెట్‌కు చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతులను కార్యాలయం నుంచి బయటకు పంపించి తాళం వేశారు. రైతులు ఆవేశాలకు పోయి నష్టపోవద్దని సూచించారు. దాంతో రైతులు అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై బైటాయించారు.

సరిహద్దుల వద్ద జనసంద్రం

(మొదటిపేజీ తరువాయి)

పంపివేయడం ద్వారా గాజాను ప్రక్షాళన చేయాలన్న ట్రంప్ ప్రతిపాదనను పాలస్తీనియన్లు తీవ్రంగా ఖండించారు. యుఎన్ఆర్‌డబ్ల్యుఎ కార్యకలాపాలపై విధించిన నిషేధాన్ని ఇజ్రాయిల్ అమలు చేసినట్లైతే గాజాలో సహాయక చర్యలు పూర్తి స్థాయిలో చేపట్టడం కష్టమని యుఎన్ఆర్‌డబ్ల్యుఎ డైరెక్టర్ రోస్ వ్యాఖ్యానించారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని నూర్ షామస్ శిబిరంపై జరిగిన దాడిలో ఇద్దరు మరణించగా ముగ్గురు గాయపడ్డారు. దక్షిణ లెబనాన్‌పై ఆదివారం ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో మరణించిన వారి సంఖ్య 24కు పెరిగింది. 12మంది చిన్నారులతో సహా 134మంది గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

ఉపాధికి నిధుల కొరత

న్యూఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీవ్రమైన నిధుల కొరత వెంటాడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి ఎలాంటి అదనపు కేటాయింపులు జరపలేదు. ఫలితంగా కార్మికులకు వేతనాల చెల్లింపులో అసాధారణ జాప్యం జరుగుతోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఈ పథకం కింద వేతనాల కోసం రూ.4,315 కోట్లు ఇవ్వాల్సి ఉంది. అందుకోసం నిధుల బదిలీ ఆదేశాలు (ఎఫ్‌టీఓ) జారీ చేశారు. ఉపాధి హామీ చట్టంలోని సెక్షన్ 3 (3) ప్రకారం దినసరి వేతనాలను వారానికి ఒకసారి చొప్పున అందజేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఆలస్యమైనా పని పూర్తయిన తర్వాత పక్షం రోజులు దాటకూడదు. ఉపాధి పథకానికి మెటీరియల్ రూపంలో కేంద్రం తన వాటాగా రూ.5,715 కోట్లు బకాయి పడింది. పథకం పనుల కోసం ఉపయోగించే సామగ్రి కొనుగోలుకు అయ్యే వ్యయంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భరించాల్సి ఉంటుంది. కేంద్రం తన వాటాను విడుదల చేయడంలో జరుగుతున్న జాప్యం కారణంగా భవిష్యత్ ప్రాజెక్టులపై ప్రభావం పడుతోంది. మెటీరియల్ ఖర్చును చెల్లించడంలో జరుగుతున్న నిరంతర జాప్యం ఫలితంగా ముడి సరుకును సరఫరా చేసే స్థానిక వ్యాపారులు విముఖత చూపుతున్నారు. దీంతో పనులకు అంతరాయం ఏర్పడుతోంది. 2024 మధ్యంతర బడ్జెట్‌లో ఉపాధి పథకానికి ప్రభుత్వం రూ.86,000 కోట్లు కేటాయించింది. లోటు కన్పిస్తున్నప్పటికీ ఆర్థిక మంత్రిత్వ శాఖ బడ్జెట్‌ను సవరించలేదు. గ్రామీణాభివృద్ధి శాఖ నుండి పలు విజ్ఞాపనలు వచ్చినప్పటికీ ఆర్థిక శాఖ పట్టించుకోలేదు. పథకానికి తక్కువ నిధులు కేటాయించడంపై గత సంవత్సరం విమర్శలు చెలరేగడంతో ప్రభుత్వం స్పందిస్తూ ఇది డిమాండ్‌ను బట్టి నడిచే పథకమని, అవసరమైనప్పుడు అదనపు కేటాయింపులు జరుపుతామని తెలిపింది. ఉదాహరణకు 2020-21 ఆర్థిక సంవత్సరంలో...అంటే కోవిడ్ సమయంలో కార్మికులు పెద్ద సంఖ్యలో నగరాల నుండి స్వస్థలాల బాట పట్టారు. ఆ సమయంలో ప్రభుత్వం పథకానికి కేటాయింపును రూ.61,500 కోట్ల నుండి రూ.1,11,500 కోట్లకు పెంచింది. ఇప్పటి వరకూ ఉపాధి పథకానికి ఇంత పెద్ద ఎత్తున నిధుల కేటాయింపును పెంచిన దాఖలాలు లేవు. బడ్జెటరీ కేటాయింపులు తక్కువగా ఉండడంతో కృత్రిమంగా డిమాండ్ తగ్గుతోందని పథకాన్ని నిశితంగా పరిశీలిస్తున్న నిపుణులు, హక్కుల కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

సూర్యాపేటలో కులదురహంకార హత్య ?

(మొదటిపేజీ తరువాయి)


(ఫైల్)

నవీన్ ఇంటికి వస్తూ పోతుండేవాడు. ఈ క్రమంలో నవీన్ సోదరి భార్గవిని కృష్ణ ప్రేమించాడు. తమ ప్రేమ విషయాన్ని ఇంట్లో చెప్పగా.. కులాలు వేరు కావడంతో వీరి ప్రేమను భార్గవి తల్లిదండ్రులు అంగీకరించలేదు. ఇంట్లో నుంచి వెళ్లిపోయి ఆరు నెలల కిందట వివాహం చేసుకున్న భార్గవి, కృష్ణ మామిళ్లగడ్డలో కాపురం పెట్టారు. ప్రేమ పెండ్లిని నిరాకరించిన భార్గవి తల్లిదండ్రులు వారిని విడదీసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. కృష్ణ(బంటి)పై భార్గవి సోదరుడు నవీన్ కక్ష పెంచుకున్నాడు. ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో మహేష్ అనే మిత్రుడి నుంచి కృష్ణకు ఫోన్ కాల్ వచ్చింది. భార్యకు ఫోన్ ఇచ్చి కృష్ణ బయటకు వెళ్లాడు. రాత్రి ఆలస్యం అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో భార్గవి మహేష్‌కు పలుమార్లు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతికి చూశారు. అయినా ఫలితం లేకుండా పోయింది. రాత్రి అంతా తెలిసిన వారికి ఫోన్లు చేసి విష యం చెప్పింది. కాగా సోమవారం ఉదయం జనగాం క్రాస్ రోడ్ నుంచి పిల్లల మర్రికి వెళ్లే మూసీ కెనాల్ కట్టపై కృష్ణ మృతదేహాన్ని స్థానికులు చూసి అతని బంధువులకు చెప్పారు. వారు పోలీసులకు తెలియజేయగా.. ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మెడకు ఉరి బిగించి చంపినట్టు ఆనవాళ్లు కన్పిస్తున్నాయి. కృష్ణ ముఖంపై, శరీరంపై గాయాలున్నాయి. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఘటనా స్థలానికి డీఎస్పీ రవి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. భార్గవి సోదరుడు కోట్ల నవీన్‌ను పోలీసులు అనుమాని స్తున్నా రు. మరోవైపు మృతుడు కృష్ణ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. కాగా, భర్త హత్యకు తన అన్నతోపాటు మహేష్ కారణమై ఉంటాడని భార్గవి ఆరోపించింది. ఇందులో తన కుటుంబం పాత్ర కూడా ఉండి ఉంటుందని కన్నీరు పెట్టుకుంది. ఈ క్రమంలో ఇప్పటికే నవీన్ పోలీసు ల ఎదుట లొంగిపోయినట్టు తెలిసింది. అయితే, ఈ హత్యకు ప్రేమ వివాహ మే కారణమా? పాతకక్షలు కారణమా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేశారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి డేవిడ్ ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్ఐ బాలనాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాళేశ్వరంపై బీఆర్ఎస్‌వి తప్పుడు వాదనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసిందని విద్యుత్ జేఏసీ నేత కే రఘు అన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ చైర్మెన్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరై వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని సెంట్రల్ వాటర్ కమిషన్ ఎప్పుడూ చెప్పలేదు. గోదావరి వాటర్ డిస్ట్రిబ్యూట్ ట్రిబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పు ప్రకారం పైరాష్ట్రాలు నీటిని వాడుకున్న తర్వాత 165 టీఎంసీలు అందుబాటులో ఉంటాయని స్పష్టంగా చెప్పింది. కాళేశ్వరం అందుబాటులోకి వచ్చిన ఐదేండ్లలో ఏ సంవత్సరం కూడా 50 టీఎంసీలకు మించి నీరు ఎత్తిపోయలేదు. మహారాష్ట్ర ఒప్పుకున్న 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించి నీటిని తరలించవచ్చు. తుమ్మిడిహెట్టి వద్ద కేవలం 4 మీటర్లు అదనంగా నీటిని ఎత్తిపోస్తే సరిపోతుంది. కాని కాళేశ్వరం నుంచి మూడు దశల్లో 123 మీటర్లు ఎత్తి పోస్తున్నారు. ఫలితంగా రూ.100 కోట్లు కావాల్సిన విద్యుత్ బిల్లులు వేల కోట్లకు చేరుకున్నాయి" అని రఘు జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్‌కు లిఖిత పూర్వకంగా ఇచ్చిన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. రూ.లక్ష కోట్లకు పైగా వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన నేపథ్యంలో దాన్ని తక్కువ ఖర్చుతో మరమ్మతులు చేసి అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నించాలని అన్నారు. అదే సందర్భంలో తుమ్మిడి హెట్టి వద్ద ప్రత్యామ్నాయ ప్రాజెక్ట్ నిర్మించాలని సూచించారు.

ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని పరిష్కరించాలని డిమాండ్ : సీపీఐ(ఎం) మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదం

సంగారెడ్డి నుంచి అచ్చిన ప్రశాంత్

రాష్ట్రంలోని పేదలు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, కార్మికులు, కర్షకుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసింది. వాటిపట్ల పాలకుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టింది. కార్పొరేట్లు, బడాబాబుల ప్రయోజనాలను కాపాడుతూ ప్రజల సమస్యలను పట్టించుకోని బీజేపీ, కాంగ్రెస్ విధానాలను తూర్పారబట్టింది. ఈ మేరకు సంగారెడ్డిలోని సీతారాంఏచూరి నగర్‌లోని మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో కొనసాగుతున్న పార్టీ ప్రతినిధుల సభలో నేతలు పలు తీర్మానాలను ప్రతిపాదించారు. వాటిని బలపరుస్తూ నాయకులు మాట్లాడారు. అనంతరం మహాసభ వాటిని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆ తీర్మానాలు ఇవే..



ఉపాధి పనులను 200 రోజులకు పెంచాలి: సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకట్రాములు

రాష్ట్రంలో ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచాలనీ, కూలీలకు రోజువారీ కూలిని రూ.600కి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఉపాధికూలీలకు ఆధార్ బేస్డ్ పేమెంట్ విధానం రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రతినిధుల సభలో తీర్మానాన్ని ప్రతిపాదించారు. రాష్ట్ర నాయకులు పెద్ది వెంకట్రాములు బలపర్చారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ..వామపక్షాల ఒత్తిడితో యూపీఏ-1 ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం పేదలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. అలాంటి చట్టాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం క్రమంగా నిర్వీర్యం చేస్తున్నదనీ, ఏటేటా నిధులు తగ్గిస్తున్నదని విమర్శించారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పనులను 150 రోజులకు పెంచుతామనీ, రూ.400కు వేతనాన్ని పెంచుతామన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అమల్లోకి తేలేదని విమర్శించారు. మున్సిపాల్టీల్లో చుట్టుపక్కల గ్రామాలను విలీనం చేయడం వల్ల పేదలు ఉపాధి పనులకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ పనులను విస్తరించాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ మస్టర్ విధానాన్ని రద్దు చేయాలనీ, ఆధార్ ఆధారంగా వేతనాలు చెల్లించే విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కేంద్ర బడ్జెట్‌లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచాలని కోరారు.

మూసీలో గోదావరి నీళ్లను పారించాలి..పేదల ఇండ్ల జోలికెళ్లొద్దు : సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎమ్‌డీ.జహంగీర్

మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చొద్దనీ, మూసీ నదిలో గోదావరి నీళ్లను పారించాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎమ్‌డీ జహంగీర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తీర్మానాన్ని ప్రతిపాదించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాస్ బలపరిచారు. జహంగీర్ మాట్లాడుతూ..'మూసీ సుందరీకరణ పేరుతో ఇప్పటికే 300 ఇండ్లను తీసేశారు. వారి ఇండ్ల వల్ల మూసీ ప్రవాహానికి ఎలాంటి అడ్డంకి లేదు. పేదల జోలికి వెళ్లొద్దు. హైదరాబాద్‌లో పేదలకు అన్యాయం జరుగకుండా..ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకు మూసీ మురికి నీళ్లను దూరం చేసేలా ప్రణాళికలు రూపొందించాలి. కంపెనీల రసాయన వ్యర్థాలను మూసీలో కలుపకుండా చర్యలు తీసుకోవాలి. హైదరాబాద్‌లో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి. గోదావరి నీళ్లను మూసీలో పారించాలి. దాని వల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతులకు మేలు చేసినట్టు అవుతుంది...' అని ప్రతిపాదించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛమైన మూసీని కోరుకుంటున్నామన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో రియల్టర్లకు భూములను కట్టబెట్టే యత్నాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. వేలాది ఇండ్లను తొలగించాలనే నిర్ణయాన్ని తప్పుబట్టారు. మూసీ ప్రవాహానికి అడ్డంగా ఉన్న ఇండ్లను తొలగించడానికి తమకు అభ్యంతరం లేదన్నారు. అయితే, నిర్వాసితులకు కోరుకున్న పద్ధతిలో పరిహారమిచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్

పంటలకు కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) నాలుగో మహాసభలో ఆయన ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. దీన్ని రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి బలపరిచారు. ఈ సందర్భంగా టి.సాగర్ మాట్లాడుతూ...పంటలకు కనీస మద్దతు ధరల నిర్ణయం రాష్ట్రాల జాబితాలో ఉందని గుర్తుచేశారు. ఆ మేరకు ధరల నిర్ణయాక సంఘాన్ని ఏర్పాటు చేసి ఉత్పత్తి ఖర్చుల వివరాలను సేకరించి దానికి 50 శాతం కలిపి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరల చట్టాన్ని శాస్త్రీయంగా రూపొందించాలంటూ 2020 నుంచి దేశవ్యాప్తంగా రైతులు ఆందోళన చేస్తున్నారని చెప్పారు. దీనిపై మోడీ హామీనిచ్చి ఏడాది గడుస్తున్నా ఆ చట్టాన్ని ఆమోదించకపోవగా పరోక్షంగా అశాస్త్రీయ పద్ధతిలో ధరలను నిర్ణయించి రైతులకు ఏటా రూ.5 లక్షల కోట్ల మేర నష్టాన్ని కలిగిస్తున్నారని వాపోయారు. తద్వారా కార్పొరేట్లకు లాభాలు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మూడో వంతు వ్యవసాయాన్ని 20 లక్షల మంది కౌలు రైతులు సాగు చేస్తున్నారని గుర్తుచేశారు. వారిని పాలకులు సాగుదారులుగా గుర్తించకపోవడం శోచనీయమన్నారు. కేంద్రం నిటి అయోగ్ ద్వారా రాష్ట్రాలకు కౌలు చట్టాలు చేయాలని నమూనా చట్టాన్ని పంపిందని గుర్తుచేశారు. అన్ని రాష్ట్రాల్లోనూ ఆ ప్రకారం కౌలుదారుల పేర్లు నమోదు చేస్తున్నప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో కౌలు రైతులను గుర్తించకపోవడం దుర్మార్గమన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా కౌలుదారీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పేదలకు ఇంటిస్థలాలు కేటాయించాలి.. నిర్మాణానికి రూ.15 లక్షలివ్వాలి : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

పేదలకు ఇండ్ల స్థలాలను కేటాయించాలనీ, ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు ఇవ్వాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు తీర్మానాన్ని ప్రతిపాదించారు. పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌రెడ్డి బలపరిచారు. ఈ సందర్భంగా జి.నాగయ్య మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ప్రజలకు మోసం చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని చెప్పి ఏడాది దాటిపోయిందన్నారు. ఇప్పటివరకూ మూడు సార్లు దరఖాస్తులు స్వీకరించి నేటికీ ఇవ్వలేదన్నారు. మొదట ఇంటి స్థలం ఉన్నవారి ప్రాధాన్యత ఇస్తామని చెప్పగా అది ఆచరణలో పట్టాలెక్కలేదన్నారు. రాష్ట్రంలో 2.24 లక్షల ఇండ్లను ప్రధానమంత్రి ఆవాసయోజన పథకం కింద ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదనీ, క్షేత్రస్థాయిలో ఎక్కడ పంపిణీ చేసిందనేది స్పష్టత లేదని చెప్పారు. మధ్యదళారులు, బ్రోకర్ల వల్ల లబ్దిదారులు నష్టపోతున్నారన్నారు. ఇంటిస్థలం లేనివారికి 120 గజాల జాగా ఇవ్వాలనీ, ఇంటినిర్మాణానికి రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్ల కేటాయింపులో మంత్రులు, ఎమ్మెల్యేల జోక్యాన్ని తొలగించి.. అఖిలపక్షం కమిటీల ఆధ్వర్యంలో లబ్దిదారులను ఎంపికచేయాలని సూచించారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్నవారిపై కేసులు ఎత్తివేయాలనీ, అర్హులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణ పథకాలను ఒకే గొడుగు కిందకు తేవాలని కోరారు.

కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్

రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని నిర్ణయించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తీర్మానాన్ని ప్రతిపాదించారు. దీన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మల్లికార్జున్ బలపరిచారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేటు సెక్టార్‌లో సుమారు 2 కోట్ల మంది పనిచేస్తున్నారని తెలిపారు. కనీస వేతనాలు లేక వారందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. గత కాలంలో సగటున ఏడాదికి ద్రవ్యోల్బణం ఆరు శాతంగా ఉందనీ, ఆహార ద్రవ్యోల్బణం 8.3 శాతంగా ఉందనీ, ధరలు 200 శాతం పెరిగాయని గుర్తుచేశారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల ఆహార ఖర్చు భారీగా పెరిగిందని వివరించారు. అయితే, ధరల పెరుగుదలకు వేతనాలు పెరగకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు అర్థాకలితో జీవిస్తున్నాయని వాపోయారు. రాష్ట్రంలో కనీస వేతనాలు రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకే ఉన్నాయని తెలిపారు. అయితే, కేంద్ర ప్రభుత్వం 2018లో ఫ్లోర్‌లెవల్ మినిమమ్ వేజ్ రూ.178 చొప్పున నెలకు రూ.4,628 ఉంటే సరిపోతుందని కంపెనీలకు ఆయుధాన్ని ఇచ్చిందన్నారు. రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాల జీవోలను విడుదల చేయాలనీ, పెరిగిన ధరలు, ఖర్చులకు అనుగుణంగా కనీస వేతనాన్ని రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మహిళలపై దాడులు, నేరాలను అరికట్టాలి
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.జ్యోతి

దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను, నేరాలను అరికట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రతినిధుల సభలో తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ తీర్మానాన్ని సీనియర్ నాయకులు పి.సోమయ్య బలపర్చారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ..2014లో మహిళలపై 14,417 నేరాలు జరగ్గా..బీఆర్ఎస్ పాలనలో 20 వేలకు పెరిగాయనీ, 2022లో అయితే 22066 దాడులు జరిగాయని ప్రభుత్వ నివేదికలే చెప్పాయని ఆందోళన వెలిబుచ్చారు. హైదరాబాద్‌లో ఏటా 3,500 మంది మహిళలు, అమ్మాయిల విక్రయాలు జరుగుతున్నాయంటే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చునన్నారు. కేంద్రస్థాయిలో 1023 మహిళా కోర్టులు ఏర్పాటు చేయగా అందులో 754 మాత్రమే పనిచేస్తున్నాయని వివరించారు. 2023 నాటికి 52 శాతం కేసులే పరిష్కారం అయ్యాయన్నారు. రిజిస్టర్డ్ కేసులు పరిష్కారం కావాలంటే మరో ఐదేండ్లు పడుతుందని ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్ సంస్థ తెలిపిందని గుర్తుచేశారు. మహిళలపై దాడులు అరికట్టడానికి మహిళాసంఘాలు, అన్ని పార్టీలతో అఖిల సమావేశాలు నిర్వహించాలనీ, అందులో వచ్చిన సూచనల ఆధారంగా భవిష్యత్‌లో నేరాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న నేరాలను నిర్ణీత కాలవ్యవధిలో విచారించాలనీ, పనిప్రదేశాలు, కాలేజీలలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. సినిమాలు, సీరియళ్లలో మహిళలపై అశ్లీల చిత్రీకరణ ఆపాలనీ, పోర్న్‌సైట్లను నిషేధించాలని డిమాండ్ చేశారు. బెల్టు షాపులను మూసేయించాలనీ, గుడుంబా విక్రయాలను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. అన్నిచోట్లా వీధిలైట్లను ఏర్పాటు చేయించి విస్తృతంగా పెట్రోలింగ్ చేయించాలని డిమాండ్ చేశారు.



ఎర్రజెండా...

ఎర్రజెండా ఎక్కడిప్పుడు
కాషాయ కసాయి మూకల
వెక్కిరింపు ఇది

ఎర్రజెండే లేకపాయే
కమ్యూనిజం కలేనాయే
కాలం చెల్లిన సిద్ధాంతమేనాయే
మరి, ఎందుకా ఉలికిపాటు
ఎందుకా ముప్పేట దాడి

అఖరికి,
అమ్మవారి మెడలో
ఎర్ర వస్త్రం
నీ ఒంట్లోని
రక్తం
ఏది చూసినా
ఎందుకా హైరానా

ఓరి పిచ్చోడా..
ఎర్రజెండా
ఎక్కడో లేదురా
పేదోడి కంచంలో
ప్రతి అన్నం మెతుకూ
ఎర్రజెండే

పాలకులు అమలు చేస్తున్న
ప్రతి సంక్షేమ పథకం
ఆ జెండా పుణ్యమే

అధికారం పీఠంపై
తైతక్కలాడుతూ
భూ స్వాముల,
పెట్టుబడిదారుల
సేవలో తరిస్తూ
ప్రజలను ఓట్లుగా చూసిన
పాలకుల పీచమణిచి
పేదోడి పాదాల వద్దకు తెచ్చిన
ఘనత ఆ ఎర్రజెండాదే

అన్నార్తులు
అభాగ్యులుండని
సమసమాజమే
లక్ష్యంగా సాగుతుంది

ఆ బాటలో
ఎన్ని పోరాటాలు
ఎన్ని త్యాగాలు
ఎన్ని బలిదానాలు

ఈ భూ మండలంలో
అనంతకోటి విశ్వంలో
కమ్యూనిస్టును మించిన
యోధుడెవడు
మార్క్సిస్టును మించిన
మహనీయుడెవడు

ఒళ్లంతా ఛిద్రమై
రక్తం ఏరులై
రుధిర వర్ణంగా మారిన
చొక్కానే
ఎర్రజెండాగా ఎగురవేసి
విప్లవం అజేయమని నినదించే
గుండె ధైర్యం ఎవడితరం

శరీరాన్ని చీల్చుతున్నా
తూటాలు దిగుతున్నా
నిప్పులు వాన కురుస్తున్నా
ఎదురెళ్లడం, ఎదిరించడం
ఎవడి తరం

ఒక్క కమ్యూనిస్టుకే సాధ్యం
మార్క్సిస్టుతోనే సుసాధ్యం

అందుకే
మేం హ్యూమనిస్టులం
మేం కమ్యూనిస్టులం
సమ సమాజ స్థాపనకు
కంకణబద్ధులై
మరో ప్రపంచంకై
సాగుతున్న
మార్క్సిస్టులం
మార్క్సిస్టులం
మార్క్సిస్టులం

విప్లవం వర్ధిల్లాలి
విప్లవం వర్ధిల్లాలి

- ఎం.విష్ణు ప్రసాద్

ఇంటర్వ్యూలు

ధరణిపై పోరాడాం రైతులకు భూములు ఇప్పించాం

కె.రాజయ్య, సీపీఐ(ఎం) కొండాపూర్ మండల కార్యదర్శి



సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మునిదేవునిపల్లి రైతులకు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చేతులమీదుగా అసైన్డ్ భూములను అప్పటి ప్రభుత్వం ఇచ్చింది. పట్టాలను కూడా అందజేసింది. అయితే గత కేసీఆర్ సర్కారు ధరణి పోర్టల్‌లో ఆ భూములను చూపలేదు. వాటిని పారిశ్రామిక అవసరాలకు కేటాయించాలని బీఆర్ఎస్ ప్రభుత్వం యత్నించింది. స్థానిక నాయకులూ ప్రభుత్వానికి వత్తాసు పలికారు. మేం దీన్ని చూస్తూ ఊరుకోలేదు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులందర్నీ సమీకరించాం. ఎమ్ఆర్‌ఓ కార్యాలయాన్ని ముట్టడించాం. ఆ తర్వాత పోరాటంలో భాగంగా 12 కిలోమీటర్లు పాదయాత్రగా కలెక్టరేట్‌కు వెళ్లి ధర్నా చేశాం. ఆర్డీఓ, కలెక్టర్‌తో మాట్లాడి రైతుల పేరిట భూములను ఎక్కించి పట్టాలివ్వాలని వాదించాం. పోరాటాలు చేశాం. 97 మందికి పట్టాలిప్పించడంలో విజయం సాధించాం. ధరణిలో ఆ రైతుల పేరిట ఆ భూములను ఎక్కించడంలో సక్సెస్ అయ్యాం. దీంతో రైతులకు, ప్రజలకు సీపీఐ(ఎం)గా మరింత దగ్గరయ్యాం. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని అదే మండలంలోని మాందాపూర్‌లోనూ 327 ఎకరాలకు సంబంధించి 310 మంది రైతులతో భూపోరాటం ప్రారంభించాం. గ్రామసభ పెట్టినట్టు..రైతులు వ్యవసాయానికి ఆ భూములు పనికిరావన్నట్టు రాసినట్టు అధికారులు రికార్డుల్లో రాసి వాటిని పరిశ్రమలకు కేటాయించాలని చూస్తున్నారు. ఇది అన్యాయం. ఏ రైతులు రాసిచ్చారో చూపండి అంటే అధికారులు చూపించట్లేదు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పేదలకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారు. ఇప్పుడు మాట మార్చారు. భూములు కోల్పోతున్న రైతులకు ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రచారం చేస్తున్నారు. కొండాపూర్ ప్రాంతంలో దాదాపు 15 పరిశ్రమల ఏర్పాటు కోసం భూములు సేకరించారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఇవ్వలేదు. ఆ కంపెనీల్లో స్థానికేతరులే పనిచేస్తున్నారు. ఆ 310 మంది రైతులకు న్యాయం దక్కే దాకా పోరాడుతాం.

నిబంధనలను తుంగలో తొక్కి త్రిబుల్‌ఆర్

రూ.మూడు, నాలుగు కోట్ల విలువైన భూములకు రూ.25 లక్షలు ఇస్తామంటే ఎలా?

దివీస్ కంపెనీ భూముల కోసం రైతుల భూముల్లోకి మళ్లించడం దుర్మార్గం : బూర్గు కృష్ణారెడ్డి, సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు



యాదాద్రి భువనగిరి జిల్లాలో నిబంధనలను తుంగలో తొక్కి రీజినల్ రింగు రోడ్డు(ఆర్ఆర్ఆర్) వేసేందుకు కుట్ర జరుగు తున్నది. ఓఆర్ఆర్ నుంచి కనీసం 40 కిలోమీటర్ల తర్వాతనే ఆర్ఆర్ఆర్ వెళ్లాలి. ఇప్పుడు దివీస్ కంపెనీ కోసం ఆ అలైన్‌మెంట్‌ను 28 కిలోమీటర్లకు కుదించారు. ఆ కంపెనీలో నుంచి ఆర్ఆర్ఆర్ వెళ్లకుండా చూసేందుకు అలైన్‌మెంట్ మార్చారు. ఆ కంపెనీ కోసం చౌటుప్పల్ పట్టణాన్ని రెండు భాగాలుగా చీల్చే ప్రతిపాదనలు దుర్మార్గం. ఎట్టిపరిస్థితుల్లోనూ దీన్ని అంగీకరించం. దీనివల్ల ఎంతో మంది రైతులు భూముల్ని కోల్పోతున్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 181 ఎకరాలు పోతున్నది. భూములనే నమ్ముకున్న యాదవ కుటుంబాలకు చెందిన 68 ఎకరాలు, 120కిపైగా ప్లాట్లను కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొంది. గజం ప్లాటు 25 వేలకుపైగా ఉన్నది. ఒక్కో ఎకరం రూ.3 నుంచి రూ.4 కోట్లు పలుకుతున్నది. పరిహారం కింద రైతులకు ఒక ఎకరానికి రూ.34 లక్షల మాత్రమే ఇస్తానని ప్రభుత్వం చెబుతున్నది. అంటే ప్రభుత్వం ఇచ్చే సొమ్ముతో చౌటుప్పల్‌లో బాధిత కుటుంబాలకు 100 గజాల జాగా కూడా రాదు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాం నుంచి కొట్లాడుతున్నాం. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు బహిరంగ మార్కెట్ ప్రకారం పరిహారం ఇప్పిస్తామనీ, 60 కిలోమీటర్ల అవుతలికి మారుస్తామని చెప్పారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టించుకోవడంలేదు. ఇప్పటికే పలుమార్లు వినతిపత్రాలిచ్చాం.

మొదట్లో సానుకూలంగా మాట్లాడిన వారు ఇప్పుడు ముఖం చాటేస్తున్నారు. రైతులకు, ఇండ్లు కోల్పోతున్నవారికి మార్కెట్ వాల్యూ ప్రకారం పరిహారం ఇవ్వాల్సిందే. ఓఆర్ఆర్ నుంచి 60 కిలోమీటర్ల అవతలికి మార్చాల్సిందే. బాధితులకు న్యాయం దక్కేదాకా పోరాటం చేస్తాం. జేఏసీని కూడా ఏర్పాటు చేశాం. పోరాట తీవ్రతను పెంచుతున్నాం.

మిర్చి రైతుల పక్షాన కొట్లాడుతున్నాం

ఎమ్‌డీ గఫూర్, సీపీఐ(ఎం) ములుగు జిల్లా నాయకులు



వాజేడు వెంకటాపురం ప్రాంతంలో మిర్చివ్యాపారి 2 కోట్ల సరుకుని కొని డబ్బులివ్వకుండా రైతుల్ని మోసం చేసే ప్రయత్నం చేశాడు. దీనిపై పోరాటం చేశాం. ఎస్పీ గౌస్ ఆలంకు దీనిపై ఫిర్యాదు చేసి వ్యాపారిని అరెస్టు చేయించాం. ఎస్పీ సమక్షంలో రైతులకు డబ్బులిప్పిం చేందుకు వ్యాపారితో ఒప్పంద పత్రం రాయించాం. ములుగు మండలంలోని ఏడు గ్రామాల్లో 300 మంది రైతుల నుంచి ఖాసీందేవిపేటకు చెందిన వ్యాపారి ఎమ్‌డీ. ఇబ్రహీం 10 కోట్ల విలువైన మిర్చిని కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడు. వ్యాపారి మోసంతో ఇప్పటికే ఓ మిర్చి రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఏడు గ్రామాల రైతులు ఆర్థిక నష్టాల్లోకి కూరుకు పోయారు. ఏడేండ్ల తర్వాత కాలం మంచిగా అయ్యి పంట మంచిగా చేతి కొచ్చిందనీ, రేటు కూడా బాగా ఉందని రైతులు సంబరపడ్డారు. కానీ, ఇంతలోనే వ్యాపారి ఇలా మోసం చేయడంతో వారు తట్టుకోలేక పోతున్నారు. దీనిపై సీపీఐ(ఎం)గా రైతులతో కలిసి ధర్నాలు నిర్వహించాం. ఎస్పీ, కలెక్టర్, డీజీపీలకు ఫిర్యాదు చేశాం. జాతీయ రహదారిపై పెద్దఎత్తున ఆందోళన చేపట్టాం. మరోవైపు అతనిపై నిఘాపెట్టి పోలీసులు అరెస్టు చేశారు. కేసు నడుస్తున్నది. రైతులకు న్యాయం జరిగేదాకా కొట్లాడుతాం. ప్రభుత్వం సరైన మార్కెటింగ్ వ్యవస్థను కల్పించకపోవడం, మద్దతు ధర కల్పించకపోవడం వంటి వాటి వల్లనే ఇలాంటివి చోటుచేసు కుంటున్నారు. మార్కెటింగ్ సౌకర్యాలు, గిట్టుబాటు ధర కోసం కూడా నికరంగా పోరాడుతాం. ఇలాంటి సమస్యలపై పోరాడు తున్నది ఎర్రజెండా పార్టీలే. రైతుల సమ స్యలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు పట్టవు. అవి అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారంలో లేప్పుడు మరోలా వ్యవహరిస్తున్నాయి.

ఉల్లాసంగా..ఉత్సాహంగా...

సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల్లో సోమవారం మధ్యాహ్నం భోజన విరామంలో డెలిగేట్స్ సందడి చేశారు. ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలకు స్టెప్పులేశారు. చిన్నా పెద్ద...ఆడ, మగ తేడా లేకుండా ఆడి పాడారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఐద్వా నేత మల్లు లక్ష్మి ప్రోత్సాహంతో మహిళా డెలిగేట్స్ ఉత్సాహంగా డ్యాన్స్ చేశారు. సీనియర్ నాయకులు సైతం చిన్నపిల్లల్లా కలిసి ఆడారు. 'పల్లె పల్లె ఎగరాలే ఎర్ర జెండా... మా గల్లి గల్లి ఎగరాలే ఎర్ర జెండా', 'ఎర్రజెండెర్రజెండ ఎన్నీయల్లో ఎర్రెర్రనదీ జెండెన్నీయల్లో ', అమర జీవి మల్లు స్వరాజ్యం రాసిన 'ఎర్రపూల వనములోన పువ్వే రాలిందో నగా దారిలో...' ఆజాదీ హిందీ సాంగ్ ...'సంగారెడ్డి గడ్డపై సీపీఐ(ఎం) సభలంటా..' పాటలకు ఉత్సాహంగా డెలిగేట్స్ ఎర్ర జెండా చేత పట్టి సందడి చేశారు. ఒకవైపు మహిళా ప్రతినిధులు. మరోపక్క మేల్ డెలిగేట్స్ ఆటపాటలతో మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళా నేతలు మల్లు లక్ష్మి, ఎస్ రమ , జయలక్ష్మి, మాచర్ల భారతి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జాన్‌వెస్లీ, చుక్క రాములు, పోతినేని సుదర్శన్, టి.సాగర్, పాలడుగు భాస్కర్‌తో పాటు స్కైలాబ్ బాబు, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జయరాజు ఇతర నాయకులు ఉత్సాహంగా స్టెప్పులేశారు.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల దృశ్యమాలిక


ప్రతినిధుల్లో జోష్
కట్ల నర్సింహ
మూడ్ శోభన్




ఆడుతూ.. పాడుతూ ఎస్. వీరయ్య, జాన్‌వెస్లీ


బి. మల్లేశ్
ప్రతినిధుల ఆటాపాట
ఆటాడుతున్న మహిళా ప్రతినిధులు


కోట రమేశ్


ఎస్ఎఫ్ఐ మాజీ, ప్రస్తుత ప్రతినిధుల బృందం


చర్చల్లో దయాకర్ రెడ్డి
నవతెలంగాణ పత్రికను వీక్షిస్తున్న ప్రతినిధులు
నవతెలంగాణ పత్రికను షీట్లపై అమరుస్తున్న సిబ్బంది
పూసం సచిన్
ఆర్. వెంకటేశ్
హాజరైన ప్రతినిధులు

బిజినెస్

సెబీ కొత్త చీఫ్ కోసం దరఖాస్తులు




ముంబయి : స్టాక్ మార్కెట్ల రెగ్యులేటరీ అయినా సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) కొత్త చీఫ్ కోసం కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ప్రస్తుత వివాదస్పద ఛైర్‌పర్సన్ మాధాబి పురి బచ్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనుంది. కార్పొరేట్లతో మాధాబి అంటకాగారాని.. పరస్పర ప్రయోజనాలకు పాల్పడ్డారని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ గతేడాది ఓ రిపోర్ట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. మాధాబీ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనుంది. సెబీ ఛైర్‌పర్సన్ కోసం ఆసక్తి కలిగిన వారు ఫిబ్రవరి 17 లోపు దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ఆర్థిక శాఖ సూచించింది. 50ఏండ్లపై బడిన వారు 25 ఏండ్ల అనుభవం కలిగిన వారు ఈ పోస్టుకు అర్హులని తెలిపింది. న్యాయ, ఫైనాన్స్, ఆర్థిక, అకౌంటెన్సీలో ప్రత్యేక పరిజ్ఞానం కలిగి ఉండాలని పేర్కొంది. సెబీ ఛైర్‌పర్సన్ పదవికి ఇబ్బంది కలిగించేలా ఆర్థిక, ఇతర ప్రయోజనాలు పొందుతూ ఉండ కూడదని కేంద్రం తెలిపింది.

రూ.85 లక్షల వరకు విద్యా రుణం : టాటా క్యాపిటల్

హైదరాబాద్ : రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థులు సన్నద్ధమవుతున్న తరుణంలో విద్యా రుణ పరిష్కారాలను అందించనున్నట్లు ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ టాటా క్యాపిటల్ లిమిటెడ్ (టిసిఎల్) తెలిపింది. తన విద్యా రుణ ఆఫర్లతో కుటుంబాల ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి అడుగులు వేస్తోన్నట్లు పేర్కొంది. దేశ, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి వారి ఆర్థిక అవసరాలను అర్థం చేసుకోవడం ద్వారా సౌకర్యవంతమైన విద్యా రుణాలను అందిస్తోందని ఆ సంస్థ రిటైల్ ఫైనాన్స్ సిఒఒ వివేక్ చోప్రా పేర్కొన్నారు. రూ.85 లక్షల వరకు పూచీకత్తు లేని రుణాలను అందించనున్నట్లు తెలిపారు.

అరుణ్ ఐస్‌క్రీమ్స్ ఉత్పత్తిలో మరో మైలురాయి

గోవిందపూర్ ప్లాంట్‌లో 1.27 లక్షల కిలోలకు చేరిక



నవ తెలంగాణ – హైదరాబాద్

హట్సన్ అగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్‌కు చెందిన ఐస్‌క్రీమ్ బ్రాండ్ అయిన అరుణ్ ఐస్ క్రీమ్స్ సంగారెడ్డి సమీపంలోని తమ గోవిందపూర్ యూనిట్‌లో ఉత్పత్తిని పెంచినట్లు వెల్లడించింది. లక్ష కిలోలుగా ఉన్న తయారీ సామర్థ్యాన్ని ఇటీవల క్రమంగా 1.27 లక్షల కిలోలకు చేర్చినట్లు హట్సన్ జిఎం మార్కెటింగ్ సెంథిల్ తెలిపారు. దేశంలో తమకు మూడు ఐస్‌క్రీం యూనిట్‌లు ఉండగా.. అందులో ఒక్కటి గోవిందపూర్‌లో 113 ఎకరాల్లో ఏర్పాటు చేశామన్నారు. ఈ ఐస్‌క్రీమ్ వ్యాపార విభాగంలో ప్రతీ ఏడాది 13 శాతం వృద్ధిని సాధిస్తున్నామన్నారు. హట్సన్ మొత్తం వ్యాపారంలో పాలు రూ.5,000 కోట్లు, హట్సన్ పెరుగు రూ.1700 కోట్లు, ఐస్‌క్రీం రూ.1100 కోట్లు చొప్పున కలిగి ఉన్నామన్నారు. తమకు ఐస్ క్రీం విభాగంలో 25 శాతం మార్కెట్ వాటా ఉందన్నారు. ఈ ఏడాది బిలియన్ డాలర్ల కంపెనీగా చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతుల నుంచి ప్రతీ రోజు 34 లక్షల లీటర్ల పాలను సమీకరిస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చిత్తూరు, హైదరాబాద్‌లోనూ పాల ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయన్నారు."ఈ ఉత్పత్తి మైలురాయిని చేరుకోవడం, మా కార్యకలాపాల్లో అధునాతన సాంకేతికత, స్థిరత్వం పట్ల మాకు ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. గోవిందపూర్ ఫ్యాక్టరీ సౌకర్యం, బాధ్యతాయుతమైన అభివృద్ధి, నాణ్యత హామీ పట్ల మా దృక్పథానికి ఒక సంకేతం." అని హట్సన్ అగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్ ఛైర్మన్ ఆర్. జి. చంద్రమోగన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

విక్టోరియాస్ సీక్రెట్ 11 స్టోర్లకు విస్తరణ

హైదరాబాద్ : ప్రీమియం బ్యూటీ ఉత్పత్తుల సంస్థ విక్టోరియాస్ సీక్రెట్ దేశంలో తన 11వ స్టోర్‌ను హైదరాబాద్‌లోని నెక్సస్ మాల్‌లో ప్రారంభించినట్లు అపెరల్ గ్రూప్ తెలిపింది. బ్రాండ్ కార్యకలాపాలను వినియోగదారులకు ప్రపంచ స్థాయి షాపింగ్ అనుభవాన్ని అందించడంలో అపెరల్ నిబద్ధతను ఇది మరింతగా పునరుద్ఘాటిస్తుందని అపెరల్ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ తుషార్ వేద్ పేర్కొన్నారు. ప్రీమియం బ్యూటీ ఉత్పత్తులను పొందే అవకాశం అందించడానికి వీలు కల్పిస్తుందన్నారు.

రాష్ట్రంలో ఎంఎస్ఎంఇ రుణాలపై దృష్టి : ఫ్లెక్సీలోన్స్

హైదరాబాద్ : డిజిటల్ లెండింగ్ వేదిక ఫెక్సీలోన్స్.కమ్ తెలంగాణలో తమ రుణాల జారీ పెంపు ప్రణాళికలను ప్రకటించింది. గతేడాది 2024లో రాష్ట్రంలో రూ.200 కోట్ల పైగా రుణాలను పంపిణీ చేసినట్లు పేర్కొంది. దాదాపుగా 22వేల దరఖాస్తులను అందుకున్నట్లు తెలిపింది. ఈ ఏడాది ఎంఎస్ఎంఇ రుణాలపై దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు ఆ సంస్థ సహ వ్యవస్థాపకులు మనీష్ లూనియా పేర్కొన్నారు. వ్యాపార రుణాలను మరింత సులభతరం చేస్తున్నామన్నారు.

ఇసుజు మోటార్స్ విస్తరణ

హైదరాబాద్ : తెలంగాణలో తన సర్వీసు సేవలను విస్తరించినట్లు ఇసుజు మోటార్స్ ఇండియా తెలిపింది. తమ వినియోగదారుల కొరకు ఖమ్మంలో అధీకృత సర్వీసు భాగస్వామిగా బియాండ్ ఆటో కేర్‌ను నియమించినట్లు వెల్లడించింది. ఇది రాష్ట్రంలో ఇసుజుకు 3వ టచ్‌పాయింట్ అని ఆ కంపెనీ డిప్యూటీ ఎండి టోరు కిషిమోటో తెలిపారు. ఈ ప్రాంతములో ఇసుజు వినియోగదారులకు అంతరాయంలేని సహకారాన్ని అందించుటకు ఇక్కడ ఆధునిక పనిముట్లు, అసలైన విడిభాగాలు, ల్యూబ్స్, సుశిక్షితులైన సిబ్బంది ఉంటారన్నారు.

ఎల్‌జి నుంచి సరికొత్త సౌండ్‌బార్స్

న్యూఢిల్లీ : వైర్ లెస్ డాల్బీ అట్మోస్, ట్రూ వైర్ లెస్ రియర్ సరౌండ్ స్పీకర్స్‌తో సరికొత్త ఎస్95టిఆర్, ఎస్90టివై సౌండ్‌బార్స్‌ను విడుదల చేసినట్లు ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ తెలిపింది. 810వాట్ కలిగిన ఈ సౌండ్ బార్స్ ధరలను రూ.84,990, రూ.69,990గా నిర్ణయించామని ఆ కంపెనీ ప్రతినిధి బ్రియాన్ జంగ్ పేర్కొన్నారు. సౌండ్ నాణ్యత, వినూత్నమైన ఫీచర్లు, నాజూకైన, ఆధునిక డిజైన్‌తో హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తాయన్నారు.

ముడా స్కాం కేసులో సీఎం భార్య, మంత్రికి ఈడీ నోటీసులు

- హైకోర్టు స్టే

బెంగళూరు : మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) సైట్ల కేటాయింపు స్కాంలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య బిఎం పార్వతి, మంత్రి బైరతి సురేష్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. దీనిపై కర్నాటక హైకోర్టు స్టే విధించింది. బెంగళూరులోని శాంతినగర్‌లో ఈడీ ప్రాంతీయ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 11:00 గంటలకు విచారణకు హాజరుకావాలని నోటీసు జారీ చేసింది. మనీలాండరింగ్ చట్టం 2002 కింద ఈ నోటీసులు జారీ చేసినట్లు తెలిపింది. ముడాకు చెందిన సైట్లను సిద్ధరామయ్య, ఆయన భార్య, ఇతరులు అక్రమంగా కొంతమందికి కేటాయించారనే ఆరోపణలతో ఈడీ ఈ కేసు విచారణ చేస్తోంది. ఇటీవల ఈడీ రూ 300 కోట్ల విలువైన ఆస్తులను ఎటాచ్ చేసింది. కాగా, ఈడీ నోటీసులపై పార్వతి, సురేష్‌లు కర్నాటక హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఈడీ నోటీసులపై హైకోర్టు మధ్యంతర స్టే మంజారు చేసింది.

శామ్‌సంగ్ కార్మికుల ఘన విజయం

కార్మిక సంఘానికి అధికారిక గుర్తింపు | సిఐటియు, ఎఐకెఎస్ అభినందనలు

చెన్నై : తమిళనాడులోని శామ్‌సంగ్ కార్మికుల పోరాటం ఫలించింది. కార్మికుల పోరాటానికి ఆ ప్లాంట్ యాజమాన్యం దిగొచ్చి వారి సంఘానికి అధికారిక గుర్తింపు ఇచ్చింది. ఈ మేరకు ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను కార్మికులు సోమవారం అందుకున్నారు. సిఐటియు నేతృత్వంలో కొత్తగా ఏర్పాటు చేసుకున్న శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ (ఎస్ఐడబ్ల్యుయు)కు గుర్తింపు ఇవ్వాలని కోరుతూ వెయ్యి మందికి పైగా కార్మికులు గతేడాది సెప్టెంబరు 7వ తేదీ నుండి 37 రోజుల పాటు సమ్మె చేశారు. అధిక వేతనాలు, ఇతర ప్రయోజనాలు చెల్లించాలని, మరింత మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని వారు కోరారు. కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు దక్షిణ కొరియాకు చెందిన ఈ బహుళ జాతి సంస్థ యాజమాన్యం అనేక దుర్మార్గపు ఎత్తుగడలకు పాల్పడింది. యూనియన్‌ను గుర్తించాలన్న డిమాండ్ కాకుండా వేతనాలు పెంచుతామంటూ శామ్‌సంగ్ యాజమాన్యం చేసిన సెటిల్‌మెంట్‌ను కూడా సమ్మె చేస్తున్న కార్మికులు తిరస్కరించారు.



ఈ విషయంలో జోక్యం చేసుకుని కార్మికుల హక్కును పరిరక్షించాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు సిఐటియు లేఖ రాసింది.. మద్రాసు హైకోర్టు డిసెంబరులో జోక్యం చేసుకుని వారి దరఖాస్తుపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా ట్రేడ్ యూనియన్ల రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. హైకోర్టు ఆరు మాసాలు గడువు విధిస్తే ఆ చివరి రోజున యూనియన్‌కు రిజిస్ట్రేషన్ అందజేశారు. దీంతో అక్టోబరు 16న కార్మికులు సమ్మెను విరమించి, విధులకు హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ఈజ్ ఆఫ్ డూయింగ్' (సులభతర వాణిజ్యం) పేరుతో నయా ఉదారవాద విధానాలను అమలు చేస్తున్న తరుణంలో కార్మికులు సంఘటితంగా పోరాడి, ఈ విజయం సాధించడం స్ఫూర్తిదాయకం.

సిఐటియు, ఎఐకెఎస్ అభినందనలు

పోరాడి విజయం సాధించిన శామ్‌సంగ్ కార్మికులను సిఐటియు అభినందించింది. సిఐటియు తమిళనాడు రాష్ట్ర కమిటీ సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. శామ్‌సంగ్ ఇండియా కార్మికులను అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) కూడా అభినందించింది. సంఘటిత కార్మికులకు లభించిన ఘన విజయంగా అభివర్ణించింది. భవిష్యత్తులో అనేక పారిశ్రామిక రంగాల్లో జరిపే పోరాటాలకు ఇది స్ఫూర్తిదాయకంగా వుంటుందని పేర్కొంది. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన శామ్‌సంగ్ కార్మిక లోకానికి అభినందనలు తెలియజేస్తూ వారి భవిష్యత్ పోరాటాలకు తమ సంఘీభావం వుంటుందని ప్రకటించింది. ఈ మొత్తం పోరు బాటలో పూర్తి స్థాయిలో మద్దతునందించిన తమిళనాడు ఎఐకెఎస్ కమిటీని కూడా అభినందించింది.

చేతులు, కాళ్లకు బేడీలతో ...

- మంచినీళ్లు, ఏసి లేకుండా విమానంలో ఇమ్మిగ్రెంట్లను పంపిన తీరుపై బ్రెజిల్ ఆగ్రహావేశాలు
- ట్రంప్ వివరణ ఇవ్వాలని డిమాండ్

రియో డీ జెనీరో : అమెరికాలో చట్టబద్ధమైన పత్రాలు లేకుండా నివసిస్తున్న వారందరినీ తక్షణమే వారి వారి దేశాలకు పంపివేస్తామని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నారు. ఆ చర్యల్లో భాగంగా తాజాగా 88మందిని బ్రెజిల్‌కు పంపివేశారు. వారిని దేశం నుండి తరలించిన తీరు అత్యంత అమానవీయంగా వుందని బ్రెజిల్ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ట్రంప్ ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేయనున్నట్లు ప్రకటించింది. చేతులకు బేడీలతో వీరందరూ అమెరికా నుండి విమానంలో వచ్చారు. కొంతమంది పాదాలకు సంకెళ్లు వుండడం కూడా కనిపించింది. పైగా ఆ విమానంలో తాగడానికి మంచి నీరు కూడా ఇవ్వలేదని, ఎసి లేదని బ్రెజిల్ విదేశాంగ శాఖ తెలిపింది. స్వదేశానికి తిప్పి పంపించే విషయంలో వారి పట్ల మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని విమర్శించింది. గ్వాటెమాలా, బ్రెజిల్ వంటి పలు దేశాలకు ఇమ్మిగ్రెంటన్లను తరలిస్తూ గత కొద్ది రోజులుగా ట్రంప్ సర్కార్ తీసుకుంటున్న చర్యలపై లాటిన్ అమెరికా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఆ క్రమంలో భాగంగానే బ్రెజిల్ ఉత్తర ప్రాంత నగరమైన మనాస్‌లో ల్యాండ్ అయిన విమానంలో 88మంది బ్రెజిల్‌వాసులు వున్నారు. విమానం దిగుతున్న వారు చేతులు బేడీలతో ఇబ్బందిగా నడుస్తున్న ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో కనిపిస్తున్నాయి. వారిలో ఒకరైన కంప్యూటర్ టెక్నీషియన్ ఎడ్గర్ డ సిల్వా (31) మాట్లాడుతూ, చేతులు, కాళ్లు కట్టేయడంతో బాత్‌రూమ్‌కు కూడా వెళ్లలేకపోయామని, తాగడానికి కనీసం నీరు కూడా ఇవ్వలేదని మీడియాతో చెప్పారు. విమానంలో చాలా వేడిగా వుండడంతో కొంతమంది కళ్లు తిరిగి పడిపోయారన్నారు. పైగా విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో గమ్య స్థానానికి వెళ్లకుండా మధ్యలో మనాస్‌లో దింపేశారని చెప్పారు. వీరందరినీ ప్రత్యేక విమానంలో వారి గమ్యస్థానాలకు చేర్చాల్సిందిగా అధ్యక్షుడు లూలా డసిల్వా ఆదేశాలు జారీ చేశారు.



పరస్పర అవగాహన, మద్దతు పెంపునకు మరిన్ని చర్యలు

చైనా విదేశాంగ మంత్రితో భారత విదేశాంగ కార్యదర్శి మిస్రీ భేటీ



బీజింగ్ : ప్రస్తుతం బీజింగ్‌లో అధికార పర్యటనలో వున్న భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి సోమవారం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో భేటీ అయ్యారు. ఇరు దేశాలు పరస్పర అవగాహనను, మద్దతును పెంపొందించుకునేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని వాంగ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పరస్పర అనుమానాలు, విభజన వంటి చర్యలకు కూడా ఇరు దేశాలు దూరంగా వుండాలని వాంగ్ పేర్కొన్నట్లు మీడియా పేర్కొంది. మిస్రి మాట్లాడుతూ, ఇరు దేశాలు వివిధ రంగాల్లో విభేదాలను పరిష్కరించుకుంటూ, ఆచరణాత్మక సహకారాన్ని పెంచుకుంటూ చర్చలు, సమాచార మార్పిడి ద్వారా లబ్ది పొందుతున్నాయని చెప్పారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనాతో కలిసి పనిచేయడానికి భారత్ ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. షాంఘై సహకార సంస్థ అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న చైనాకు తమ వైపు నుండి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఆదివారం బీజింగ్ చేరుకున్న మిస్రి పలువురు ఉన్నతాధికారులతో, పాలక కమ్యూనిస్టు పార్టీ నేతలతో చర్చలు జరిపారు. ఇరు దేశాల నేతలు కుదుర్చుకున్న కీలకమైన ఏకాభిప్రాయాన్ని సంయుక్తంగా అమలు చేయడం ఉభయ పక్షాలు అభిప్రాయాలు పంచుకున్నాయి. చర్చల ప్రక్రియను బలోపేతం చేసుకుంటూ ఇరు దేశాల సంబంధాల సుస్థిర అభివృద్ధికి కృషి చేయాలని నిర్ణయించారు.

బీజేపీ ఆర్ఎస్ఎస్ చేతుల్లో రాజ్యాంగానికి అవమానం

- కేంద్రపాలకులనుంచి రక్షించాలి : కాంగ్రెస్ కార్యకర్తలకు రాహుల్‌గాంధీ పిలుపు



భోపాల్ : బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేత అవమానాలకు గురవుతున్న రాజ్యాంగాన్ని ఎలాంటి త్యాగాలు చేసైనా రక్షించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జరిగిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను రాహుల్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాజ్యాంగం మనకు స్వేచ్ఛ ఇవ్వలేదని చెప్పిన మోహన్ భగవత్ తద్వారా అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించారని రాహుల్ విమర్శించారు. అంబేద్కర్ కృషిని, ఆయన రక్తం, చెమటను మోహన్ భగవత్ నేరుగా అవమానించారని, దాడి చేశారని రాహుల్ విమర్శించారు. అలాగే, అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవంతోనే 'నిజమైన స్వాతంత్ర్యం' వచ్చిందని మోహన్ భగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలు 'రాజద్రోహం', 'ప్రతీ భారతీయుడికి అవమానం'గా గాంధీ విమర్శించారు. అలాగే, ఈ ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్‌లో అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై విమర్శలు గుప్పించారు. మహాకుంభ మేళాలో కెమెరాలో కనిపించేందుకే బిజెపి నాయకులు స్నానాలు చేస్తున్నారని ఖర్గే విమర్శించారు.

యూపీఎస్‌ను వ్యతిరేకిస్తూ నేడు దేశవ్యాప్త నిరసన



- ఎన్ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈనెల 24న విడుదల చేసిన ఏకీకృత పెన్షన్ పథకం (యూపీఎస్) అమలుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తూ మంగళవారం దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం (ఎన్ఎంఓపీఎస్) సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో యూపీఎస్ ప్రతులను దహనం చేయాలనికోరారు. దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేయాలని తెలిపారు. వచ్చేనెల ఏడున కర్నాటకలోని బెంగుళూరు కేంద్రంగా ఫ్రీడం పార్కు వద్ద యూపీఎస్‌ను వ్యతిరేకిస్తూ ధర్నా చేపడుతున్నామని పేర్కొన్నారు. మార్చి రెండున హైదరాబాద్‌లో చలో ధర్నాచౌక్ పేరుతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండు దశాబ్దాలుగా సీపీఎస్ విధానం ఉద్యోగులను గందరగోళ పరిచిందని విమర్శించారు. ఇప్పుడు కేంద్రం యూపీఎస్‌ను తెరపైకి తెచ్చి ఉద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నదని పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల కాంట్రిబ్యూషన్ లేకుండా ప్రభుత్వమే పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. యూపీఎస్ ఉద్యోగి కుటుంబానికి సామాజి భద్రత కల్పించబోదని తెలిపారు.

ఆప్ రెండో మ్యానిఫెస్టో

- 15 గ్యారెంటీలతో విడుదల
- రిలీజ్ చేసిన కేజ్రీవాల్, అతిషి, సిసోడియా, సంజయ్ సింగ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. అసెంబ్లీ ఎన్నికలకు మరో తొమ్మిది రోజులే సమయం ఉండటంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇక అధికార ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) రెండో మ్యానిఫెస్టోను విడుదల చేసింది. ఇప్పటికే మధ్యతరగతి ప్రజల కోసం ఆప్ మ్యానిఫెస్టో విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా సోమవారం 15 గ్యారెంటీలతో ఆ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఎంపీ సంజయ్ సింగ్‌లతో కలిసి కొత్త మ్యానిఫెస్టో విడుదల చేశారు. వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో సంక్షేమ పథకాలు, ఉపాధి కల్పన, ప్రజాసేవల్లో మెరుగుదల వంటి 15 కీలక వాగ్దానాలు చేశారు. ఇప్పటికే అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని వెల్లడించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. మెట్రో ఛార్జీల్లో 50 శాతం రాయితీ ఇస్తామని హామీ ఇచ్చారు.

మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ ఓటు



మాజీ ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొబైల్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుని ఆయన ఓటు వేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 80 ఏండ్లకు పైబడిన వృద్ధులు, వికలాంగులు ఇంటి నుంచే ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఇంటి నుంచి ఓటు వేయాలనుకున్న అర్హులైన వృద్ధులు, వికలాంగులు దరఖాస్తు చేసుకుంటే ఎన్నికల సిబ్బందే సదరు ఓటరు ఇంటికి వెళ్లి ఓటు వేయించుకుంటారు. పోలింగ్‌కు ముందే ఈ 'ఓట్ ఫ్రమ్ హెూమ్' ప్రక్రియ పూర్తి చేస్తారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ జిల్లాలోని ఎన్నికల కార్యాలయం కూడా జిల్లాలో ఇంటి నుంచి ఓటు వేసే సౌకర్యం కల్పించింది. ఈ సౌకర్యాన్ని మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ ఉపయోగించుకున్నారు. మొబైల్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఆయన సోమవారం ఉదయం ఓటు వేశారు. అన్సారీ ఓటు హక్కు వినియోగించుకున్న ఫోటోలను న్యూఢిల్లీ జిల్లా ఎన్నికల కార్యాలయం విడుదల చేసింది. కాగా, వచ్చే నెల (ఫిబ్రవరి) 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో అధికార ఆప్, ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీ మధ్య త్రిముఖ పోరు నెలకొంది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ హవా కొనసాగింది. ఆ రెండు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదు. బీజేపీకి 2015లో మూడు, 2020లో 8 ఎమ్మెల్యే స్థానాలు దక్కాయి.

ఆప్ గ్యారెంటీలు ఇవే..

1. ఉపాధి హామీ. 2. ప్రతి మహిళకు రూ.2,100.. నేరుగా బ్యాంకు ఖాతాకే నగదు జమ. 3. సంజీవని యోజన పథకం కింద 60 ఏండ్లు పైబడినవారికి ఉచిత చికిత్స (ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో వైద్య చికిత్స). 4. నీటి బిల్లుల మాఫీ. 5. 24 గంటల నీటి సరఫరా. 6. యూరప్ తరహాలో రోడ్లు. 7. యమునా నదిని శుభ్రం చేస్తాం. 8. డాక్టర్ అంబేద్కర్ స్కాలర్‌షిప్ పథకం. 9. విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం, ఢిల్లీ మెట్రోలో 50 శాతం రాయితీ. 10. అర్చకులు, గ్రంథులకు ఒక్కొక్కరికి రూ.18వేలు. 11. కౌలుదారులకు ఉచిత విద్యుత్, నీరు. 12. మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచటం. 13. రేషన్ కార్డుల మంజూరు. 14. ఆటో, టాక్సీ , ఇ-రిక్షా డ్రైవర్లకు జీవిత బీమా, వారి కుమార్తె వివాహానికి రూ. 1 లక్ష సాయం, పిల్లలకు ఉచిత కోచింగ్. 15. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్‌కు ప్రయివేటు సెక్యూరిటీ గార్డులు.

కేంద్రానికి కేజ్రీవాల్ ఏడు డిమాండ్లు

కేంద్రం త్వరలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మధ్యతరగతి ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి అరవింద్ కేజ్రీవాల్ ఏడు డిమాండ్లు లేవనెత్తారు. "విద్యా బడ్జెట్‌ను రెండు నుంచి పది శాతానికి పెంచాలి. ప్రయివేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలి. మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండేలా ఉన్నత విద్యకు సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. ఆరోగ్య బడ్జెట్‌ను పది శాతానికి పెంచాలి, ఆరోగ్య బీమాపై పన్ను తొలగించాలి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలి. నిత్యావసర వస్తువులపై జీఎస్టీని తొలగించాలి. సీనియర్ సిటిజన్లకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలి. రైళ్లలో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ ఇవ్వాలి" అని కేంద్రాన్ని కోరారు. ఈ బడ్జెట్‌ను మధ్యతరగతి ప్రజలకు అంకితం చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు.